RNI NO. TELTEL/2021/81092 Published from Jagtial Email: prajamantalu@gmail.com

# ప్రజా మంటలు

తెలంగాణ జాతీయ దినపత్రిక

సంపుటి (Volume) : 3 పేజీలు - 8
సంచిక (Issue) : 257 వెల - రూ 5:00

ఎడిటర్ : సిహెచ్.వి. ప్రభాకర్ రావు prajamantalu.com

మంగళవారం 24, జనవరి 2023

Published From Jagithyal, Circulated to Jagtial, Jangaon,Jayashankar Bhoopalpally, Jogulamba Gadwal, Kamareddy, Karimnagar, Khammam, Komaram Bheem Asifabad, Mahabubabad, Mahabubnagar, Mancherial, Medak, Medchal, Nagarkurnool, Nalgonda, Nirmal, Nizamabad, Peddapalli, Rajanna Sircilla,Rangareddy, Sangareddy, Siddipet, Suryapet, Vikarabad, Wanaparthy, Warangal (Rural), Warangal (Urban), Yadadri Bhuvanagiri,

## స్వచ్ఛంద సంస్థలకు బాల వికాస ఆదర్శం




- సామాజిక సేవలో సంస్థ పనితీరు భేష్
- కీసర జాతీయ స్థాయి మహాసభలో మంత్రిఎర్రబెల్లి

మేడ్చెల్,జనవరి23(ప్రజామంటలు): స్వచ్ఛంద సంస్థలకు బాల వికాస ఆదర్శమని, సామాజిక సేవలో సంస్థ నెంబర్ వన్ అని మంత్రి మిగతా... 5లో

## ఏవియేషన్‌లో వేగంగా తెలంగాణ అభివృద్ధి




- ప్రైమ్ ఎయిర్‌ను ప్రారంభించిన కెటిఆర్
- అమెరికా, యూరప్ వెలుపల అమెజాన్ తొలి ఎయిర్ కార్గో సర్వీసు ఇదేనన్న మంత్రి
- హైదరాబాద్‌తో అమెజాన్ సంస్థ బంధం బలపడుతూనే ఉందని వ్యాఖ్య
- వేగంగా అభివృద్ధి చెందుతున్న ఏవియేషన్, ఏరోస్పేస్ పరిశ్రమ: కేటీఆర్

2లో

## ఉపాధ్యాయులు కూడా సాటి ఉద్యోగులే..

### జివో 317ను వెంటనే రద్దుచేయాలి

- టీచర్ల పట్ల ప్రభుత్వం దమననీతిని వీడాలి
- జీవో 317తో ఉపాధ్యాయులను ప్రభుత్వం ఇబ్బంది పెడుతోందన్న సంజయ్
- ఒకటో తేదీన జీతాలు ఎందుకు ఇవ్వడం లేదని ప్రశ్న
- టీచర్లే స్కూళ్లలో బాత్రూంలను కడగాల్సిన పరిస్థితి ఉందని ఆవేదన
- జివో రద్దుకు బిజెపి ఉద్యమిస్తామన్న బండి
- జివో రద్దు కోరుతూ ప్రగతిభవన్ ముట్టడికి బిజెవైఎం యత్నం
- కార్యకర్తలను అడ్డుకుని అరెస్ట్ చేసిన పోలీసులు



హైదరాబాద్,జనవరి23(ప్రజామంటలు): ప్రభుత్వం జీవో నంబర్ 317 ను వెంటనే సవరించాలని బీజేపీ చీఫ్ బండి సంజయ్ డిమాండ్ చేశారు. ఈ జీవో కారణంగా టీచర్లు చాలా ఇబ్బందులు పడుతు న్నారని అన్నారు. ఈ జీవో ఎందరో టీచర్ల జీవితాలను చిన్నాభిన్నం చేస్తోందన్న ఆయన... 34 మంది ఉపాధ్యాయులు ఆత్మహత్య చేసుకున్న విషయాన్ని గుర్తు చేశారు. టీచర్ల విజ్ఞప్తులను ప్రభుత్వం పరిగణనలోకి తీసుకోని పరష్కరించాలని డిమాండ్ చేశారు. జీవో 317కు వ్యతిరేకంగా బీజేపీ ఉద్యమానికి సిద్ధమవుతోందని బండి సంజయ్ పేర్కొన్నారు. స్వరాష్ట్రంలో టీచర్లు పరాయి బతుకు బత కాల్సిన పరిస్థితి వచ్చిందన్నారు. జీవో 317తో ఉపాధ్యాయుల జీవితాలు చిన్నాభిన్నం అయ్యాయన్నారు. ముఖ్య మంత్రి కేసీఆర్ స్వయంగా రౌడీ మాదిరిగా వ్యవహరిస్తున్నారని విమర్శించారు. కేసీఆర్ హాయాంలో ఐఏఎస్ అధికారికే రక్షణ లేకుంటే.. సామాన్యుల పరిస్థితేంటని బండి సంజయ్ ప్రశ్నించారు. ఉద్యోగులు 42రోజుల పాటు సకలజనుల సమ్మె చేయకుంటే తాను సీఎం అయ్యేవాడిని కాదని కేసీఆర్ గుర్తుంచుకోవాలన్నారు. ఉద్యోగ, ఉపాధ్యాయులు సకజనుల సమ్మెతో మిగతా... 2లో



## సర్జికల్ దాడులు... అంతా బోగస్

### పాక్ ఉగ్రవాద శిబిరాలపై దాడులు అబద్ధం : దిగ్విజయ్

### కాశ్మీర్‌కు ప్రత్యేక ప్రతిపత్తి పునరుద్ధరిస్తామన్న రాహుల్

జమ్మూ,జనవరి23(ప్రజామంటలు): భారత్ జోడో వేళ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత దిగ్విజయ్ సింగ్ దుమారం రేపారు. కాశ్మీర్‌లో రాహుల్ యాత్ర సాగుతుండగా.. డిగ్గీరాజా సంచలన కామెంట్స్ చేశారు. అసలు సర్జికల్ దాడులే జరగలేదని, సర్జికల్ దాడులకు ఆధారాలు కూడా లేవన్నారు. నియంత్రణను రేఖను దాటి పాకిస్థాన్‌లోని ఉగ్రవాద శిబిరాలపై భారత బలగాలు జరిపిన సర్జికల్ దాడుల్లో ఉగ్రవాదులను చంపేశామని అబద్దాలు చెబుతూ పబ్బం గడుపుకుంటున్నారని దిగ్విజయ్ కేంద్ర ప్రభుత్వంపై ఆరోపణలు గుప్పించారు. 2016, 2019లో పాకిస్థాన్‌లోని ఉగ్రవాద శిబిరాలపై జరిగిన సర్జికల్ దాడులకు సంబందించి మోదీ సర్కారు పార్లమెంట్‌కు ఆధారాలు సమర్పించలేదని దిగ్విజయ్ చెప్పారు. భారత్ జోడో యాత్రలో భాగంగా జమ్మూలో జరిగిన బహిరంగసభలో ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. దేశ ప్రజలంతా ముందుకొచ్చి మిగతా... 2లో

### మంచి అమ్మాయి దొరికితే పెళ్లికి సిద్ధమే!

**రాహుల్ వ్యాఖ్యల వీడియో విడుదల చేసిన కాంగ్రెస్**

న్యూఢిల్లీ,జనవరి23(ప్రజామంటలు): పెళ్లి విషయంలో కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ స్పందించారు. మంచి అమ్మాయి దొరికితే పెళ్లి చేసుకుంటానని చెప్పారు. తాను పెళ్లికి వ్యతిరేకం మిగతా... 2లో



## నియంతలకు పట్టిన గతే మోడీకి తప్పదు

- హిట్లర్ ఆదర్శంగా మోడీ పాలన
- సావర్‌కు కూడా హిట్లరే ఆదర్శం
- కర్నాటక మాజీ సిఎం సిద్దరామయ్య ఘాటు విమర్శలు
- తిప్పికొట్టిన సిఎం బొమ్మై

బెంగళూరు,జనవరి23(ప్రజామంటలు): ప్రపంచంలో నియంతలకు పట్టిన గతే మోడీకి కూడా పడుతుందని, సావర్కర్‌కు జర్మన్ నియంత అడాల్ఫ్ హిట్లర్ స్పూర్తి అంటూ వీర్ దామోదర్ మిగతా... 5లో



## ఫిబ్రవరి 5 నుంచి పెద్దగట్టు జాతర

**జాతరలో తొలిఘట్టం దిష్టిపూజ పూర్తి**

సూర్యాపేట,జనవరి23(ప్రజామంటలు): పెద్దగట్టు లింగ మంతుల స్వామి జాతర ఫిబ్రవరి 5 నుంచి 9 వరకు సాగనుంది. సూర్యాపేట జిల్లా దురాజ్ పల్లిలోని పెద్దగట్టులో ఆదివారం అర్ధరాత్రి దాటాక ఘనంగా దిష్టిపూజ మహోత్సవం జరిగింది. తెలంగాణలో రెండో అతిపెద్ద మిగతా... 2లో

## అండమాన్ ద్వీపాలకు పరమవీరచక్ర వీరుల పేర్లు

- నేతాజీ జయంతి సందర్భంగా మోడీ నిర్ణయం
- ఘనంగా నివాళి అర్పించిన ప్రధాని



న్యూఢిల్లీ,జనవరి23(ప్రజామంటలు): పరాక్రమ్ దివస్ సందర్భంగా అండమాన్, నికోబార్‌లోని 21 పెద్ద దీవులకు ప్రధాని మోడీ వీడియో కాన్ఫరెన్స్ ద్వారా పేరు పెట్టారు. పరమవీర చక్ర విజేతలుగా పిలువ బడే ఈ ద్వీపాలకు 21 మంది పరమవీర చక్ర అవార్డు గ్రహితల పేర్లను నామకరణం చేశారు. ఏటా జనవరి 23న నేతాజీ జయంతిని పురస్క రించు కొని, పరాక్రమ్ దివస్‌గా నిర్వహిస్తూ నివాళులర్పిస్తోన్న కేంద్రం.. ఈ సారి అండమాన్, నికోబార్ లలోని పేరు లేని అతిపెద్ద దీవులకు పేర్లు పెట్టేం దుకు సంకల్పించింది. నేతాజీ సుభాష్ చంద్రబోస్ జ్ఞాపకార్థం.. అండమాన్ - నికోబార్ దీవుల చారిత్రక ప్రాముఖ్యతను పురస్కరించుకుని, ప్రధాన మంత్రి 2018లో ద్వీపాన్ని మిగతా... 2లో

## సమన్వయ లోపమే బిజెపికి శాపమా?

- బహు నాయకత్వంతో బిజేపి అధికారంలోకి రావడం సాధ్యమేనా?
- ఎస్సీలా, బీసీలా, అగ్రవర్ణాల నాయకుల ఎవరు అధినేత ?
- పార్టీలో చేరే కొత్త వారి భవిష్యత్తుకు భరోసా ఎవరు?

(సిరిసిల్ల రాజేందర్ శర్మ)



జగిత్యాల జనవరి 23(ప్రజా మంటలు): తెలంగాణ రాష్ట్రంలో అధికారం చేజిక్కించు కోవాలని బిజెపి అధినాయకత్వం పావులు కదుపుతుంది. దీనికి తోడు పలు పార్టీల నుండి చోటామోటా నాయకులను బిజెపిలోకి తీసుక రావడానికి వివిధ పద్ధతుల్లో కృషి సల్పుతుంది .రాష్ట్ర బిజెపి అధ్యక్షులు బండి సంజయ్ పాదయాత్రలు కార్యకర్తల్లో కొత్త ఊపును తెచ్చింది. ఐనప్పటికి అంతలోనే పాదయాత్ర జోష్ కాస్త ఆవిరి అయినట్లు కనబడుతుంది. దీనికి కారణం నాయకుల మధ్య సమన్వయ లోపం అని రాజకీయ విశ్లేషకులు మిగతా... 5లో

## జగిత్యాల భారస రాజకీయ భవిష్యత్‌ను మార్చనున్న మున్సిపల్ చైర్మన్ పదవి



6లో



## ఆర్థికస్థితి గాడిన పడేనా..?

### బడ్జెట్ కేటాయింపులు ఊతమిచ్చేనా..

### వివిధ రంగాలను ఆదుకునే ప్రయత్నం జరిగేనా

### ఉద్యోగ,ఉపాధి రంగాలకు ప్రోత్సాహకం దక్కేనా..?

న్యూఢిల్లీ,జనవరి23(ప్రజామంటలు): దేశంలో యువతకు ఉద్యోగాలను కల్పించా లంటే ప్రజలకు మౌలిక వసతులు కల్పించే ప్రాజెక్టులు పెద్దఎత్తున చేపట్టడం కీలకం. భవిష్యత్‌లో ప్రభుత్వ ఖజానాకు స్థిర ఆదాయం రావాలన్నా, పెద్దఎత్తున ప్రైవేటు పెట్టుబడులను రావాలన్నా ఇందులో ప్రభుత్వ పెట్టుబడులు ముఖ్యం. ఆర్‌బీఐ మాజీ గవర్నర్ రఘురామ్ రాజన్ వంటి వాళ్లు సైతం మౌలిక సదుపాయాల కల్పనలో పెట్టుబడుల అవసరాన్ని పలుమార్లు ప్రస్తావించారు. దీంతో పాటు ద్రవ్యలోటును అధిగమించడం, ఆత్మ నిర్భర భారత్ సాధించే దిశగా అడుగులు వేయడం వంటి అంశాలు ఈ బ్జడెట్‌లో కీలకం కావాలి. ఈ సవాళ్లను ఎలాంటి పరిష్కార మార్గాలు చూపుతారో చూడాలి. గత కొంతకాలంగా జీఎస్టీ వసూళ్లు పెరుగు తుండటం ప్రభుత్వం తప్పుగా అంచనా వేస్తోంది. ఇదంతా ప్రజల జీవనప్రమాణాలు పెరిగాయన్న ధోరణిలో ఉంది. ప్రతి పనికి జివిస్టీ వసూలు చేయడం దారుణం కాక మరోటి కాదు. ఇన్సూరెన్స్‌పైనా జివిస్టీ వసూళ్లు సామాన్యులకు భారంగా మారింది. ఇదంతా అభివృద్ధికి సూచిక అన్న రీతిలో మన ప్రధాని మోడీ భావిస్తున్నారు. ప్రజల ఆదాయాలు మునుపటి స్థాయిలో లేని కారణంగా మిగతా... 2లో

## ప్రజానాడి




## నేడు కొండగట్టుకు పవన్ కళ్యాణ్

- వారాహి వాహనానికి ప్రత్యేక పూజలు
- ఉదయం హైదరాబాద్ నుంచి బయలుదేరనున్న పవన్

జగిత్యాల,జనవరి23(ప్రజామంటలు): జనసేనాని ప్రచార రథం వారాహి మంగళవారం రోడ్డెక్కనుంది. కొండగట్టు అంజన్న సన్నిధానంలో ప్రత్యేక పూజల అనంతరం తన మొదటి పరుగు ప్రారంభించ నుంది.



తన ఆరాధ్య దైవం ఆంజనేయస్వామికి పూజలు చేసి జనసేన అధినేత పవన్ కల్యాణ్ సార్వత్రిక సమరాన్ని ప్రారంభించ నున్నారు. మంగళవారం ఉదయం వారాహి పూజ.. అనం తరం ధర్మపురి శ్రీలక్ష్మీనరసింహస్వామి పూజలు చేయనున్నారు. అనంతరం తెలంగాణ నేతలతో సమర సన్నాహాలపై చర్చించనున్నారు. తెలం గాణలో ఎన్నికల హడావుడి మొదలైన నేపధ్యంలో ఈ సారి అభ్యర్థుల్ని బరిలోకి దించే దిశగా జనసేన అధినేత పవన్ కల్యాణ్ అడుగులు వేస్తున్నట్టు తెలుస్తోంది. వారాహి వాహనంతోపాటు హైదరా బాద్ నుంచి ఉదయం 7 గంటలకు పవన్ కల్యాణ్ జగిత్యాల జిల్లా కొండగట్టు ఆంజనేయస్వామి దేవాలయానికి బయలుదేరుతారు. అక్కడ ఉదయం 11 గంటలకు పవన్ కల్యాణ్ చేరుకుని వారాహికి ప్రత్యేక పూజలు మిగతా... 2లో

## అంబర్‌పేటలో పర్యటించిన మంత్రి కిషన్ రెడ్డి

- అధికారుల గైర్హాజరుపై మండిపాటు

హైదరాబాద్,జనవరి23(ప్రజామంటలు): తన సొంత నియోజకవర్గమైన అంబర్ పేటలో కేంద్రమంత్రి కిషన్ రెడ్డి పాదయాత్ర చేపట్టారు. పటేల్ నగర్, ప్రేమ్ నగర్ ప్రాంతాల్లో కిషన్ రెడ్డి పర్యటించారు. మిగతా... 5లో



# నేడు కొండగట్టుకు పవన్ కళ్యాణ్

**మొదటి పేజీ తరువాయి..**

జరిపించనున్నారు. అక్కడనుండి మధ్యాహ్నం 1 గంటలకు నాచుపల్లి శివారులోని బృందావన్ రిసార్ట్‌లో పార్టీ ముఖ్య నేతల సమావేశంలో పవన్ పాల్గొంటారు. రాబోయే రోజుల్లో తెలంగాణలో పార్టీ అనుసరించే వ్యూహం చేపట్ట బోయే కార్యక్రమాలపై పవన్ కళ్యాణ్ చర్చించి దిశానిర్దేశర చేస్తారు. నంతరం కొడిమ్యాల మండలం నాచుపల్లిలో ముఖ్యనేతలతో భేటీ అవుతారు. సాయంత్రం 4 గంటలకు ధర్మపురిలో శ్రీ లక్ష్మీ నరసింహ స్వామికి ప్రత్యేక పూజలు చేస్తారు. పవన్ ముందుగా అనుకున్న అనుష్టుప్ నారసింహయాత్ర (32 నారసింహ క్షేత్రాల సందర్శన) ప్రారంభమవుతుంది. ఈ యాత్రలో భాగంగా ధర్మపురిలోని శ్రీ లక్ష్మీ నారసింహ క్షేత్రంలో పూజలు జరిపి శ్రీకారం చుడతారు. అనంతరం మిగిలిన 31 నారసింహ క్షేత్రాలను పవన్ కళ్యాణ్ సందర్శిస్తారని జనసేన వర్గాలు వెల్లడించాయి. ఉమ్మడి కరీంనగర్ జిల్లా యాత్ర అనంతరం పవన్ కళ్యాణ్ తిరిగి సాయంత్రం 5:30 గంటలకు హైదరాబాద్ కి తిరుగు ప్రయాణం అవుతారు. పవన్ రాకతో జిల్లాలో పోలీసులు కూడా అప్రమత్తం అయ్యారు.

### మంచి అమ్మాయి దొరికితే

# పెళ్లికి సిద్ధమే!

**మొదటి పేజీ తరువాయి..**

కాదన్న 52 ఏళ్ల రాహుల్.. తెలివైన అమ్మాయి భాగస్వామిగా దొరికితే చాలన్నారు. తన తల్లిదండ్రులది ప్రేమ వివాహమైనందున అమ్మాయి విషయంలో అంచనాలు చాలానే పెట్టుకుంటానని అన్నారు. రాజస్థాన్‌లో భారత్ జోడో యాత్ర కొనసాగుతున్న సమయంలో రాహుల్ గాంధీ ఇచ్చిన ఇంటర్వ్యూను కాంగ్రెస్ పార్టీ తాజాగా సోషల్ మీడియాలో రిలీజ్ చేసింది. ఇప్పుడది వైరల్ గా మారింది. తంలోనూ రాహుల్ పెళ్లి గురించి ఇంట్రెస్టింగ్ కామెంట్స్ చేశారు. నాన్నమ్మ ఇందిరా గాంధీ నైజం.. అమ్మ సోనియా గాంధీ సుగుణాలతో కూడిన అమ్మాయి దొరికితే పెళ్లి చేసుకుంటానని అన్నారు. నాయనమ్మ అంటే తనకు ఎంతో ప్రేమ అని చెప్పిన రాహుల్.. తనకు ఆమె మరో మాతృమూర్తి అన్నారు. నాన్ వెజ్ అంటే ఇష్టమన్న రాహుల్ గాంధీ.. తెలంగాణ ఫుడ్ స్పైసీగా ఉంటుందన్నారు.

# ఆర్థికస్థితి గాడిన పడేనా..?

**మొదటి పేజీ తరువాయి..**

జిఎస్టీ స్లాబులను తగ్గించాలన్న డిమాండ్ వస్తోంది. అయితే, డిమాండ్‌ను బడ్జెట్‌లో చేపట్టాల్సి ఉంటుంది. ఇందుకోసం కొన్ని రాయితీలు ప్రకటించడం అనివార్యం కావాలి. కరోనా సంక్షోభం తర్వాత అన్నీ ఇప్పుడిప్పుడే సర్దుకుంటు న్నాయి. ఈ సమయంలో దేశ ఆర్థిక



వ్యవస్థకు బూస్టింగ్ ఇచ్చే బాధ్యత కేంద్ర ఆర్థిక మంత్రిపై ఉంటుంది. ఇలాంటి ప్రతికూల సమయంలో పెడుతున్న బడ్జెట్ తయారీ విషయంలో మంత్రి నిర్మలా సీతారామన్ ఆచితూచి అడుగేయాల్సి ఉంది. బాగా దెబ్బతిన్న రంగాలను గాడిలో పెట్టాల్సిన సమయం కావడంతో ముఖ్యంగా ఉపాధి, ఉద్యోగ అవకాశాలు పెంచేందుకు ఎలాంటి నిర్ణయాలు, కేటాయింపులు చేయాలన్నదే చాలా కీలక అంశం. దేశంలో సంఘటిత, అసంఘటిత రంగాలలో అనేక మంది ఉద్యోగాలు, ఉపాధిని కోల్పోయి కనీసం బతుకు బండిని నడిపించడానికి కూడా చాలా అవస్థలు పడ్డారు. వారికి ఆశాదీపంలా బడ్జెట్ ఉంటుందని అందరూ ఆశిస్తున్నారు. బడ్జెట్ అనగానే సగటు మనిషి ఎదురు చూసేది ఆదాయపు పన్ను శ్లాబు గురించే. వార్షికాదాయం రూ.5లక్షల వరకు పన్ను మినహాయింపు కల్పించాలన్న డిమాండ్ చాలా ఏళ్లుగా ఉంది. అయినా, గత కొన్ని బడ్జెట్‌ల నుంచి ఆ ఊసే లేకుండా పోయింది. ఇటీవల జరిపిన ఓ సర్వేలో బడ్జెట్‌లో 40 శాతం మంది పన్ను ఊరట గురించే ప్రస్తావించడం బట్టి వారి ఆకాంక్షను అర్థం చేసు కోవచ్చు. పైగా కొవిడ్ కారణంగా ఆదాయాలు పడిపోయిన నేపథ్యంలో ఈ సారి ఈ డిమాండ్ మరింత బలంగా వినిపిస్తోంది. వేతన జీవికి ఊరట కల్పించే ఈ నిర్ణయంపై ఆర్థికమంత్రి ఆలోచనల ఎలా ఉన్నాయో చూడాలి. అతలాకుతలమైన దేశ ఆర్థిక వ్యవస్థను గాడిలో పెట్టే విధంగా ఈ బడ్జెట్ ఉంటుందా? కుదేలైన సామాన్య, మధ్యతరగతి ప్రజలకు ఊరటనిచ్చే నిర్ణయాలు ఉంటాయా? వరాలు ప్రకటిస్తారా లేక పన్నులు వడ్డిస్తారా? లాంటి ఎన్నో ప్రశ్నలు ప్రతి ఒక్కరిలో ఉన్నాయి. అటు ప్రభుత్వ, ప్రతిపక్ష, పారిశ్రామిక వర్గాల్లోనే కాకుండా ఇటు సామాన్య ప్రజలు సైతం ఈ బడ్జెట్‌పై ఉత్కంఠగా ఎదురు చూస్తున్నారు. కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ కూడా ఇంతకుముందెన్నడూ లేనిదిగా ఈ బడ్జెట్ తయారు చేస్తున్నట్లు ప్రకటించడంతో అందరికీ కేంద్ర బడ్జెట్ పై ఆశలు, అంచనాలు పెరిగిపోయాయి. కరోనా పుణ్యమా అని మన ఆరోగ్య సంరక్షణ వ్యవస్థలో లోటుపాట్లు బయటపడ్డాయి. ఈ పరిస్థితుల్లో ఆరోగ్య సంరక్షణకు కేటాయింపులు పెంచాల్సి ఉంది. ఇతర దేశాలతో పోలిస్తే ఆరోగ్య సంరక్షణకు మన దేశం వెచ్చిస్తున్న మొత్తం తక్కువగా ఉందనే చెప్పాలి. భవిష్యత్‌లో కరోనా లాంటి వైరస్‌లు వచ్చే ముప్పును దృష్టిలో ఉంచుకుని ఆరోగ్య సంరక్షణ వ్యవస్థను చక్కదిద్దు కోవాలి. జీడీపీలో కనీసం ఈ రంగానికి 2.5 శాతం కేటాయింపులు జరపాలి. వైద్య రంగానికి విడిగా ఒక 'నిధి' ని ఏర్పాటు చేయడంతో పాటు వైద్య రంగంలో పరిశోధనలకు మరిన్ని నిధులు ఇవ్వాల్సిన అవసరం ఉంది. ప్రభుత్వ వైద్య రంగంలో ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ బలోపేతం చేయాలి. ప్రస్తుతం జీడీపీలో 1.4 శాతంగా ఉన్న వైద్య రంగ వ్యయాన్ని 2024 నాటికి 4శాతానికి పెంచే దిశగా కేంద్ర ప్రభుత్వం విధించుకున్న లక్ష్యాన్ని అందుకునేలా కేటాయింపులు ఉండాలి. ఉపాధి, ఉద్యోగ అవకాశాల పెంపు, అసంఘటిత రంగాలు బలోపేతం చేయడం, మార్కెట్ గిరాకీ పెంచడం, దెబ్బతిన్న అన్ని రంగాలను గాడిలో పెట్టడం, పన్నుల భారం వేయకుండా, జనాల కొను గోలు శక్తి పెంచేలా నిర్ణయాలు, కేటాయింపులు ఉండాల్సిన కీలక బడ్జెట్ ఇది. కరోనా కారణంగా ఎక్కువ దెబ్బపడింది టూరిజంపైనే. ప్రత్యేకించి విమానయానం, హోటళ్ల బిజినెస్ దారుణంగా దెబ్బ తిన్నది. లక్షల మంది నిరుద్యోగులుగా మారారు. ఆ రంగాలను ఆదుకునేందుకు వాటిలో ఈక్విటీ పెట్టుబడులు పెట్టడం, పన్ను రిబేట్లు, పన్ను రాయి తీలు కల్పించడం చాలా అవసరం. అదేవిధంగా భారీ వివాహాల వంటి ఎలాంటి వేడుకలు లేకపోవడంతో ఈవెంట్ మేనేజ్‌మెంట్ రంగం కుంగిపోయింది. ఆ రంగానికి అండగా నిలిచే ప్రయత్నం కూడా ప్రభుత్వం చేయాలి. ఉపాధి కల్పనకు మరో ప్రధాన రంగం రియాల్టీ ,హౌసింగ్. దేశంలో అసంఘటిత రంగానికి చెందిన కోట్లాది మంది కార్మికులు ఈ రంగంపై ఆధారపడి ఉన్నారు. ముఖ్యంగా ఎంఐజీల అర్హత, ప్రిన్సిపల్, వడ్డీ తిరిగి చెల్లింపు పరిమితులు పెంచితే ఈ రంగంలో డిమాండ్ పెరుగుతుంది.

రియాల్టీ, హౌసింగ్ రంగంపై ఆధారపడ్డ సిమెంట్, ఐరన్, పెయింట్ వంటి ఇతర ఉప రంగాలు ప్రభావితమై ఉపాధి అవకాశాలు పెరుగుతాయి. దీని ద్వారా మధ్యతరగతి, దిగువ మధ్యతరగతి జనాలకు పనులు పెరిగితే వాళ్లకు కొనుగోలు శక్తి మెరుగ వుతుంది. దీని ద్వారా మార్కెట్‌లో డిమాండ్ పెరుగుతుంది. పారిశ్రామిక రంగంలో ఉపాధి పెంచే ఉద్దీపనాలు ఈ బడ్జెట్ లో ఉండాలని ఆ వర్గాల ప్రతినిధులు ఆశిస్తున్నారు. ముఖ్యంగా మైక్రో, స్మాల్, మీడియం స్కేల్ పరిశ్రమ పన్నుల చెల్లింపుల విషయంలో ఒక ఏడాది పాటు రాయితీలు ప్రకటించాలని కోరుకుంటున్నారు. మన దేశంలో 50 శాతంఎగుమతులు మైక్రో, స్మాల్, మీడియం స్కేల్ సంస్థల ద్వారా జరుగుతున్నాయి. కాబట్టి వాటి ఉత్పత్తులపై ఎక్స్‌పోర్ట్ ట్యాక్స్ తగ్గించాలి. గడిచిన కొన్ని నెలలుగా జీఎస్టీ వసూళ్లు పెరిగినప్పటికీ, మార్కెట్లో గిరాకీ లేకపోవడంతో పరిశ్రమల టర్నోవర్ పెరగడంలేదు. ఉపాధి అవకాశాలు పెరిగితేనే మార్కెట్లో కొనుకోలు శక్తి పెరిగి గిరాకీ ఏర్పడుతుంది. బీమా, పింఛన్ విభాగాల్లో 49శాతం వరకు విదేశీ పెట్టుబడులను అనుమతిస్తున్నారు. ఈ రంగంలో ఎఫ్‌డీఐలను 75 శాతం వరకు అనుమతించాలన్నది దీర్ఘకాల డిమాండ్. ఈ నేపథ్యంలో ఆ రంగంలోకి విదేశీ పెట్టుబడులు మరింతగా వస్తే ఉపాధి అవకాశాలు పెరుగుతాయి. మరోవైపు ప్రస్తుత సంక్షోభ పరిస్థితులలో పరిశ్రమలకు కావలసిన 'వర్కింగ్ కాపిటల్'ను సమకూర్చడానికి ప్రభుత్వ రంగ బ్యాంకులను బలోపేతం చేయాలి. అలాగే ప్రభుత్వ బ్యాంకుల్లో మొండి బాకీలు మార్చి నాటికి 12.5 శాతానికి పెరుగుతాయన్న అంచనాలు ఉన్నాయి. వాటి నిరోధానికి సంబంధించి కూడా బ్జడెట్‌లో ప్రస్తావించాల్సిన అవసరం ఉంది. ప్రస్తుత పరిస్థితులలో పన్నులు పెంచి ప్రజలపై భారం వేయడం ఏమాత్రం మంచి ఆలోచన కాదు. ట్యాక్సులు పెంచితే మార్కెట్‌లో డిమాండ్ పడిపోయే ప్రమాదం ఉంది. అందుకని కేంద్రం ప్రత్యామ్నాయ మార్గాల ద్వారా ఆదాయం పెంచుకోవాలి.

ఇన్‌ఫ్రాస్ట క్చర్, వ్యవసాయ రంగాలకు కేటాయింపులు పెంచాలి. అలాగే ఎగుమతి, దిగుమతి సుంకాల విషయంలో లగ్జరీ వస్తువులపై ట్యాక్సులు పెంచవచ్చు. ఆటోమొబైల్, రిటైల్, ఇతర రంగాలపై పన్నుల విధానంలో మార్పులు చేయకపోవడమే మేలు. తిరిగి ఆర్థిక పరిస్థితి పట్టాలెక్కాలంటే ఈ సమయంలో ఉద్యోగ అవకాశాలు పెంచేవిధంగా, మార్కెట్ గిరాకీ పెరిగే బడ్జెట్ రావాలి.





**మొదటి పేజీ తరువాయి..**

# అండమాన్ ద్వీపాలకు పరమవీరచక్ర వీరుల పేర్లు

సందర్శించిన సందర్భంగా రాస్ దీవులకు నేతాజీ సుభాష్ చంద్రబోస్ ద్వీప్ అని నామకరణం చేశారు. దేశం కోసం జీవితాన్ని, ప్రాణాన్ని త్యాగం చేసిన రియల్ హీరోస్ కు ప్రధాని మోడీ ఈ విధంగా వారికి నివాళులర్పించారు. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ.. స్వాతంత్య్ర సమరయోధుడు నేతాజీ సుభాస్ చంద్రబోస్‌కు ఘనంగా నివాళు లర్పించారు. జయంతి సందర్భంగా ప్రధాని మోడీ ఆయనకు నివాళులర్పిస్తూ ఓ ప్రత్యేకమైన వీడియోను విడుదల చేశారు. నేతాజీ సుభాష్ చంద్రబోస్ శౌర్యపరాక్రమానికి ఒక కర్మయోగి జీవితకాల భక్తుడు అంటూ సోషల్ మీడియా మైక్రోబ్లాగింగ్ వెబ్‌సైట్ ట్విట్టర్ వేదికగా మోడీ ఆర్కైవ్స్ ద్వారా విడుదల చేశారు. ఈ వీడియోలో ప్రధాని మోడీ పలు ఆసక్తికర విషయాలను పంచుకున్నారు. ఆయన తనకు మార్గదర్శకుడని దీనిలో వివరించారు. యువతకు మార్గనిర్దేశకుడని.. అందరికి స్ఫూర్తి ప్రదాత అంటూ కొనియాడారు. తనకు రాజకీయ మార్గ దర్శకుడని, రోల్ మోడల్ అంటూ పేర్కొన్నారు. తన జీవితం మొత్తం సుభాస్ చంద్రబోస్ అంకితం అంటూ ప్రధాని మోడీ వివరించారు. యువ కార్యకర్త నాటి నుంచి సుభాస్ చంద్రబోస్‌ని ఎంతలా ఆరాధించేవారో కూడా వివరించారు. ఆకాలంలో డైరీలో రాసిన పలు సూక్తులను చూపించారు. దీంతోపాటు బీజేపీ కార్యకర్తగా.. బీజేపీ జాతీయ కార్యదర్శిగా, గుజరాత్ సీఎంగా ఉన్న సమయంలో నేతాజీ సుభాస్ చంద్రబోస్ జయంతి వేడుకల్లో పాల్గొన్న కార్యక్రమాలను వివరించారు. దీంతోపాటు ప్రధానమంత్రిగా బాధ్యతలు చేపట్టిన అనంతరం తీసుకున్న నిర్ణయాలు, చేపట్టిన కార్యక్రమాల గురించి తెలియజేశారు. అలాగే బోస్ కుటుంబసభ్యులను కలిసిన చిత్రాలను చూపించారు. అలాగే సుభాస్ చంద్రబోస్ 125వ జయంతి సందర్భంగా భారత ప్రభుత్వం పరాక్రమ్ దివస్ గా నిర్వహించాలని తీసుకున్న నిర్ణయాన్ని కూడా చూపించారు. అలాగే కర్తవ్యపథ్ ప్రారంభోత్సవం, తీసుకున్న పలు నిర్ణయాల గురించి దీనిలో స్పష్టంగా వివరించారు. కాగా.. ప్రధాని మోడీ.. చిన్ననాటి నుంచి నేతాజీ సుభాస్ చంద్రబోస్‌ను రోల్ మోడల్ తీసుకోని.. అంచలెంచలుగా రాజకీయాల్లో పైకి ఎదిగారు. అందుకే ఆయన జయంతి సందర్భంగా పలు కీలక నిర్ణయాలను తీసుకుంటారు. దీనిలో భాగంగా నేతాజీ సుభాస్ చంద్రబోస్ జయంతిని.. పరాక్రమ్ దివస్‌గా అధికారంగా నిర్వహించాలని 2021లో కేంద్రంలోని మోడీ ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది.

అప్పటినుంచి నేతాజీ సుభాస్ చంద్రబోస్ జయంతిని.. ఏటా జనవరి 23న పరాక్రమ్ దివస్‌గా నిర్వహిస్తూ స్వాతంత్య్ర సమరయోధుడికి నివాళులర్పిస్తోంది. ఈ ఏడాది పరాక్రమ్ దివస్ సందర్భంగా 21 మంది పరమవీర చక్ర అవార్డు గ్రహీతల పేర్లను.. అండమాన్ అండ్ నికోబార్ దీవులలోని పేరు లేని అతిపెద్ద 21 దీవులకు వారి పేర్లను పెట్టేందుకు నిర్ణయం తీసుకున్నారు.

## సర్జికల్ దాడులు...

# అంతా బోగస్

**మొదటి పేజీ తరువాయి..**

కేంద్ర ప్రభుత్వాన్ని నిలదీయాలని దిగ్విజయ్ కోరారు. దిగ్విజయ్ గతంలో కూడా ఈ తరహా వ్యాఖ్యలు చేశారు.
కాంగ్రెస్ పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీ వెంట దిగ్విజయ్ కూడా భారత్ జోడో యాత్రలో పాల్గొంటున్నారు. జమ్మూలో జరిగిన బహిరంగ సభలో రాహుల్ మాట్లాడుతూ జమ్మూకశ్మీర్‌కు ప్రత్యేక



ప్రతిపత్తి ఇవ్వాల్సిందే నన్నారు. జమ్మూకశ్మీర్ ప్రత్యేక ప్రతిపత్తికి కాంగ్రెస్ పార్టీ పూర్తి మద్దతు ఇస్తుందని రాహుల్ హామీ ఇచ్చారు. వాస్తవానికి కేంద్ర ప్రభుత్వం 2019 ఆగస్ట్‌లో జమ్మూకశ్మీర్‌లో ఆర్టికల్ 370 రద్దు చేసింది. 2016, సెప్టెంబర్ 29న పాకిస్థాన్ ఆక్రమిత కాశ్మీర్‌లోని ఉగ్రవాద శిబిరాలపై నియంత్రణ రేఖను దాటి సర్జికల్ దాడులు చేసినట్లు కేంద్ర ప్రభుత్వం తెలిపింది. దాడుల్లో పాకిస్థాన్‌వైపు పెద్ద సంఖ్యలో మరణాలు సంభవించాయని నాటి మోదీ ప్రభుత్వం తెలిపింది. సెప్టెంబర్ 18న జమ్మూకశ్మీర్‌లోని యూరీలో సైనిక స్థావరంపై పాక్ ప్రేరిత నలుగురు ఉగ్రవాదులు ఆత్మాహుతి దాడి చేశారు. ఈ ఉగ్రదాడిలో 19 మంది భారత సైనికులు చనిపోయారు. ప్రతిగా పది రోజుల్లోనే భారత సైన్యం సర్జికల్ దాడులు నిర్వహించినట్లు భారత సైన్యానికి చెందిన డైరక్టర్ జనరల్ లెఫ్టెనెంట్ జనరల్ రణబీర్ సింగ్ నాడు వెల్లడించారు. 2019 ఫిబ్రవరి 14న జమ్మూకశ్మీర్‌లోని పుల్వామాలో సైనిక కాన్వాయ్‌పై ఉగ్రవాదులు ఆత్మాహుతి దాడి చేశారు. నాటి ఘటనలో 46 మంది సెంట్రల్ రిజర్వ్ పోలీస్ ఫోర్స్ సిబ్బంది చనిపోయారు. దీనికి ప్రతీకారంగా భారత్ ఫిబ్రవరి 26న భారత యుద్ధ విమానాలు నియంత్రణ రేఖను దాటి పాక్ ఆక్రమిత కశ్మీర్‌లోని బాలకోట్ సమీపంలో ఉగ్రవాదుల శిబిరాలపై బాంబుల వర్షం కురిపించాయి. మరుసటి రోజు తమ దేశానికి చెందిన ఎఫ్ 16ను కూల్చిన ఇండియన్ ఎయిర్‌ఫోర్స్ ఫైటర్ పైలట్ అభినందన్ వర్ధమాన్‌ను పాకిస్థాన్ బందీగా చేసుకుంది. ఆ తర్వాత మోదీ సర్కారు వ్యూహంతో పాక్ దారిలోకి వచ్చి మార్చ్ ఒకటిన అభినందన్‌ను విడుదల చేసింది.

# ఏవియేషన్‌లో వేగంగా తెలంగాణ అభివృద్ధి

**హైదరాబాద్,జనవరి23(ప్రజామంటలు):** తెలంగాణ వేగంగా అభివృద్ధి చెందుతున్నదని మంత్రి కేటీఆర్ అన్నారు. ఇండియన్ ఇన్నోవేషన్ ఇండెక్స్‌లో తెలంగాణ రెండో స్థానంలో ఉన్నదని



చెప్పారు. గత ఏడేండ్లుగా రాష్ట్రానికి పెద్ద ఎత్తున పెట్టుబడులు వస్తున్నాయని తెలిపారు. శంషాబాద్ విమానాశ్రయంలో అమెజాన్ ఎయిర్‌కార్గో విమానమైన ప్రైమ్ ఎయిర్‌ను మంత్రి కేటీఆర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. అమెజాన్ బృందాన్ని అభినందించారు. అమెజాన్ అతిపెద్ద క్యాంపస్ హైదరాబాద్‌లోనే ఉందని చెప్పారు. అమెజాన్ వెబ్ సర్వీసెస్ ద్వారా రూ.36,300 కోట్ల పెట్టుబడులు పెడుతున్నదని చెప్పారు. వియేషన్ రంగంలో తెలంగాణ వేగంగా అభివృద్ధి చెందుతున్నదని వెల్లడించారు. హైదరాబాద్ విమానా శ్రయం ప్రపంచంలోనే అత్యుత్తమ ఎయిర్‌పోర్ట్ అని చెప్పారు. హైద రాబాద్ గ్రీన్‌సిటీ అవార్డును సొంతం చేసుకున్నదని తెలిపారు. హైదరాబాద్ గ్రీన్ సిటీ అవార్డును సొంతం చేసుకుందని మంత్రి పేర్కొన్నారు.

ఇండియన్ ఇన్నోవేషన్ ఇండెక్‌లో తెలంగాణకు సెకండ్ ర్యాంక్ వచ్చిందని వివరించారు. ఐటి సెక్టార్ లో తెలంగాణ అతివేగంగా అభివృద్ధి చెందుతుందని, ఏమియేషన్ రంగంలో కూడా తెలంగాణ వేగంగా అభివృద్ధి చెందుంతని మంత్రి అన్నారు. అమెజాన్ ఎయిర్ కార్గో ప్రారంభించడం ఏవియేషన్ రంగంలో మరో అద్భుతమని, అమెజాన్ ఎయిర్ భవిష్యత్తులో మరింత అభివృద్ధి చెందాలని మంత్రి కెటిఆర్ ఆకాంక్షించారు.

# ఫిబ్రవరి 5 నుంచి పెద్దగట్టు జాతర

**మొదటి పేజీ తరువాయి..**

జాతరగా పేరొందిన ఈ నేపథ్యంలో జాతర ప్రారంభానికి 15 రోజుల ముందు ఆనవాయితీగా చేసే తొలి ఘట్టమైన దిష్టిపూజ కార్యక్రమాన్ని యాదవులు నిర్వహించారు. అందులో భాగంగా మహబూబాబాద్ జిల్లా తొర్రూర్ మండలం చీకటాయపాలెం నుంచి



సూర్యాపేట మండలం కేసారంకు అందెనపు సౌడమ్మ దేవరపెట్టె తెచ్చారు. అనంతరం ఆ పెట్టెకు పూజలు చేసి గుట్టకు తరలించారు. ప్రతీ ఏడూ లాగానే ఈసారి కూడా సాంప్రదాయం ప్రకారం యాదవులు దిష్టిపూజ నిర్వహించి భక్తిని చాటుకున్నారు. పెద్దగట్టు జాతరనే గొల్లగట్టు జాతర అని కూడా అంటారు. ఇక్కడ లింగమంతులు స్వామి, చౌడమ్మ దేవతలు కొలువుదీరుతారు. వీరి పేరిట ప్రతి 2 సంవత్సరాలకు ఒకసారి ఈ పండుగను నిర్వహిస్తారు. తెలంగాణలో జరిగే అతిపెద్ద జాతర మేడారం తర్వాత ఈ దురాజ్ పల్లి పెద్దగట్టు జాతర ప్రసిద్ధకెక్కింది. ఈ జాతరను శివరాత్రికి ముందు నిర్వహించడం ఆనవాయితీ. ఐదు రోజుల పాటు ఘనంగా జరిగే ఈ ఉత్సవాల్లో యాదవులు కీలకపాత్ర పోషిస్తారు. ఈ జాతరకు కేవలం తెలంగాణ నుంచే కాదు.. ఆంధ్రప్రదేశ్, ఛత్తీస్‌గఢ్, మధ్యప్రదేశ్, మహారాష్ట్ర, ఒడిశా, కర్ణాటక, తమిళనాడు రాష్ట్రాల నుండి కూడా అన్ని కులాల, మతాలకు చెందిన ప్రజలు వస్తారు. చరిత్ర ప్రకారం ఈ జాతరను 16వ శతాబ్దం నుంచి జరుపుకుంటున్నారు. ఇప్పటికీ ప్రభుత్వ నిధులతోనే ఈ జాతరను నిర్వహించడం విశేషం. లింగమంతుల స్వామి– చౌడమ్మ దేవత అనేక ఇతర విగ్రహాలను కలిగి ఉన్న మతపరమైన పెట్టె 'దేవరపెట్టె' దురాజ్‌పల్లి జాతర వేడుకకు కీలకమైనది. దేవరపేటలో పోతురాజు, గంగ, యెలమంచమ్మ, ఆకుమంచమ్మ, పోతు లింగాలు ఇలా అనేక ఇతర దేవతల విగ్రహాలు ఉన్నాయి. వీటిని తెలంగాణలోని గ్రామీణ ప్రాంతాల్లో పూజిస్తారు. ఆసక్తికరమైన విషయమేమిటంటే దురాజ్‌పల్లికి 75 కిలోమీటర్ల దూరంలో ఉన్న చీకటిపాలెం గ్రామానికి చెందిన యాదవ సంఘంలో పూజారులుగా ఉన్న తండా పుల్లయ్య కుటుంబం ఈ పెట్టెను కలిగి ఉంది. ఐదు రోజుల ఉత్సవాల ముగింపులో, 'దేవరపెట్టె' నిర్ణయించిన కుటుంబీకుల ఇంటిలో 18 రోజుల పాటు ఉంచబడుతుంది. ఆపై దానిని నల్గొండ , వరంగల్ జిల్లాల్లోని ఇతర లింగమంతుల స్వామి ఆలయాలకు సమర్పించబడుతుంది.

## ఉపాధ్యాయులు కూడా

# సాటి ఉద్యోగులే..

**మొదటి పేజీ తరువాయి..**

తెలంగాణ సాధనలో కీలక భూమిక పోషించాలరని అన్నారు. కానీ ఇప్పుడు వారు పారయి పాలనలో బతుకుతున్నారని అన్నారు. కేసీఆర్‌ను ప్రగతి భవన్ నుంచి బయటకు గుంజుకొచ్చే రోజులు దగ్గరలోనే ఉన్నాయని బండి సంజయ్ పేర్కొన్నారు. టీచర్ల అరెస్ట్‌ను



తీవ్రంగా ఖండిస్తున్నట్టు తెలిపారు. పోలీసులు కూడా సీఎం కేసీఆర్ బాధితులమేనని గుర్తుంచుకోవాలన్నారు. సాటి ఉద్యోగుల పట్ల పోలీసుల తీరు బాధాకరమని.. జీవో 317పై బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సమావేశాల్లో చర్చిస్తామని బండి సంజయ్ వెల్లడించారు. బదిలీలు, ప్రమోషన్ల పేరుతో ప్రభుత్వం కొత్త డ్రామా షురూ చేసిందని బండి సంజయ్ విమర్శించారు. టీచర్ల బదిలీల్లో అక్రమాలు జరుగుతున్నాయని, టాన్స్ ఫర్ల కోసం బీఆర్ఎస్ నేతలు డబ్బులు డిమాండ్ చేస్తున్నారని ఆరోపించారు. పైసలివ్వలేదని 13 జిల్లాల్లో స్పౌజ్ బదిలీలు ఆపారా అని ప్రశ్నించారు. ప్రభుత్వం ఉద్యోగులకు ఒకటో

తారీఖున ఎందుకు జీతాలు ఇవ్వడం లేదని బండి నిలదీశారు. ఐదేండ్లుగా ఖఖీఅ ఎందుకు అమలు చేయడం లేదని ప్రశ్నించారు. టీచర్లకు నాలుగు డీఏలు బకాయి ఉన్నారని, ఉద్యోగులను నిర్లక్ష్యం చేస్తే మూల్యం చెల్లించుకోవడం ఖాయమని అన్నారు.

రాష్ట్ర ఇదిలావుంటే స్పౌజ్ టీచర్లకు న్యాయం చేయాలంటూ డిమాండ్ చేస్తూ బీజేవైఎం నేతలు, కార్యకర్తలు ప్రగతి భవన్ ముట్టడికి ప్రయత్నించారు. 317 జీవో రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ భారీ సంఖ్యలో పార్టీ కార్యకర్తలు ప్రగతి భవన్ వైపు దూసుకెళ్లేందుకు యత్నించారు. దీంతో అప్రమత్తమైన పోలీసులు వారిని అరెస్ట్ చేసి పంజాగుట్ట పీఎస్ కు తరలించారు. అనంతరం గోషా మహల్ కు తరలించారు. బీజేపీ ముట్టడికి పిలుపునిచ్చిన నేపథ్యంలో భద్రత కట్టుదిట్టం చేశారు. ప్రగతి భవన్‌కు కిలోమీటర్ దూరం వరకు పోలీసులను మోహరించారు.

13 జిల్లాల్లో స్పౌజ్ టీచర్ల బదిలీలను బ్లాక్ చేయడంపై టీచర్లు ఆందోళనకు దిగారు. టీచర్ల ప్రమోషన్లు, బదిలీలకు ముందే తమను బదిలీ చేయాలని డిమాండ్ చేస్తున్నారు. భార్యాభర్తలు వేర్వేరు జిల్లాల్లో పని చేయడం వల్ల తమతో పాటు పిల్లలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని ప్రభుత్వం ఇప్పటికైనా స్పందించి సమస్యను పరిష్కరించాలని అంటున్నారు. అయితే మూడునాలుగు రోజులుగా టీచర్లు ఆందోళన కొనసాగిస్తున్నా ప్రభుత్వం మాత్రం నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తోందని బీజేపీ మండిపడుతోంది. ధర్నా చేస్తున్న ఉపాధ్యాయులకు మద్దతుగా ప్రగతి భవన్ ముట్టడికి పిలుపునిచ్చింది.

# ప్రజామంటలు క్యాలెండర్ ఆవిష్కరణ

**కోహెడ జనవరి 23 (ప్రజామంటలు):** యువ నాయకుడు (ముక్కుసూటి మనిషి) గోలి శ్రీనివాస్ పటేల్ ఆధ్వర్యంలో ప్రజామంటలు క్యాలెండర్ ఆవిష్కరణ జరిగింది.



ఈ సందర్భంగా శ్రీనివాస్ మాట్లాడుతూ ప్రజామంటలు పత్రిక నిష్పక్షపాతంగా సమాజంలోని సంఘటలను తెలియజేస్తుందని అన్నారు. ప్రజలకు ప్రభుత్వాలకు మధ్య వారధిగా నిలుస్తున్న పత్రిక అని అన్నారు. అతి తక్కువ సమయంలో డిజిటల్ రంగంలో పత్రిక మంచి స్థానంలో నిలిచిందని కొనియాడారు. ఈ కార్యక్రమంలో గోలి వెంకటేష్, ఏనుగుల సంపత్, ఇటిక్యాల సంతోష్, ఇట్టబోయిన లక్ష్మయ్య, మారెళ్ళ వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

### ప్రజా జీవితంలో
# పాండుచారి సేవలు మరవలేనివి

**సికింద్రాబాద్ జనవరి 23 ( ప్రజామంటలు):** ప్రజల సేవలో ఎప్పుడు ఒక అడుగు ముందుండే పాండుచారి భౌతికంగా లేకపోవడం అందరికి లోటే నని పలువురు వక్తలు పేర్కొన్నారు. ఆదివారం పద్మారావునగర్ లో భారతీయ జనతా పార్టీ నాయకులు ఎం. పాండుచారి 47వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు.



ఈసందర్భంగా వందలాది మందికి అన్నదానం నిర్వహించారు. కార్యక్రమంలో మాజీ మంత్రి మర్రి శశిధర్ రెడ్డి, బీజేపీ సీనియర్ నాయకులు బండపల్లి సతీష్, టి. రాజశేఖర్ రెడ్డి, రవిప్రసాద్ గౌడ్, అంగముత్తు శ్రీనివాస్, గుంటి సత్యనారాయణ, సాయి రోహిత్ కార్యకర్తలు పాల్గొన్నారు.

### మృతుల కుటుంబాలను
# పరామర్శించిన మండల్ ప్రెసిడెంట్

**ఎల్కతుర్తి జనవరి 23 ( ప్రజామంటలు):** ఎల్కతుర్తి మండల కేంద్రంలోని సూరారం గ్రామానికి చెందిన శిలగాని రమేష్ మమత దంపతుల కుమార్తె శిలగాని హాసిని 10వ తరగతి చదువుతుండగా మ్యాస్ ఎంత చదివినా రాణించలేక పోతున్నాను అని మనస్థాపం చెంది తల్లిదండ్రులు లేని సమయంలో ఫ్యాన్ కు ఉరి వేసుకొని ఆత్మహత్యకు పాల్పడింది. విషయం తెలుసుకున్న హుస్నాబాద్ శాసనసభ్యులు వొడితల సతీష్ కుమార్ ఆదేశాల మేరకు ఎల్కతుర్తి మండలం బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు గోడిశాల సమ్మయ్య గౌడ్ సింగిల్ విండో చైర్మన్ శ్రీపతి రవీందర్ గౌడ్, వైస్ ఎంపీపీ తంగెడ నగేష్ లు హాసిని మృతదేహానికి నివాళులర్పించి సానుభూతి



వ్యక్తం చేశారు. సమ్మయ్య గౌడ్ మాట్లాడుతూ.... వారి కుటుంబ సభ్యులకు భగవంతుడు మనోధైర్యాన్ని ప్రసాదించాలని అన్నారు. అనంతరం ఎల్కతుర్తి గ్రామానికి చెందిన గూడెల్లి శ్రీనివాస్ అనారోగ్యంతో మరణించగా వారి ఇంటికి వెళ్లి భౌతిక కాయానికి నివాళులర్పించారు. ఈ సందర్భంలో సర్పంచ్ సాంబమూర్తి సీనియర్ నాయకులు తంగడ మహేందర్, ఎంపిటిసి కాదారి రాజు, పిట్టల మహేందర్, గోళ్లే మహేందర్, గుండేటి సతీష్, సమ్మయ్య, ప్రహ్లాద రావు, మేకల బాబు, రవీందర్, భాస్కర్, సాయి కృష్ణ, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# రైతు సేవ సంక్షేమ సంఘం ప్రారంభోత్సవం


**గొల్లపల్లి జనవరి 23 (ప్రజామంటలు):** గొల్లపల్లి మండలంలోని ఇబ్రాజ్ పల్లె గ్రామంలో నూతనంగా ప్రారంభించిన రైతు సేవ సంక్షేమ సంఘం ప్రారంభోత్సవానికి ముఖ్య అతిథులుగా అగ్రికల్చర్ ఏఈఓ సుమలత మరియు గ్రామ సర్పంచ్ చిర్ర గంగాధర్, ఉపసర్పంచ్ కొండ వెంకటేష్, సంఘ అధ్యక్షులు సాన



రవీందర్, ఉపాధ్యక్షులు బైరం రవీందర్, సంఘ సభ్యులు బైరమ్మోహన్, అందె శ్రీనివాస్, కందుకూరి శ్రీనివాస్, కందుకూరి రవీందర్, సంఘ సభ్యులు గ్రామ రైతులు పాల్గొనడం జరిగినది.

# పెద్దోజు ఆది సుబ్బయ్యచారి స్మారకార్థం అన్నదానం

**జనగామ జనవరి 23 (ప్రజామంటలు):** పెద్దోజు ఆది సుబ్బయ్య చారి స్మారకార్థం జనగామ రైల్వే స్టేషన్ వద్ద వారి కుమారుడు అబ్దుల్ రెహమాన్ ఏర్పాటు చేసిన అన్నదానం. రెండవ కుమారుడు పెద్దోజు జగదీష్ తో కలిసి చేశారు. ఈ సందర్భంగా జనగామ అమ్మ ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు మంతెన మణికుమార్ ముఖ్య సలహాదారుడు వంగ భీమ్ రాజ్ ఆకలి చావులు లేకుండా నియంత్రణ లక్ష్యంగా మహా అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని అన్నారు. మానవత్వాన్ని




చాటుకోవాలని ప్రజలకు వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో అమ్మ ఫౌండేషన్ ప్రతినిధులు నల్ల వినోద్, బింగి నరసింహులు, కొత్తపల్లి సుధాకర్, సాయి, నిఖిల్, వంశీ, తదితరులు పాల్గొన్నారు.

# గౌరవెల్లి పై కావాలనే దుష్ప్రచారం

**హుస్నాబాద్ 23 జనవరి (ప్రజామంటలు):** మెట్టప్రాంత రైతాంగం కోసం అహర్నిశలు శ్రమించి గౌరవెల్లి ప్రాజెక్టు నిర్మాణం కోసం కృషి చేసిన, మచ్చలేని నాయకుడు హుస్నాబాద్ ఎమ్మెల్యే వొడితల సతీష్ కుమార్ పై అర్థం పర్థం లేని విమర్శలు చేస్తే సహించేది లేదని, వారి భరతం పడతామని, ఎమ్మెల్యేపై వ్యక్తిగత దూషణలు చేస్తే వారి తాట తీస్తామని హుస్నాబాద్ నియోజకవర్గ భారత రాష్ట్ర సమితి విద్యార్థి విభాగం నాయకులు హెచ్చరించారు. నిర్వాసితులను రెచ్చగొట్టి కొందరు ప్రతిపక్షనేతలు పబ్బం గడుపుకోవాలని చూస్తున్నారని వారు ఆరోపించారు. బీఆరెస్ వీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సూరంపల్లి పరశురామ్, హుస్నాబాద్ నియోజకవర్గ అధ్యక్షులు గంధె చిరంజీవి, ఆయా మండలాల అధ్యక్షులు ఆదివారం గౌరవెల్లి ప్రాజెక్టును సందర్శించారు. అనంతరం విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి ఇటీవల తీన్మార్ మల్లన్నతో పాటు రిటైర్డ్ సి ఐ దాసరి భూమయ్య ఎమ్మెల్యే వొడితల సతీష్ కుమార్ పై చేసిన ఆరోపణలు వ్యాఖ్యలను తీవ్రంగా ఖండించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. గౌరవెల్లి ప్రాజెక్టు నిర్మాణం విషయంలో ప్రతిపక్ష నాయకులు అబద్ధపు ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు. కాంగ్రెస్ హయాంలో గౌరవెల్లి ప్రాజెక్టుకు తట్టెడు మట్టి కూడా తీయలేదని, టీఆరెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత మంత్రి టి. హరీష్ రావు, ఎమ్మెల్యే వొడితల సతీష్ కుమార్ సహకారంతోనే ప్రాజెక్టు నిర్మాణం పూర్తయిందని, అలాగే ట్రయల్ రన్ కూడా జరిగిందని వారన్నారు. నిర్వాసితులకు పూర్తి స్థాయిలో న్యాయం చేసారని వివరించారు. మిగిలిన నిర్వాసితులకు కూడా రాష్ట్రంలోనే ఎక్కడ లేని విధంగా నష్టపరిహారం ప్రభుత్వం చెల్లించిందని తెలిపారు. కావాలనే ప్రతిపక్షాలు నిర్వాసితులను రెచ్చగొట్టి, కోర్టులకు వెళ్లేలా చేసి, గ్రీన్ ట్రిబ్యునల్ కు వెళ్లి ప్రాజెక్టు నిర్మాణం అడ్డుకునే ప్రయత్నం చేశాయని విమర్శించారు. వేలాది కుటుంబాలకు అండగా నిలిచే, మెట్ట ప్రాంతాన్ని సస్యశ్యామలం చేసే గౌరవెల్లి ప్రాజెక్టును ప్రతిపక్షాలు ఎన్ని అడ్డంకులు సృష్టించినా.. మిగిలిన కట్ట నిర్మాణం జరుగుతోందని వారు తెలిపారు. త్వరలోనే గౌరవెల్లి ప్రాజెక్టు నీటితో నింపి రైతాం గం కన్న కలలు నిజం కాబోతున్నాయని స్పష్టం చేసారు.

#### ఎమ్మెల్యేపై ఆరోపణలు చేస్తే ఖబడ్దార్

నీతి, నిజాయితీ, ప్రజాసేవకు, అభివృద్ధి కి మారు పేరైన హుస్నాబాద్ ఎమ్మెల్యేపై విమర్శలు చేస్తే సహించేది లేదు అని బిఆరెస్ వి నాయకుల హెచ్చరిక. తీన్మార్ మల్లన్న, రిటైర్డ్ సి.ఐ. దాసరి భూమయ్య ఆరోపణలు అర్థరహితం నిర్వాసితులను రెచ్చగొట్టి పబ్బం గడుపుకుంటున్న ప్రతిపక్షాలు, గౌరవెల్లిని సందర్శించిన బిఆర్ఎస్వి నాయకులు. వొడితల సతీష్ కుమార్ పై అర్థరహితమైన ఆరోపణలు చేస్తే సహించేది లేదని బీఆరెస్వి నాయకులు హెచ్చరించారు. గౌరవెల్లి ప్రాజెక్టు చరిత్రపై, నిర్మాణంపై అవగాహన లేని, తాడు బొంగరం లేని నాయకులు అవాకులు చెవాకులు మాట్లాడడం విడ్డూరంగా ఉందని వారు మండిపడ్డారు. ఇటీవల తీన్మార్ మల్లన్న, రిటైర్డ్ సి ఐ దాసరి భూమయ్య ఎమ్మెల్యేపై విమర్శలు చేసారని, తీన్మార్ మల్లన్న బ్లాక్ మెయిల్ రాజకీయాలు చేస్తుంటాడని, క్యూ న్యూస్ ఛానెల్ పేరుతో బెదిరింపులు, బ్లాక్ మెయిల్ చేస్తుంటాడని, స్థాయిని మరచి ప్రజాస్వామ్య యుతంగా గెలిచినా ప్రజాప్రతినిధులు, హోదాల్లో ఉన్న నాయకులపై విమర్శలు చేయడం అతనికి అలవాటుగా మారిందని, ఆతను ఒక సైకో అని, అతనికి నోటిదూల ఎక్కువ అని మండిపడ్డారు. రిటైర్డ్ పోలీసు అధికారి దాసరి భూమయ్య వొడితల కుటుంబంతో లబ్ధి పొందినవాడేనని,



తాను ఉద్యోగంలో ఉన్నప్పుడు ఎమ్మెల్యేను మెచ్చుకుని, ఎమ్మెల్యే ద్వారా పోస్టింగులు తెచ్చుకుని ప్రస్తుతం విమర్శలు చేయడం అయన విజ్ఞతకే వదలివేస్తున్నామని అన్నారు. సి ఐ భూమయ్య కారణంగా ఎంతో మంది ఇబ్బందులు పడ్డారని, కానీ అయన కూడా నీతి సూత్రాలు వల్లించడం దయ్యాలు వేదాలు వల్లించినట్టు ఉందని విమర్శించారు. కనీసం సర్పంచుగా వార్డ్ మెంబర్ గా గెలవని వ్యక్తులు, ప్రజల్లో ఏమాత్రం విశ్వాసం లేని వ్యక్తులు జర్నలిస్టులుగా, ప్రజా నాయకులుగా, ప్రజా సంఘాలుగా చెలామణి అవుతూ ఎమ్మెల్యేను బదనాం చేయడానికి కొత్త రూపాలు ఎత్తుతూ, సొల్లు కబుర్లు, లేనిపోని మాటలు చెప్తూ మభ్యపెట్టాలని చూస్తున్నారని, ఇలాంటి చిల్లర చేష్టల ద్వారా, అనైతిక చర్యల ద్వారా వాస్తవాలను ప్రజల దృష్టి నుండి చెరిపేయలేరని మండిపడ్డారు. రెండు సార్లు ప్రజాభిమానంతో ఎమ్మెల్యేగా భారీ మెజారిటీతో గెలిచిన ప్రజానేత సతీష్ కుమార్ పై విమర్శలు చేసే హక్కు ఎవరికీ లేదని మండిపడ్డారు. ఎమ్మెల్యే వొడితల సతీష్ కుమార్ పై మరోసారి ఎలాంటి అవాకులు చెవాకులు పేల్చినా సహించేదిలేదని, వారి భరతం పడతామని, ఎమ్మెల్యేను దూషిస్తే వారి తాట తీస్తామని.. ఖబడ్దార్ అంటూ బీఆరెస్ వి నాయకులు తీవ్ర స్వరంతో హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బోయిని మనోజ్, పుల్లూరి శ్యామ్, గద్వాల పవన్, చిట్యాల సంపత్, ఎర్రవెల్లి నవీన్, కొలిపక అనిల్ తదితరులు పాల్గొన్నారు.

# వీ-నేట్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో బహుమతుల ప్రధానోత్సవం

**హుస్నాబాద్ జనవరి 23 (ప్రజామంటలు):** సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ పట్టణంలోని వైశ్య భవన్లో ఎర్రం రఘునందన్ రెడ్డి యూఎస్ఏ ద్వారా స్థాపించిన వీ-నేట్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో సంక్రాంతి ముగ్గుల పోటీల లో గెలుపొందిన మహిళలకు




బహుమతుల ప్రధానోత్సవం చేశారు. స్టేజ్ కోఆర్డినేటర్ గంగం రజిత ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో 100 మంది మహిళలకు బహుమతులు అందజేశారు. ఇలాంటి మంచి కార్యక్రమాలు చేస్తూ మహిళలను చైతన్య పరుస్తున్న వీ-నెట్ ఫౌండేషన్కు మహిళలు కృతజ్ఞతలు తెలియజేశారు. కోఆర్డినేటర్ గంగిశెట్టి గాంధీ మాట్లాడుతూ. వీ-నెట్ ఫౌండేషన్ ద్వారా హుస్నాబాద్ పట్టణంలోని 20 వార్డుల నుండి నలుగురు చొప్పున పాల్గొన్నారు అని తెలిపారు. రానున్న రోజుల్లో మరెన్నో కార్యక్రమాలు చేపడతామని అన్నారు. అలాగే, స్టేజ్ కోఆర్డినేటర్ గంగం రజిత మాట్లాడుతూ.... వీ-నెట్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో చేపడుతున్న సామాజిక కార్యక్రమానికి, ప్రజల నుండి మంచి స్పందన ఉంది అని తెలిపారు,మార్చి 8న మహిళాదినోత్సవం సందర్భంగా,





ఎక్కువమంది అధిక సంఖ్యలో మహిళలు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు,అలాగే వీ-నెట్ ఫౌండేషన్ ద్వారా పేద మహిళల కొరకు,రానున్న రోజుల్లో వీ-నెట్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు రఘునందన్ రావు, ఆధ్వర్యంలో మరిన్ని కార్యక్రమలు చేపట్టనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్ర ంమం లో వీ-నెట్ ఫౌండేషన్ సభ్యులు కన్నోజు శ్రీనివాస్, కొండ్ల శంకర్ రెడ్డి, కరణ్ సింగ్, మురళి, కోడం రమేష్, సుంకె జగన్, బ్రహ్మాచారి, పున్న రాజమౌళి, గోమాత, పద్మావతి భజన మండలి సభ్యులు పాల్గొన్నారు.

# ఇందుర్తిలో 1986-1987 పూర్వ విద్యార్థుల సమ్మేళనం

### 36 సంవత్సరాల తరువాత కలిసిన "బాల్యమిత్రులు"

**చిగురుమామిడి జనవరి 23 (ప్రజామంటలు):** చిగురుమామిడి మండలం ఇందుర్తి గ్రామానికి చెందిన జిల్లా పరిషత్ ఉన్నత ప్రభుత్వ పాఠశాల 1986-87 పూర్వ విద్యార్థులు ఆదివారం జడ్.పి.హెచ్.ఎస్. ప్రభుత్వ పాఠశాలలో పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం ఘనంగా నిర్వహించుకున్నారు. 36 సంవత్సరాల తర్వాత కలిసిన బాల్యమిత్రులు 75 మంది పాల్గొనగా మొదటగా విద్య నేర్పిన గురువులకు పాదాభివందనాలు నిర్వహించారు చిన్నప్పటి జ్ఞాపకాలను ఒకరికొకరు పంచుకుంటూ ఆటపాటలతో ఆత్మీయ సమ్మేళనం ఘనంగా నిర్వహించుకున్నారు అనంతరం గురువులు మాట్లాడుతూ.... ప్రతి ఒక్క విద్యార్థి బాగా కష్టపడి చదివి ఉన్నత శిఖరాలకు ఎదిగి ఇలాంటి ఆత్మీయ సమ్మేళనం నిర్వహించినప్పుడే విద్య నేర్పిన గురువుకు ఎంతో ఆనందంగా ఉంటుందన్నారు. అనంతరం విద్యార్థులు మాట్లాడుతూ.... గురువుని మించిన దైవం లేదంటూ పాఠశాల అభివృద్ధికై మా వంతు సహాయ సహకారాలు అందిస్తామని తెలిపారు. అనంతరం గురువులను విద్యార్థులు శాలువా మెమొంటో పూలమాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు లక్ష్మణ్ రావు, ఉపాధ్యా యులు నరహరి, చీకోటి రమణయ్య, పనయాల శ్రీనివాస్ రెడ్డి, అప్పటి అటెండర్ ఎల్లమ్మ, స్కూల్ చైర్మన్ ఎండి ఉస్మాన్, సింగిల్ విండ్ వైస్ చైర్మన్ కర్వేద మహేందర్ రెడ్డి, మాజీ జెడ్పిటిసి అందె స్వామి, ఓగులాపూర్ ఉపసర్పంచ్ కోమటిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, గగిరెడ్డిపల్లి మాజీ ఎంపీటీసీ సింగిరెడ్డి రాజేశ్వర్ రెడ్డి, పూర్వ విద్యార్థులు కంది రాజశేఖర్ రెడ్డి,





చింతపూల విజయ్, గాదె రఘునాథ్ రెడ్డి, కోన రాజేందర్, బుర్ర స్వామి, సురేందర్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, సంజీవరెడ్డి, రవీందర్ రెడ్డి, పుల్లయ్య, సుజాత, పద్మ, భాగ్యలక్ష్మి, వెంకటరమణ, ఉపాధ్యాయులు పూర్వ విద్యార్థులు గ్రామస్తులు తదితరులున్నారు.

**జనగామ పట్టణంలోని 5వ వార్డు బాణపురం ఇందిరమ్మ కాలనీలో కంటి వెలుగు శిబిరాన్ని మున్సిపల్ చైర్ పర్సన్ పోకల జమున, వార్డు కౌన్సిలర్ దేవరాయ నాగరాజు సందర్శించారు. పట్టణంలో 1, 5 వార్డులలో 188 మందికి కళ్ళజోళ్ల పంపిణీ. 66 మందికి కొత్త కళ్ళజోడు కోసం ఆన్ లైన్లో ఆర్డర్ చేసి, కంటి ఆపరేషన్ నిమిత్తం 12 మందిని కంటి ఆసుపత్రికి రెఫర్ చేశారు.**



### బ్రహ్మోత్సవాలలో మండల
# కళాకారుల భజన కార్యక్రమం

**చిగురుమామిడి జనవరి 23 ( ప్రజామంటలు):** కరీంనగర్ లోని శ్రీ వెంకటేశ్వర బ్రహ్మోత్సవాల మొదటి రోజు చిగురుమామిడి మండల



కళాకారులు భజన కార్యక్రమం చేసి ఆలయ కమిటీ ద్వారా చిరు సత్కారంతోపాటు మెమొంటో అందుకున్నారు ఈ కార్యక్రమంలో కళాకారుల మండల అధ్యక్షుడు శ్రీరామోజు రాజ్ కుమార్ తో పాటు మండల కళాకారులు గందె కొమురయ్య, రాధారపు సంపత్, నిలిగొండ కిషన్, మెడబోయిన రాజయ్య, గూళ్ళ కొమురయ్య, కక్కెర్ల వెంకటస్వామి, జవ్వాజీ రాములు, దుద్దేల రవి, చంచల శ్రీహరి, కుతాడి కొమురయ్య, సిలగాని అశోక్ , జెట్టి సంపత్ అనూవోజు బాలకృష్ణమాచారి తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ వాసవి మాత ఆత్మార్పణ దినోత్సవము

**గొల్లపల్లి జనవరి 23 (ప్రజామంటలు):** గొల్లపల్లి మండలం పట్టణ ఆర్యవైశ్య సంఘంలో "శ్రీ వాసవి మాత ఆత్మార్పణ దినోత్సవము





పురస్కరించుకొని వాసవి మాత అమ్మ వారికి పాలాభిషేకం, హోమ కార్యక్రమం మహిళలు నిర్వహించారు. తదనంతరం తీర్థ ప్రసాద వితరణ చేశారు. గొల్లపల్లి మండల పట్టణ ఆర్యవైశ్య సభ్యులు వాసవి కన్యకా పరమేశ్వరి దర్శించుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షులు బొల్లం రమేష్, మండల పట్టణ శాఖ అధ్యక్షులు, కార్యదర్శులు పాల్గొన్నారు.

### బావ ప్రకటన స్వేచ్ఛకు
# భంగం వాటిల్లితే సహించేది లేదు

**జనగామ జనవరి 23 (ప్రజామంటలు):** జనగామ జిల్లా కేంద్రంలో భావ ప్రకటన స్వచ్ఛతను రక్షించుకుందాం, రాజ్యాంగాన్ని కాపాడుకుందాం అని రాష్ట్ర జేఏసీ ఇచ్చిన పిలుపులో భాగంగా జనగామ జిల్లా కేంద్రంలో అంబేద్కర్ విగ్రహం వద్ద స్వేచ్ఛ జేఏసీ కన్వీనర్ గుమ్మడి రాజుల సాంబయ్య అధ్యక్షతన నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ కవి రచయిత సాంబరాజు



యాదగిరి జాయింట్ యాక్షన్ కమిటీ సభ్య సంఘాలు, పార్టీల నాయకులు పాల్గొని రాజ్యాంగాన్ని రక్షించుకుందాం భావ ప్రకటన స్వచ్ఛను కొనసాగించాలని, ఈ మధ్యకాలంలో దేశవ్యాప్తంగా రాష్ట్రవ్యాప్తంగా హిందూ మత ఉన్మాద మూకలు ప్రభుత్వ ఉపాధ్యాయులు నాస్తికులు, హేతువాదులు దళితులు బహుజనలు అనేక రకాల పేర్లతో దాడులు దౌర్జన్యాలు హింసకాండను కొనసాగిస్తున్నారని, అలాంటి వారి పైన చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు .చట్టాన్ని చేతుల్లోకి తీసుకుంటున్న మత ఉన్మాదమూకలను కఠినంగా శిక్షించి ప్రజల స్వేచ్ఛ, సమానత్వం, సౌభ్రాతృత్వం, అనే మూడు విభాగాలను నిరాటకంగా కొనసాగించడానికి ప్రభుత్వాలు చొరవ చూపాలని వారన్నారు. అనంతరం ఇటీవలి కాలంలో దాడులు దౌర్జన్యాలకు పాల్పడిన వ్యక్తులు సంస్థలపై చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ శివలింగయ్యకు వినతి పత్రం అందించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి ఎదునూరి వెంకటరాజం, సిఐటియు జిల్లా కార్యదర్శి రాపర్తి రాజు, కుల వివక్ష వ్యతిరేక పోరాట సమితి కార్యదర్శి బొట్ల శేఖర్, బహుజన్ సమాజ్ పార్టీ జనగామ జిల్లా నాయకులు నిర్మల రత్నం, జెరిపోతుల కుమార్, జితేందర్, సోమారపు ఉపేందర్, నాస్తిక సమాజం నాయకులు నవీన్, గద్దల సాయి, తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి చందు నాయక్, మోకు దెబ్బ జిల్లా నాయకులు కమ్మగాని వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

### డబల్ బెడ్ రూమ్ ఏసి రెడ్డి నగర్
# కాలనీలో పారిశుద్ధ్య సమస్యను పరిష్కరించాలి

**జనగామ జనవరి 23 (ప్రజామంటలు):** జనగామ పట్టణము లోనీ 30వార్డుల లో ఉన్న పారిశుద్ధ్య సమస్యను పరిష్కరించాలని సిపిఎం జనగామ పట్టణ కమిటీ ఆధ్వర్యంలో జనగామ మున్సిపాలిటీ కార్యాలయం ముందు సోమవారం ధర్నా నిర్వహించారు. అనంతరం మున్సిపల్ మేనేజర్ రాములుకి వివిధ డిమాండ్లతో కూడిన వినతిపత్రం



అందించారు. అనంతరం సిపిఎం జనగామ జిల్లా కార్యదర్శి మోకు కనకా రెడ్డి పాల్గొని మాట్లాడారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జనగామ పట్టణ కార్యదర్శి జోగు ప్రకాష్, సిపిఎం సీనియర్ నాయకులు బొట్ల శ్రీనివాస్, జిల్లా కమిటీ సభ్యులు సుంచు విజేందర్, ఎండి అజారుద్దీన్,పట్టణ కమిటీ సభ్యులు కళ్యాణం లింగం, పందిళ్ళ కళ్యాణి. శాఖ కార్యదర్శి చీర రజిత, కొండ వరలక్ష్మి, గాడి సుభాషిని, గుంటిపల్లి బాలు, పల్లెర్ల శంకర్, గుండె మల్లేష్, రాగల్ల అంజయ్య, సిద్ధిరాల ఉపేందర్, ఎర్ర అనిత చనిగేచర్ల శిరీష, కళ్లెపు కుమార్, మేద ఆనందం సుకన్య, మానస తదితరులు పాల్గొన్నారు.

# సమస్యలకు సమాధానంగా బడ్జెట్ రావాలి!

మరో నాలుగైదు రోజుల్లో పార్లమెంట్ ముందుకు బడ్జెట్ ప్రతిపాదనలు రానున్నాయి. ఇప్పటికే ఏ రంగానికి ఎంత కేటాయింపులో నిర్ణయించి ఉంటారు. అయితే ఎన్నికలకు ముందు అన్న ధోరణి చాలాకాలంగా నడుస్తోంది. అలా కాకుండా దేశంలో ప్రజలు తమ బతుకులు తాము బతికేలా చూడాల్సిన అవసరం ఉంది.

పెట్రో, గ్యాస్, ఇంటి కొనుగోళ్లు, ఉద్యోగాలకు అవసరమైన అవకాశాలు రావాలి. కేంద్రంలో ఉన్న బిజెపి కావచ్చు.. రాష్ట్రాల్లో ఉన్న ముఖ్యమంత్రులు కావచ్చు...ప్రజలను దృష్టిలో పెట్టుకుని, వారి అవసరాలను దృష్టిలో పెట్టుకుని ముందుకు సాగడం లేదు. ఉన్నదాంట్లో సర్దుకుని బతుకుదామనుకున్న ప్రజలను నిద్ర పోకుండా చేస్తున్నారు. భవిష్యత్తు మీద, దేశ ప్రజల మీద ఆలోచనలు లేని ప్రభుత్వాలు ప్రజల మీద స్వారీ చేస్తున్నాయి. కరోనాతో పూర్తిగా దివాళా తీసిన ప్రజలపై ధరలతో దాడులు చేస్తున్నారు. వారి నడ్డివిరిగి లేవలేని విధంగా మోదుతున్నారు. అధికార దండంఉందికదా అన్న రీతిలో పాలకుల తీరు ఉంది. సామాన్యుడు బతకడమెలా అన్నది ప్రభుత్వాలు ఆలోచించడం లేదు. ఏం చేస్తే బాగుపడతారు..ఎలా చేస్తే ఉపాధి దొరుకుతుంది..ఏ పథకాల వల్ల నిరుద్యోగం పోతుంది.. ఏం చేస్తే రైతులు బట్టకట్టి బతుకుతారు.. నిరుద్యోగులకు ఉపాధి లేదా ..ఉద్యోగం కల్పించడం ఎలా అన్నది పాలకులు విస్మరించారు. తాము చేసేదే గొప్ప అన్న రీతిలో పాలకలు ముందుకు సాగుతున్నారు. దేశంలో ఇంధన ధరలు చూస్తుంటే పాలకుల నిర్లక్ష్యానికి ప్రజలు బలవుతున్నారు. డబ్బు సంపాదనే ధ్యేయంగా కేంద్రం సామాన్యుల గురించి మాట్లాడడం లేదు. చాయ్‌వాలా నని ఘనంగా చెప్పు కుంటున్న ప్రధాని మోడీ గతంలో మూడుసార్లు ముఖ్యమంత్రిగా..రెండు సార్లు ప్రధానమంత్రిగా వెలుగొందుతున్నా.. సామాన్యుల నాడి పట్టడంలో విఫలమయ్యారు. జిఎస్టీ పేరుతో లక్షల కోట్లు వసూలు చేయడం పరమావధిగా ఆయన ప్రభుత్వం సాగు తోంది. గతంలో ఎన్నడూ లేనివిధంగా రికార్డు స్థాయిలో పెట్రోల్, డీజిల్,గ్యాస్ ధరలు పెరిగాయి. పెట్రోల్, డీజిల్ ధరలతో ఓరకంగా చెప్పాలంటే సర్కార్ వ్యాపారం చేస్తుందనే చెప్పాలి. ఇబ్బడిముబ్బడిగా పన్నులు పెంచుతూ దానిని ప్రజలకు అంద కుండా చేస్తోంది. పెట్రోల్, డీజిల్ ధరలు పెరిగితే సరుకు రవాణా భారం పెరిగి వివిధ రకాల వస్తువులపైనా ధరల మోత మోగుతుందన్న ఆలోచన లేని వారు మన పాలకులుగా ఉన్నందుకు సిగ్గుపడాలి. పెట్రోల్ అన్నది సామాన్యుని వస్తువు. కార్లు, టూ వీలర్లు ఇప్పుడు సామాన్యుల కోసం మాత్రమే అని గుర్తించాలి. రవాణా కోసం వారు వీటిని ఉపయోగించక తప్పడం లేదు. మనదేశంలో సరైన




ప్రజారవాణా లేకపోవడం వల్ల సామాన్యులు సైతం టూ వీలర్లను, కార్లను ఉపయోగి స్తున్నారు. ఇదేదే ధనవంతుల విషయంగా భావించి ధరలతో బాదడం కేంద్ర పాలకుల వైఫల్యం తప్ప మరోటి కాదు. అంతర్జాతీయంగా ముడిచమురు ధరలు తక్కువగా ఉన్నప్పుడు కేంద్రం దేశంలో ఎక్సైజ్ సుంకాన్ని పెంచింది. అయితే ఇప్పుడు ఇంధన ధరలు మండిపోతుండటంతో వినియోగ దారులపై భారాన్ని తగ్గించేందుకు సుంకాన్ని తగ్గించాల్సి కేంద్రం,రాష్ట్రాలు దాని గురించి ఆలోచించడం లేదు. సత్య వచనాలు పలుకుతున్న బిజెపి నేతలు ఈ విషయంలో ఇకనైనా ఆత్మపరిశీలన చేసుకోవాలి. ఇప్పటికే ధరలమోత, పెరుగుతున్న ద్రవ్యోల్బణం మద్య దేశంలో వంటగ్యాస్ భారం కూడా సామాన్యులపై పడింది. కరోనా కారణంగా ఎప్పుడూ లేనంతగా ఆర్థిక వ్యవస్థ ఘోరంగా దెబ్బతింది. పెద్దఎత్తున ఉద్యోగాలు మాయమయ్యాయి. ప్రజలు ఆదాయాలు సైతం పడిపోయాయి. ఏదైనా కొత్త వైరస్ పేరు చెబితేనే ప్రజలు వణికిపోయే పరిస్థితులు నెలకొన్నాయి. బతకడమెలా అన్న దుర్భర పరిస్థితులు ఉన్నాయి. యువ భారత్‌ను ఏళ్లుగా నిరుద్యోగ సమస్య వెంటాడుతోంది. ఎప్పుడూ లేనంతగా నిరుద్యోగం గరిష్ఠ స్థాయికి చేరుకుంది. తక్షణమే ఉద్యోగాల కల్పనకు పెద్దపీట వేయాల్సిన పరిస్థితులు నెలకొన్నా.. వాటిని ప్రభుత్వాలు విస్మరించాయి. ఇందుకోసం మౌలిక సదుపాయాల కల్పన, తయారీ రంగం, రియల్ ఎస్టేట్ రంగాలకు కేంద్రం విరివిగా ప్రోత్సాహకాలు ఇవ్వాల్సి ఉంది. అలాగే, దేశంలో ఎక్కువ మంది ఉపాధి కల్పిస్తున్న ఎంఎస్‌ఎంఈలు గత మూడేళ్ల కొవిడ్ కారణంగా చతికిల పడ్డాయి. ఇవి కోలుకోవాలంటే కేంద్రం చేయూత తప్పనిసరి. దేశంలో యువతకు ఉద్యోగాలను కల్పించాలంటే ప్రజలకు మౌలిక వసతులు కల్పించే ప్రాజెక్టులు పెద్దఎత్తున చేపట్టడం కీలకం. భవిష్యత్‌లో ప్రభుత్వ ఖజానాకు స్థిర ఆదాయం రావాలన్నా, పెద్దఎత్తున ప్రైవేటు పెట్టుబడులను రావాలన్నా ఇందులో ప్రభుత్వ పెట్టుబడులు ముఖ్యం. కానీ అలాంటి ఆలోచనలు చేయడంలో నరేంద్రమోడీ నేతృత్వంలోని ప్రభుత్వం పూర్తిగా విఫం చెందింది. ప్రజలను పట్టించుకోని పాలన సాగడంతో నిత్యావసర వస్తువుల ధరలు విపరీతంగా పెరిగాయి. ఈ క్రమంలో ప్రభుత్వం తప్పులు సరిదిద్దుకుని ముందుకు సాగాలి. అందుకు బడ్జెట్ సమావేశాల్లో ప్రణాళిక సాగాలి. బడ్జెట్ ద్వారా ప్రజల కష్టాలకు చెక్ పడాలి. ఉన్న ఆదాయవనరులను పేదలకు ఉపయోగపడేలా, సామాన్యులకు ఊరడింపు కలిగేలా చర్చలు చేయాలి. బడ్జెట్ అన్నది ఏటా జరిగే ఓ తంతుగా మారరాదు. ప్రజల సమస్యలను క్షేత్రస్థాయిలో అర్థం చేసుకుని ముందుకు సాగాలి. ప్రపంచంలోనే అతిపెద్ద కార్యకర్తల యంత్రాంగం ఉన్నదని చెప్పుకుంటున్న బిజెపికి ప్రజల సమస్యలు తెలియనివి కాదు. నానా కష్టాలను అనుభవిస్తున్న తరుణంలో మోడీ ప్రభుత్వం మరోమారు ఫిబ్రవరి 1న బ్జడెట్‌ను ప్రవేశ పెట్టబోతున్నది. ప్రజలంతా నిస్సత్తువగా ఆశగా చూస్తున్న వేళ బడ్జెట్‌పై అంచనాలు వేస్తున్నారు. ఈ నేపథ్యంలో కేంద్ర ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్ ఒకవైపు ఆర్థిక వ్యవస్థ ఉత్తేజానికి చర్యలు చేపడుతూనే దీర్ఘకాలంగా ఉన్న నిరుద్యోగం, ఆరోగ్య సంరక్షణ వంటి వాటిపై దృష్టి సారించాల్సి ఉంది. బడ్జెట్‌లో ఎదురు కాబోయే ముఖ్యమైన సవాళ్లను పరిగణనలోకి తీసుకుంటారా అన్నది చూడాలి.




## సాహితీ ప్రేమికులైన పాఠకులకు ప్రత్యేకం


"ప్రజా మంటలు" తెలంగాణ జాతీయ దినపత్రికలో ప్రతి రోజు, "నేటి కథ" శీర్షికన ఒక కథను ప్రచురించనున్నామని తెలుపుటకు సంతోషిస్తున్నాం. రచయితలు తమ కథలను mantalukathalu@gmail.comకు పంపవచ్చు...

**-ఎడిటర్**

## కష్టే ఫలి

గణేష్ రాకేశ్ ఇద్దరు ప్రాణ మిత్రులు. ఎవ్వరూ విడదీయ రాని గాఢ స్నేహం వీరిది. కానీ గణేష్ రాకేష్‌లది విభిన్న మనస్థత్వం. గణేష్ చేదోడు వాదోడుగా ఉంటూ అందరితో ఎంతో మంచిగా మెదిలే వాడు. కానీ రాకేష్ మాత్రం చెడు పనులు చేస్తూ అందరిని ఎప్పుడు దూషిస్తూ ఉండేవాడు.

గణేష్ రాకేష్ తో స్నేహం చేయడం ఆఊర్లో ఎవరికీ నచ్చలేదు.



అందువల్ల అందరూ గణేష్ నే తిట్టేవారు అయినా గణేష్ మాత్రం అవేమి పట్టించు కోలేదు. అయితే గణేష్ ఒకరోజు తన మనసులో "నేను రాకేష్ తో తిరగడం ఎవరికీ నచ్చడం లేదు. కావున రాకేష్ ను ఎలాగైనా మంచి వాడిగా మార్చాలి" అనుకున్నాడు.

తను మనసులో అనుకున్నదే తడవుగా రాకేష్‌ను మంచివాడిగా మార్చటానికి అనేక ప్రయత్నాలు చేస్తున్నాడు. అయినా తను మారడం లేదు. ఇలా చాలా రోజులు గడిచి పోయినాయి.

రోజులాగే ఒకరోజు ఆ ఇద్దరు స్నేహితులు కలసి అలా బయటికి తిరగడానికి వెళుతుండగా, దారిలో విజయ్ అనే స్నేహితుడు కలసి "అరె గణేష్ ఎలా ఉన్నావురా" అని అడిగాడు. "హా బాగున్నారా నువ్వు ఎలా వున్నావురా" అని అడిగాడు. "నేను బాగానేఉన్నాను, సరే కానీ నాక్కొంచెం పని ఉంది.. నేను తరువాత కలుస్తానురా". అని వెళ్లి పోయాడు.

విజయ్‌కి చిన్నతనంలో పోలియో రావడం వలన కాళ్ళు ,చేతులు కొంచెం వంకరగా వున్నాయి. అది చూసి రాకేష్ గణేష్‌తో ఇలా అంటాడు. "అరె విజయ్ కి ఏమైంది కాళ్ళు, చేతులు అలా ఉన్నాయి" అని అడగగానే రాకేష్ ను మార్చడానికి ఇదే మంచి సమయమని గణేష్ తన మనసులో అనుకుంటాడు.

"వాడు చిన్నప్పుడు అందరినీ కొట్టేవాడు ఏదో రకంగా హింసించే వాడు మరియు ఎవ్వరికీ కూడా చిన్న సహాయం కూడా చేసే వాడు కాదు". అందువల్లనే వాడి కాళ్ళు, చేతులు అలా అయినవి అని అందరూ అంటారురా. అని చెప్పగానే రాకేశ్‌కు మనసులో ఏదో తెలియని ఆందోళన మొదలైంది. అరే రాకేశ్ నీ చేతులు అలా ఎందుకు వణుకుతున్నాయిరా అని గణేష్ ఊరికే అలా ఆట పట్టియ్యడానికి అనగానే, రాకేశ్ కి భయం వేసి, అరే గణేష్ నేను కూడా అందరినీ తిడుతాను కదరా, నా చేతులు అలా వంకరగా అవుతాయారా, అలా అయితే నా పరిస్థితి ఏమిటిరా? అని తీవ్రంగా ఆలోచించి గణేష్ తో ఇలా అంటాడు.

"నేను ఇప్పటి నుండి అందరితో మంచిగా కలసి మెలసి ఉంటానురా" అని అంటాడు. అలా రాకేశ్ అనగానే గణేష్ కి చాలా ఆనందం కలిగింది. "నిజమైన స్నేహితు లంటే ఇలా ఉండాలని" ఆ ఊరి ప్రజలు, స్నేహితులు గణేష్ ను రాకేశ్ ను మెచ్చుకున్నారు.

**నీతి: మంచి ప్రయత్నం వల్ల మంచి ఫలితం లభిస్తుంది.**

– పల్లె విదియ, జెడ్‌పిహెచ్‌ఎస్
చిన్నకోదూర్, సిద్ధిపేట. 9885257050.

# సిసిఐ పునరుద్దరణపై చిత్తశుద్ధి లేని బిజెపి

## రాష్ట్ర వినతులను బుట్టదాఖలు చేసిన కేంద్రం

## స్థానికులకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలపై నిర్లక్ష్యం

ఆదిలాబాద్,జనవరి21: ఉన్న పరిశ్రమలను మూసేయడం తప్ప మూతపడ్డ పరిశ్రమల విషయంలో కేంద్రం ఔదార్యం ప్రదర్శించడం లేదు. లాభాల బాటలో పయనిస్తున్న అనేక సంస్థలను మూసే క్రమంలో మూసివున్న పరిశ్రమలను తెరుస్తారన్న నమ్మకం లేదు. రామగుండం ఎరువుల ఫ్యాక్టరీ మాత్రం ఎలాగో తెలిచారు. ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలోనే ఒకప్పుడు వెలుగు వెలిగిన ఆదిలాబాద్ పట్టణంలోని సిమెంటు పరిశ్రమ పునఃప్రారంభంపై ఆశలు అలాగే ఉన్నాయి. దీనిని



పునరుద్దరించాలని, తద్వారా వందలాది మందికి ఉపాధి దక్కుతుందని మంత్రి కెటిఆర్ గతంలో కేంద్రానికి లేఖ రాశారు. అయినా కేంద్రం నుంచి ఎలాంటి సానుకూలత రాలేదు. రాష్ట్ర ప్రభుత్వం అన్ని రాయితీలు భరించేందుకు సుముఖత వ్యక్తం చేసింది. అయితే కేంద్రం ఇందుకు కలసి రావాల్సిఉంది. కేంద్రంలో బిజెపి ప్రభుత్వం దీనికి అనుకూలంగా నిర్ణయం తీసుకుంటే తప్ప దీనిపై కదలిక రాదని మాజీ ఎంపి గోడం నగేశ్ అన్నారు. ప్రత్యక్షంగా పరోక్షంగా 4 వేల మందికి ఉపాధి కల్పించే సీసీఐ పరిశ్రమ పునఃప్రారంభమైతే ఆదిలాబాద్‌కు కొత్త కళ రానుంది. అయితే ఇదంతా కేంద్రం ఉదారతపైనే ఆధారపడి ఉందని కార్మిక నేతలు చెబుతున్నారు. వ్యాపారపరంగా ఈ ప్రాంతం అభివృద్ధి చెందడంతో పాటు వేలాదిమంది నిరుద్యోగులకు ఉపాధి కలిగించే ఈ పరిశ్రమను తెరిపించే బాధ్యత ఇక కేంద్రంపై ఉంది. సిసిఐ పసునరుద్దరణకు సంబధించి ప్రస్తుత ధరలను బట్టి కొత్తగా ఆధునిక యంత్రాలతో ప్రారంభించాలంటే రూ.600 కోట్లకుపైగానే వ్యయమవుతుందని కార్మికులు అంచనా వేస్తున్నారు. ఒకవేళ ఉన్న యంత్రాలతో తాజాగా నెట్టుకు రావాలంటే పెరిగిన ధరల ప్రకారం ప్రస్తుతం రూ.300 కోట్లకుపైగా ఖర్చు అవుతుందని అంచనా. ౼ప్త్రం 5 ఏళ్ల వరకు అమ్మకం పన్ను మినహాయింపు ఇస్తుండడంతో కేంద్రం ఎక్సైజ్ సుంకం 5 ఏళ్ల వరకు మినహాయింపు ఇవ్వాలనేది కార్మికుల డిమాండ్‌గా ఉంది. రాష్ట్ర ప్రభుత్వం కూడా సిమెంటు ఉత్పత్తిలో 60 శాతం కొనుగోలుకు అంగీకారం తెలపడంతో కేంద్రం కూడా ప్రభుత్వ అవసరాల కోసం 60 శాతం కొనుగోలు చేస్తే పరిశ్రమకు లాభాలు వస్తాయని, కేంద్రం నుంచి వచ్చే వర్కింగ్ క్యాపిటల్ ఇవ్వాలని కార్మికులు కోరుతున్నారు. అంతుకే సీసీఐ పునఃప్రారంభం కోసం మంత్రి కెటిఆర్ కేంద్రానికి లేఖ రాశారు. దీనిపై సానుకూల నిర్ణయం తీసుకోవాలని కోరారు. గతంలో మంత్రిగా ఉన్న జోగురామన్న, ఎంపీ గోడంనగేష్ ఆధ్వర్యంలో ప్రత్యేక బృందం దిల్లీకి పలుమార్లు వెళ్లి వకేంద్రాన్ని కోరారు. మరోపక్క భాజపా జిల్లా అధ్యక్షుడు పాయల్‌శంకర్ సైతం కార్మికులను దిల్లీకి తీసుకెళ్లి కేంద్ర మంత్రులను కలిసి విన్నవించారు. సీసీఐ పునఃప్రారంభంకోసం ఎన్ని రాయితీలు ఇవ్వాలో ఇస్తామని గతంలోనే ప్రభుత్వం ప్రకటించింది. ఎంతోకాలంగా సిమెంటు పరిశ్రమ పునఃప్రారంభం కోసం సీసీఐ కార్మికులు పోరాటం చేస్తూనే ఉన్నారు. దేశవ్యాప్తంగా 12 సిమెంటు పరిశ్రమలను మూసివేస్తూ కేంద్రం 1995లో తీసుకున్న నిర్ణయంలో ఆదిలాబాద్ పరిశ్రమ ఉండడం కార్మికులను కలిచివేసింది. దీనిపై సీసీఐ కార్మికులు దిల్లీకి వెళ్లి పోరాటం చేశారు. మూతపడిన పరిశ్రమలను తెరిపించేందుకు అధ్యయనం చేసేందుకు ఏర్పాటైన బోర్డ్ ఫర్ ఇండస్ట్రియల్ ఫైనాన్షియల్ రీకన్‌స్ట్రక్షన్ (బీఐఎఫ్ఆర్) నిర్ణయంపై కార్మికులు అప్పీలేట్ అథారిటీకి వెళ్లారు. ఆ తర్వాత దిల్లీ హైకోర్టును ఆశ్రయించారు. కాని ఫలితం కనిపించలేదు. మరోవైపు 2001లో కార్మికులు స్వచ్ఛంద ఉద్యోగ విరమణ తీసుకోవాలని వచ్చిన ఆదేశాలతో చాలామంది కార్మికులు పదవీ విరమణ పొందారు. ఇలా పలుసార్లు వచ్చిన ఉత్తర్వులతో కార్మికులు తగ్గుతూ పోయారు. జిల్లాకేంద్రంలో ఉన్న సిమెంటు పరిశ్రమకు 774 ఎకరాల సొంత స్థలంతో పాటు చుట్టుపక్కల జందాపూర్, చాందా(టి), బెల్లూరి, ఘోట్కూరి ప్రాంతాల్లో మరో 2 వేల ఎకరాల లీజు స్థలాలున్నాయి. దాదాపు 100 ఏళ్లకుపైగా సరిపడా ముడిసరకు నిల్వలున్నాయి. 1982లో ఉత్పత్తి ప్రారంభించిన ఈ పరిశ్రమ 1993 వరకు మంచి లాభాలను గడించింది. 1991లో కేంద్రం అమల్లోకి తెచ్చిన నూతన ఆర్థిక పారిశ్రామిక సంస్కరణలు శాపంగా మారాయి. 1998లో ఉత్పత్తి పూర్తిగా నిలిచిపోవడంతో పరిశ్రమ మూతపడింది. మూతపడిన పరిశ్రమలను తెరిపించేందుకు ఏర్పాటైన బీఐఎఫ్ఆర్ నివేదికలో తాండూరు, హిమాచల్‌లోని రాజ్‌భవన్, ఆదిలాబాద్ సీసీఐ పరిశ్రమలు ఉన్నా 2004లో వచ్చిన యూపీఏ ప్రభుత్వం మూడు పరిశ్రమల్లో ఆదిలాబాద్‌కు చోటు ఇవ్వలేదు.


# ఆడపిల్లను పుట్టనిద్దాం..
# బాలికలకు భరోసానిద్దాం..

## జనవరి 24...జాతీయ బాలికా దినోత్సవం

జాతీయ బాలికా దినోత్సవం ప్రతి సంవత్సరం జనవరి 24న నిర్వహించబడుతుంది. సమాజంలో బాలికల సంరక్షణ, హక్కులు, ఆరోగ్యం, విద్య, సామాజిక ఎదుగుదల మొదలైన అంశాలపై ఈ బాలికా దినోత్సవం రోజున అవగాహన కల్పిస్తారు. బాలికలపట్ల వివక్ష, అసమానత, చిన్నచూపు, లైంగిక వేదింపులు, అత్యాచారాల నుండి రక్షించడానికి కుటుంబం, మిత్రులు, సమాజం సన్నద్ధం కావాల్సిన అవసరం ఎంతైనా వుంది.

ఆడపిల్ల అనగానే సమాజంలో చిన్నచూపు చూస్తున్నారు. అంతేకాకుండా కడుపులో బిడ్డ ఆడపిల్ల అని తెలియగానే భ్రూణ హత్యలకు పాల్పడుతున్నారు. పుట్టిన తరువాత అనేక ఆంక్షలు విధిస్తున్నారు. వాటిని నిర్మూలించి ఆడపిల్లలపై ప్రత్యేక దృష్టిసారించే దిశగా భారత ప్రభుత్వం 'నేషనల్ గర్ల్స్ డెవలప్మెంట్ మిషన్' పేరుతో ఒక కార్యక్రమం రూపొందించింది. అందులో భాగంగా 2008లో స్త్రీ, శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంతో జాతీయ బాలికా దినోత్సవంను ప్రారంభించడం జరిగింది.

సమాజంలో బాలికలు ఎదుర్కొన్న సమస్యలు గురించి ప్రజలలో అవగాహన పెంచడానికి జరుపుకుంటారు. బాలిక శిశువు గురించి అసమానత్వం, విద్య, పోషణ, చట్టపరమైన హక్కులు, వైద్య సంరక్షణ, రక్షణ, గౌరవం, బాల్య వివాహంల గురించి అవగాహన కార్యక్రమాలు




నిర్వహిస్తారు.

బాలికల రక్షణ కోసం కేంద్ర ప్రభుత్వం 'నేషనల్ గర్ల్స్ డెవలప్‌మెంట్ మిషన్' పేరుతో ఓ కార్యక్రమం తెచ్చింది. బాలికల సంపూర్ణ ఎదుగుదల కోసం రకరకాల సదుపాయాలు కల్పిస్తోంది. వాటిలో భాగమే జాతీయ బాలికా దినోత్సవం. 2008 నుంచీ దీన్ని ఏటా నిర్వహిస్తోంది. సమాజంలో బాలికల సంరక్షణ, వాళ్ల హక్కులు, ఆరోగ్యం, విద్య, సామాజిక ఎదుగుదల అంశాలపై ఈ రోజున అవగాహన కల్పిస్తోంది. కేంద్రంలో నరేంద్రమోదీ ప్రధాని అయ్యాక... "బేటీ బచావో బేటీ పడావో" స్కీం తెచ్చారు. తద్వారా బాలికల చదువు, పెంపకంపై మరిన్ని జాగ్రత్తలు తీసుకునేలా చేస్తున్నారు.

సమాజంలో మహిళల హెూదాను ప్రోత్సహించటానికి జరుపుకుంటారు. బాలికలు సాధారణంగా వారి జీవితంలో ఎదుర్కొనే వివిధ రకాల సాంఘిక వివక్ష, లైంగిక దోపిడీని నివారించడం అత్యవసరం. సమాజంలో మహిళల ప్రాదాన్యత, భాగస్వామ్యం గురించి అవగాహన పెంచడానికి, ప్రభుత్వ, ప్రభుత్వేతర సంస్థలు, వివిధ రాజకీయ, సామాజిక, స్వచ్ఛంద సంస్థలు బాధ్యులు, సమాన విద్య, ప్రాథమిక స్వేచ్ఛ కోసం వివిధ కార్యక్రమాల ద్వారా వివరించడం జరుగుతుంది.

బాలికల కంటే అబ్బాయిలకే ఎక్కువ ప్రాధాన్యత అధికంగా ఇవ్వడం సర్వత్రా వ్యక్తమవు తున్నది. ఇటీవల కాలంలో ఆడపిల్లగా పుట్టడం, పుట్టినా సురక్షితంగా మనుగడ సాగించడమే దుర్భరమైన దురవస్థ ఉంది.

చైనా మొదలు అమెరికాతో సహా ఆధునికత వైపు అడుగులు వేస్తున్న భారత్‌లోనూ అమ్మాయిలపట్ల వివక్ష ఉంటుందని గ్లోబల్ ఎర్లీ అడల్సెంట్ స్టడీ పేరిట నిర్వహించిన ఒక అధ్యయనంలో భాగంగా... అమ్మాయిలు పదహారేళ్ల వయసుకు చేరుకున్నప్పటికీ మానసిక ఒత్తిడికి గురవుతున్నారని తేలింది. ప్రపంచ ఆరోగ్య సంస్థ, జాన్‌హాఫ్‌కిన్స్ బ్లూమ్ బెర్గ్ స్కూల్ ఆఫ్ పబ్లిక్ హెల్త్ కిడ్స్ సంయుక్తంగా 15 దేశాల్లో నిర్వహించిన సర్వేలో అమ్మాయిలు శారీరకంగా బలహీనులనే విషయం... చిన్న వయసులోనే ముద్ర పడేలా చేయడంలో తల్లిదండ్రులు, బంధువులు, మిత్రులు, టీచర్లు కీలకపాత్ర పోషిస్తున్నట్టు తేలింది.

### చిన్నారులపై లైంగిక వేధింపులు

నేడు మహిళా సంఘాలు, ప్రభుత్వ యంత్రాంగం నిత్యం ఎన్నో చర్యలు తీసుకుంటున్నా మైనర్లపై అత్యాచారాలు ఆగడంలేదు. సమా



జంలో అమ్మాయిలు, మహిళలకు రక్షణ కరువ వుతున్నది. ఎంతోమంది ఆడ పిల్లలు ఈ లోకంలో అడుగుపెట్టక ముందే బలవంతపు మరణాలకు బలవుతున్నారు. ఆధునిక పరిజ్ఞానం ఎంత పెరిగినా మానవతా విలువలు మాత్రం పెరగడం లేదు. దానికి నిదర్శనం భ్రూణ హత్యలు. గర్భస్త శిశువుల లింగ నిర్ధారణను నిషేధించి తద్వారా ఆడపిల్లల భ్రూణ హత్యలు నివారణ కోసం 1994లోనే చట్టం తెచ్చినా అది ఏనాడూ పకడ్బందీగా అమలైన జాడలు లేవు.

దేశంలో నానాటికీ అడపిల్లల సంఖ్య తగ్గిపోతూ, కొనసాగితే చాలా సమస్యలను ఎదుర్కోవాల్సి వస్తుందనేది కాదన లేని వాస్తవం. ఇదే కాక ప్రపంచంలో జరుగుతున్న బాల్య వివాహాల్లో 40% పైగా భారతదేశంలోనే జరుగుతున్నాయని ఇటీవలే యూనిసెఫ్ గణాంకాలను వెల్లడించింది. బాలికల ఉన్నత విద్య మరో సమస్యగా మారింది, ఇప్పటికి అధిక రాష్ట్రాల్లో 40%నికి పైగా పదో తరగతి కంటే ముందే బడి మాని వేస్తున్నారు. ప్రభుత్వాలు ఎన్ని కార్యక్రమాలు చేసినా ఎన్ని సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నా, ఉన్నత విద్యలో డ్రాపౌట్స్ తగ్గడంలేదు. బాల్య వివాహం కారణంగా రాష్ట్రంలోని 28 శాతం మంది బాలికలకు పద్దెనిమిది సంవత్సరంలోపే వివాహాలు చేస్తున్నారు. యునెస్కో వెలువరించిన ప్రపంచ విద్య నివేదిక ప్రకారం భారత దేశంలో వయోజన నిరక్షరాస్యులలో మహిళలు 68 శాతం వున్నారు. పంతొమ్మిది ఏళ్లు నిండక ముందే దాంపత్య జీవితంలో అడుగు పెడుతున్నారు. బాలికల సంఖ్య 41 శాతం అని జనగణనలో తేలింది. బాల్య వివాహాలు, పాఠశాలలు చేరువ, అందుబాటులో పూర్తి స్థాయిలో లేకపోవడం, బాలికలకు ప్రత్యేక మరుగుదొడ్ల కొరత, లైంగిక విచక్షణ వంటి సమస్యలు భారతావనిలో బాలిక విద్యకు శాపంగా పరిణ మించింది. పోషకాహార లోపం కారణంగా రక్తహీనతతో బాధపడుతున్న బాలికల సంఖ్య దేశంలో దాదాపు డెబ్బై శాతం అన్న అంచనాలు తీవ్రంగా కలవర పరుస్తున్నాయి. మహిళా కార్మిక శక్తి, వారి ఆదాయం, అక్షరాస్యాత స్థాయి, జననాల విషయం, తదితర అంశాల్లో అధమస్థాయిలో వున్న 20 దేశాల్లో మన దేశం ఒకటి కావడం ఆందోళనకర అంశం. మహిళలు పురుషులకన్నా ఎందులోనూ తక్కువ కాదు. ఆడపిల్లలు ప్రతి రంగంలో, చదువులో మొదలుకుని ఆటల దాకా, రాణిస్తున్నారు. పురుషులతో పోటీ పడుతున్నారు.

బాలికలు ఎదుర్కొంటున్న సమస్యల గురించి తెలియ చేయడమే కాకుండా, ఆ సమస్యలు పరిష్కరించ బడినప్పుడు జరిగే పరిణామాల గురించి కూడా అవగాహన పెంచడానికి ఈ దినోత్సవం ఉపయోగ పడుతున్నది. ఆడపిల్లలకి తప్పనిసరి అవసరమైన భద్రత, సాంకేతిక విజ్ఞానాన్ని సేవల్ని అందుబాటులో వుంచాలి.

బాలికలను విద్యావంతులను చేసి, బాల్య వివాహాలు తగ్గించడంలో, విద్యను అభ్యసించిన బాలికలు అధిక వేతనాలతో ఉద్యోగాలు పొందడంలో మార్గదర్శకంగా నిలవడం ద్వారా మహిళత ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేయడానికి కూడా సహాయ పడు తున్నది. ప్రపంచ వ్యాప్తంగా బాల్య వివాహాల్లో నలభై శాతంకి పైగా భారత్‌లోనే జరుగుతున్నాయన్న చేదు నిజాన్ని యునిసెఫ్ స్పష్టం చేసింది.

సమాజంలో చైతన్యం నింపాలంటే ముందు మహిళ జాగృతం కావాలి. స్త్రీ కళ్లు తెరిస్తే కుటుంబం, దానితో పాటు గ్రామం, రాష్ట్రం, దేశం పురోగతి బాట పడతాయి' అని భారత తొలి ప్రధాని జవహర్‌లాల్ నెహ్రూ గతంలో చేసిన వ్యాఖ్యలు గుర్తుంచు కోవాలి. కౌమారదశలో ఆడపిల్లలు, యువతులు ఎదుర్కొనే వివిధ రకాల హింసను అంతం చేయాలి.

బాలికలు వారి చట్టపరమైన హక్కులు మరియు జీవిత వాస్తవాలను గురించి తెలుసుకోవాలి. వారు మంచి విద్య, పోషణ, ఆరోగ్య సంరక్షణ హక్కులను కలిగి ఉంటారని అవగాహన కల్పించాలి. గృహ హింస చట్టం 2009, చైల్డ్ మ్యారేజ్ యాక్ట్ 2006 నిషేధించడం మరియు కట్న నిషేధ చట్టం 2006 వంటి చట్టాల గురించి వారి సరైన హక్కులు పొందడానికి మరియు జీవితంలో అన్ని సవాళ్లను ఎదురుకొని ముందుకు వెళ్ళాలి.



-ఆర్కె సంగనభట్ల
9440595494



## నియంతలకు పట్టిన గతే

# మోడీకి తప్పదు

**మొదటి పేజీ తరువాయి..**

సావర్కర్‌పై కర్ణాటక మాజీ ముఖ్యమంత్రి, కాంగ్రెస్ సీనియర్ నేత సిద్ధరామయ్య మరోసారి వివాదాస్పద వ్యాఖ్యలు చేశారు. బీజేపీ నాయకత్వంపైనా విమర్శలు గుప్పించారు. దక్షిణ కన్నడ ప్రాంతాన్ని హిందుత్వ లేబొరేటరిగా మార్చాలని బీజేపీ అనుకుంటోంది. వాళ్ల ఏకైక వృత్తి అబద్ధాలు ఆడటం. సావర్కర్‌కు ఎవరు స్ఫూర్తో తెలుసా? హిట్లర్ ఫిలాసఫీ. హిందుత్వను ప్రారంభించింది ఎవరో తెలుసా? సావర్కర్ హిందూ మహాసభ అని మీడియా సమావేశంలో సిద్ధరామయ్య చెప్పారు. బీజేపీ నాయకత్వాన్ని కూడా హిట్లర్‌తోనూ, ఇతర నియంతలతోనూ సిద్దారామయ్య పోల్చారు. ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ, హిట్లర్, ముస్సోలిని మధ్య పోలికలను ఆయన వివరిస్తూ, బీజేపీకి ప్రజలే తగిన గుణపాఠం చెబుతారని అన్నారు. ఆయన ప్రధాని. ఆయనను రానీయండి. మాకు ఎలాంటి ఇబ్బందీ లేదు. కానీ, ఆయన వందసార్లు బీజేపీ అధికారంలోకి వస్తుందని చెబితే మాత్రం, అదెప్పటికీ జరగదని నేను చాలా స్పష్టంగా చెప్పదలచుకున్నాను. ప్రజలు కూడా నమ్మరు. హిట్లర్‌కు ఏమి జరిగింది? కొద్ది రోజులుగా ఆడంబరంగా తిరిగారు. ముస్సోలిని, ఫ్రాంకో విషయంలో ఏమి జరిగింది? మోదీ కూడా ఇలాగే కొద్ది రోజుల ఆడంబరమే అని సిద్ధరామయ్య అన్నారు. ప్రధాన మంత్రి నరేంద్ర మోదీని జర్మన్ నియంత అడాల్ఫ్ హిట్లర్‌తో సిద్ధరామయ్య పోల్చడంపై ముఖ్యమంత్రి బసవరాజ్ బొమ్మై ఆక్షేపణ వ్యక్తం చేశారు. ఇలాంటి దిగజారుడు వ్యాఖ్యలు కర్ణాటక సంస్కృతి కాదని అన్నారు. మోదీ వ్యక్తిత్వం ఏమిటనేది దేశంలోని 130 కోట్ల మంది జనాభాకు తెలుసునని, గుజరాత్ ఎన్నికల్లోనూ ప్రధానిపై ఇలాంటి వ్యాఖ్యలే చేశారని, ఏమాత్రం ఫలితాలు సాధించారో అందరికీ తెలిసిందేనని అన్నారు. వ్యక్తిగత విమర్శలు చేయడం మాజీ ముఖ్యమంత్రి హోదాకు తగదని హితవు పలికారు.

## అంబర్‌పేటలో పర్యటించిన మంత్రి కిషన్ రెడ్డి

**మొదటి పేజీ తరువాయి..**

పాదయాత్రలో స్థానిక అధికారులు అందుబాటులో లేకపోవడంతో ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. స్థానికులు తమ సమస్యలను కిషన్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లారు. అయితే.. ఇదే విషయంపై మాట్లాడుదామంటే సంబంధిత అధికారులెవరూ అందుబాటులో లేకపోవడంతో కిషన్ రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. తాము సమస్యల పరిష్కార కోసం ప్రజల్లో తిరుగుతుంటే మీ అధికారులు ఎక్కడ ఉన్నారంటూ ఉన్నతాధికారులను ఫోన్‌లో కిషన్ రెడ్డి మందలించారు. వెంటనే కరెంటు సమస్యను పరిష్కరించాలంటూ అధికారులను ఆదేశించారు. బస్తీల్లో వాటర్ పైప్ లైన్ కోసం రోడ్డు మధ్యలో తీసిన కాలువలను వెంటనే లెవలింగ్ చేయాలని కోరారు. పైప్ లైన్ కోసం తీసిన కాలువలు గుంతలుగా మారడంతో రోడ్డుపై నడవలేకపోతున్నామని స్థానికులు కిషన్ రెడ్డికి వివరించారు.



## సోషలిస్టు దేశాలు మానవాళి కోసం నిలబడతాయి

**క్యాన్సర్ వ్యాధిపై డాక్టర్ అలైదా గువేరాతో మాట్లాడిన వినోద్ కుమార్**



**హైదరాబాద్ జనవరి 23(ప్రజా మంటలు):** సోషలిస్టు దేశం ' క్యూబా ' నిస్వార్థంగా అల్జీమర్స్ వ్యాధితో పాటు లంగ్ క్యాన్సర్, సర్విక్స్ క్యాన్సర్, ప్రాస్టేడ్ క్యాన్సర్ వంటి మహమ్మారి నుంచి ప్రపంచ మానవాళికి విముక్తి కలిగించేందుకు వ్యాక్సిన్ ను అందించబోతోందని, వ్యాక్సిన్ తయారీ చివరి దశలో ఉందని ప్రపంచ విప్లవయోధులు చే గువేరా కుమార్తె ప్రముఖ పిల్లల డాక్టర్ అలైదా గువేరా తెలిపారు. క్యూబా దేశం నుంచి హైదరాబాద్ పర్యటనకు వచ్చిన సందర్భంగా డాక్టర్ అలైదా గువేరా రాష్ట్ర ప్రణాళిక సంఘం వైస్ చైర్మన్ బోయినపల్లి వినోద్ కుమార్ తో క్యాన్సర్ మహమ్మారి , ప్రమాదకర వ్యాధుల గురించి మాట్లాడారు.సోషలిస్టు దేశాలు ప్రజల కోసం నిలబడతాయని, అందులో భాగంగానే క్యూబా ప్రపంచ మానవాళికి అండగా నిలిచేందుకు క్యాన్సర్ వ్యాక్సిన్ ను అందించబోతోందని, పెట్టుబడిదారీ దేశాలు ప్రజల అవసరాలతో వ్యాపారం చేస్తాయని, కానీ సోషలిస్టు దేశంగా క్యూబా మాత్రం ప్రజల కోసం నిలబడుతోందని వినోద్ కుమార్ పేర్కొన్నారు. క్యాన్సర్ వ్యాధితో పాటు ప్రమాదకర వ్యాధులను సమూలంగా తుడిచి పెట్టేందుకు క్యూబా దేశం కంకణం కట్టుకుందని, ఇది గొప్ప విషయం అని వినోద్ కుమార్ అన్నారు. క్యూబా దేశ జాతీయ నాయకులు ఫిడేల్ కాస్ట్రో చొరవ వల్ల విద్యా పరంగా క్యూబా దేశం ఎంతో పురోగతి సాధించిందని, క్యూబా దేశంలోని డాక్టర్లు ప్రపంచ వ్యాప్తంగా దాదాపు 56 దేశాలలో వైద్య సేవలు అందిస్తున్నారని అలైధా తెలిపారు. అమెరికా దేశం ఆర్థిక పరంగా ఎన్నో రకాల ఆంక్షలు విధించినా మొక్కవోని ధైర్యంతో క్యూబా దేశం ముందుకు సాగుతోందని అలైదా ఆత్మ విశ్వాసాన్ని వ్యక్తం చేశారు

విద్యా, వైద్య రంగాల్లో క్యూబా దేశం గణనీయమైన ప్రగతిని సాధించింది అని అలైథా పేర్కొన్నారు. వైద్య రంగంలో క్యూబా ఇప్పటికే ప్రపంచ మానవాళికి సేవలు అందిస్తోందని అలైదా తెలిపారు. ముఖ్యంగా క్యాన్సర్, ప్రమాదకర వ్యాధుల నుంచి ప్రపంచ మానవాళిని ఆదుకోవడం క్యూబా లక్ష్యం అని అలైదా అన్నారు.

## ఆధార్ ద్వారానే ఉపాధి కూలీల చెల్లింపులు

**మహాదేవపూర్ జనవరి 23(ప్రజా మంటలు):** మహాదేవపూర్ మండల కేంద్రంలో మండల ప్రజా పరిషత్ కార్యాలయం లో ఎంపీపీ బి రాణి భాయ్ అధ్యక్షతన గ్రామపంచాయతీల కార్యదర్శులు మరియు ఫీల్డ్ అసిస్టెంట్లుతో సమావేశం నిర్వహించారు. సమావేశంలో జిల్లా ప్రజా పరిషత్ భూపాలపల్లి ముఖ్య కార్యనిర్వహణ, మండల ప్రత్యేక అధికారి మాట్లాడుతూ గ్రామపంచాయతీ సర్పంచ్ మరియు కార్యదర్శి అన్ని లైన్ డిపార్ట్మెంట్ల పథకాలతో కలయికతో కూడిన సమగ్ర భాగస్వామ్య ప్రక్రియ ద్వారా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల పథకాలు అమలు జరిగే విధంగా ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు. ఉపాధి హామీ పథకం కింద పనిచేసిన వారి కూలీల వేతన చెల్లింపులు ఆధార పద్ధతిలో చెల్లింపులు జరుపబడును కావున ఇంకా ఆధార్ కార్డు వివరములు ఇవ్వని వారి వద్ద నుండి ఆధార్ నెంబర్లు సేకరించి సాఫ్ట్వేర్ లో నమోదు చేయాలని సూచించారు.



ఈ సమావేశంలో మండల పరిషత్ అభివృద్ధి అధికారి ఎం శంకర్ మండల పంచాయతీ అధికారి ప్రసాద్ ఈజీఎస్ ఎంపీవో రమేష్ సమస్త గ్రామపంచాయతీల పంచాయితీ కార్యదర్శులు ఫీల్డ్ అసిస్టెంట్లు తదితరులు పాల్గొన్నారు.

# స్వచ్ఛంద సంస్థలకు బాల వికాస ఆదర్శం

**మొదటి పేజీ తరువాయి..**

ఎర్రబెల్లి దయాకర్‌రావు ప్రశంసించారు. బాల వికాస సమాజ అభివృద్ధి పథకాల నాయకుల జాతీయ స్థాయి మహాసభ కీసరగుట్టలో జరిగింది. కార్యక్రమానికి మంత్రి హాజరై ప్రసంగించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ 40 సంవత్సరాల నుంచి సంస్థతో తనకు అనుబంధం ఉందన్నారు. బాలవికాస సేవల్లో తాను పాల్గొన్నాన్నారు. సంస్థ వ్యవస్థాకురాలు బాల థెరీసా సింగారెడ్డి (బాలక్క) వర్ధన్నపేట, రెడ్డిపాలెంలో పుట్టి కెనడాకు వెళ్లి ఆంద్రే జింగ్రాస్‌ను వివాహమాడి, ఆయన ద్వారా ఇక్కడ స్వచ్ఛంద, సామాజిక సేవా కార్యక్రమాలు చేపడుతున్నారని ప్రశంసించారు. గత 40 ఏళ్లుగా బాల వికాస ద్వారా ఎలాంటి అభివృద్ధి జరిగింది అని సమీక్ష చేసుకోవాలని, 40 ఏళ్ల కింద మహిళలు బయటకు రావాలంటే భయపడేదని, మహిళల్లో చైతన్యం కల్పించి, సంఘాలు పెట్టి ఆర్థిక చేయూత నివ్వడం ద్వారా వారికి ఆత్మ విశ్వాసం పెంచారన్నారు. గ్రామాల్లో బోర్లలో నీళ్లు రాకపోతే బాలవికాస సంస్థ 1500కిపైగా వాటర్ ఎలాంట్‌లు ఏర్పాటు చేసిందన్నారు. బాల వికాస సేవలు ఆదర్శనీయమని, స్వచ్ఛంద కార్యక్రమాలు నిర్వహించడంలో సంస్థ నెంబర్ వన్ అని అన్నారు. మనకు శిక్షణ ఇచ్చి, నాయకత్వ లక్షణాలు పెంచి, సమాజానికి ఉపయోగపడే విధంగా తయారు చేశారన్నారు. మన ఊరు మన బడి ద్వారా సీఎం కేసీఆర్ పాఠశాలలను బాగు చేస్తున్నారన్నారు. గంగదేవిపల్లిని ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దింది బాల వికాస సంస్థేనని, దేశంలో గొప్ప గ్రామంగా నిలిచిందన్నారు. సీఎం కేసీఆర్ నాయకత్వంలో అన్ని గ్రామాలను గంగదేవిపల్లెలా తయారు చేస్తున్నామన్నారు. గ్రామాల్లో తడి, పొడి చెత్త వేరు చేసి ఆదాయం తీసుకొస్తున్నామని, వైకుంఠధామాలు నిర్మించామని, దేశంలో 20 ఉత్తమ గ్రామాలు ఎంపిక చేసి అవార్డులు ఇస్తే 19 తెలంగాణకు వచ్చాయని గుర్తు చేశారు. కార్యక్రమంలో రాష్ట్ర విద్యా, సంక్షేమ మౌలిక వసతుల అభివృద్ధి సంస్థ చైర్మన్ రావుల శ్రీధర్ రెడ్డి, సర్పంచ్ లక్ష్మి, సంస్థ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ శౌరెడ్డి సింగారెడ్డి, ఇతర ప్రతినిధులు, నాయకులు పాల్గొన్నారు.





## సమన్వయ లోపమే

# బిజెపికి శాపమా?

**(మొదటి పేజీ తరువాయి)**

భావిస్తున్నారు. పాత నాయకులను,పార్టీలో కొత్తగా చేరిన నాయకులను సమన్వయం చేయడానికి సరియైన యంత్రాంగం లేకపోవడం ప్రధాన కారణంగా పలువురు సీనియర్లు భావిస్తున్నారు.

ఇది ఇలా ఉండగా జాతీయ నాయకత్వం మార్గదర్శనం చేస్తూ బూత్ స్థాయి నుండి ఇన్చార్జిల నియామకాలపై దృష్టి నిలిపి, వర్చువల్ విధానంలో వారితో ప్రత్యేకంగా సమావేశాలు నిర్వహించినప్పటికీ, కొన్ని నియోజకవర్గాల బూత్ ఇన్చార్జులు సమావేశానికి దుమ్మా కొట్టడం గమనిస్తే, ఇన్చార్జిల నియామకం నామమాత్రంగా, జరిపి చేతులు దులుపుకున్నట్లు పాఎర్టీలోని కొంత మంది నాయకులే భావిస్తున్నారు. ఇది ఇలా ఉండగా, గత అసెంబ్లీ ఎన్నికల్లో బిజెపి పార్టీ పక్షాన బరిలో నిల్చోని, ఓడిపోయి నాయకులు కూడా ఆయా నియోజావర్గాలలో పార్టీ బలోపేతానికి, కనీస కృషి చేయకుండా, నిర్లిప్తంగా ఉండిపోవడం కూడా పార్టీ అధినాయకత్వాన్ని ఆలోచింపజెస్తుందని తెలుస్తుంది. ఇలాంటి నాయకుల తీరు పట్ల అప్రమత్తంగా ఉంటూ, కొత్త వారిని ఆయా నియోజకవర్గాలలో వెతుకుతున్నట్లు తెలుస్తుంది.

కేంద్ర ప్రభుత్వం నామినేటెడ్ పోస్టులను తెచ్చుకుని తమ పబ్బం గడుపుకుంటున్నకొంత మంది సీనియర్ నాయకులు, పెట్టుబడిదారులు, పార్టీని క్షేత్ర స్థాయిలో ఏమాత్రం పట్టించుకొకుండా, తమ వారసుల భవిష్యత్ ను గురించే తాపత్రయపడడం కూడా కొంత ఇబ్బందిగా మారిందని, వారి తీరు పార్టీకి నష్టం కానుందనే విషయాన్ని అధిష్టానం దృష్టికి చేరిందని విశ్లేషకులు భావిస్తున్నారు. మరో వైపు పలువురు సీనియర్లు ఎన్నో ఏళ్లుగా పార్టీలో ఉండి అవకాశాల కోసం ఎదురుచూస్తూ పార్టీని నమ్ముకుని పార్టీ అభివృద్ధికి కృషి చేసి ఓడి పోయినప్పటికీ, పార్టీపై ఉన్న అభిమానంతో వ్యయ ప్రయాసాల కోర్చి పార్టీలో కొనసాగినప్పటికీ, రాబోయే అసెంబ్లీ ఎన్నికలకు సీటు ఎవరికి ఇస్తారు అన్న మీమాంసతో పలువురు సీనియర్లు స్తబ్దుగా ఉండిపోతున్నారు. ఒక వేళ పార్టీ కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొని, ముందుకు వెళ్దాం అనుకుంటే ఇప్పటికే ఆర్థిక భారంతో ఉన్న సీనియర్లు ఏమి చేయాలో తోచక, తమలో తామే మదన పడుతున్నారు.

ఇది ఏ ఒక్క జిల్లాకు, నియోజక వర్గానికో పరిమితం కాకుండా ఈ పరిస్థితి దాదాపు అన్ని జిల్లాల్లో ఉందని భావిస్తున్నారు. ఇకపోతే బిజెపిలో సైతం గ్రూపు రాజకీయాలు కొనసాగుతూ లోలోపలే ఒకరిపై ఒకరు కత్తులు నూరుకుంటున్నారు. కేంద్ర ,రాష్ట్ర అధిష్టానం బూతు స్థాయి ఇన్చార్జిల నియామకాలకు మాత్రమే పరిమితం కాకుండా నాయకుల మధ్య, కార్యకర్తల మధ్య సమన్వయాన్ని సాధించడానికి కృషి చేయాలని పార్టీ సీనియర్ నాయకులు అనుకుంటున్నారు. గతంలో పెద్ద పెద్ద పదవులు అలంకరించిన నాయకులు తమ వారసులకు అవకాశం ఇస్తే తప్ప తాము పార్టీకి అండగా ఉండలేమనే తీరులో వ్యవహరించడం, అవకాశం ఉంటే ఇతర పార్టీల టిక్కట్టు పై కూడా పోటీ చేయాలని ఆలోచించేవారు కూడా పార్టీ పెద్దకు తల నొప్పిగా మారారు. వారిని పార్టీలో ఉండమనలేక, పొమ్మనలేక అధిష్టానం తలలు పట్టుకోంతుందని అభిజ్ఞవర్గాల సమాచారం.

### పోటాపోటీ కార్యక్రమాలతో ఎవరికి వారే యమునా తీరే

పలు జిల్లాల్లో టిక్కట్లు ఆశిస్తున్న ఆశావహులు, ఇప్పటి నుండే ఎవరికి వారే, యమునా తీరే అన్నచందంగా, రాష్ట్ర ప్రభుత్వ పనితీరును ఎండగట్టడానికి విడివిడిగా కార్యక్రమాలు చేపట్టడంతో పార్టీలోని కార్యకర్తలకు ఏం చేయాలో పాలు పోవడం లేదు. దశాబ్దాల పాటు ఏమి ఆశించకుండా పార్టీకి పని చేస్తున్న వారిని కాదని గెలుపు గుర్రాల పేర పార్టీ సిద్దాంతాలను విమర్శించేవారిని, గతంలోపార్టీ కార్యకర్తలను, నాయకులని క్షేత్ర స్థాయిలో ఇబ్బందులకు గురిచేసిన వారికి పార్టీలో పెద్దపీట వేదం కూడా క్షేత్ర స్థాయిలో కొంత ఇబ్బందికర పరిస్థితులకు కారణం అవుతుందని కింది స్థాయి నాయకులు భావిస్తున్నారు.

పార్టీలో చేరిన కొత్తవారికి సరైన దిశా నిర్దేశం చేయకపోవడంతో, కొత్త నాయకులు ఎవరితో సంబంధం లేకుండా, వారి వారి అనుచర గణాలతో, వివిధ కార్యక్రమాలు చేపడుతూ దూసుకెళ్తున్నప్పటికీ, సీనియర్ నాయకులను, పాత కార్యకర్తలను కలుపుకొని పోకపోవడంతో ఎవరికి వారే యమునా తీరే అన్న చందంగా మారింది. అధికారంలోకి వచ్చే మాట దేవుడు ఎరుగు, ఇప్పుడిప్పుడే గ్రామస్థాయిలో నుండి యువ కార్యకర్తలు పార్టీలోకి చేరే వారికి ఈ పరిస్థితులు సందిగ్ధవస్థకు లోను చేస్తున్నాయి.


### పార్టీలో చేరే కొత్త వారి భవిష్యత్తుకు భరోసా ఎవరు?

ఒకవేళ బిజెపిలో చేరినట్లయితే భవిష్యత్తులో తమకు భరోసా ఇచ్చే నాయకులు లేకపోవడంతో, కొత్తగా చేరే వారు సైతం సందిగ్ధంలో పడి, కేవలం బండి పాదయాత్రలో ఫ్లెక్సీ ల పై ఫోటోలు ముద్రించుకొని తమ ప్రచారం పెంచుకున్న వారు సైతం, ప్రస్తుతం పార్టీ మునగడ కోసం ముందుకు వస్తున్న జాడలు కనిపించడం లేదు. పార్టీలో రాష్ట్ర స్థాయిలో ఉన్న బహు నాయకత్వం, వారిలోని అనైక్యత స్పష్టంగా బయటపడుతుందని, వారిలో రేపటి నాయకత్వానికై జరుగుతున్నా పోరాటమే పార్టీకి పెద్ద సమస్య గా మారిందని పార్టీ బాగు కోరే అంతర్గత వర్గాలే భావిస్తున్నాయి. ఉన్న ముగ్గురు ఎమ్మెల్యేలలో ఒకరిని బహిష్కరించగా, మిగిలిన ఇద్దరు, రెండు వర్గాలుగా తమ భావితను ఎలా మరల్చుకోవాలని కృషి చేస్తున్నారు. కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి, ఈటెల రాజేందర్, బండి సంజయ్ వర్గాలుగా పార్టీలో కొంత మండి చలామణి అవుతుండగా, దుబ్బాక ఎమ్మెల్యే రఘునందన్ రావు తనకు మాత్రం ఒక వర్గం ఎందుకు ఉండకూడదని, తన ప్రయత్నం తాను చేస్తున్నట్లుగా ప్రచారం జరుగుతుంది.

ఇంత మందిలో ఆర్ ఎస్ ఎస్, జనసంఘ్, విశ్వహిందూ పరిషత్, విద్యార్థి, రైతు సంఘాలలో ఎన్నోఏళ్లు కృషి చేసి, పార్టీని ఈ స్థితికి తెచ్చిన ఆ భావజాలాన్ని ఇన్నాలు ప్రజలలో నిలిపిన,ఆ మేధో కూలీల పరిస్థితి ఏమిటా అని వారిలో వారే మాధాన పడుతున్నారు. ఏమైనా బిజెపి అధికారంలోకి రావడానికిగాను, నిజంగా శతవిధాల ప్రయాత్నించే ముందు, పార్టీలో నాయకత్వా సంస్యను పరిష్కరించాల్సిన బాధ్యత అధిష్టానం పైనే ఉందనే విషయం స్పష్టం. ఇప్పటికైనా అధినాయకత్వం ప్రస్తుత పరిస్థితులను ఆత్మవలోకనం చేసుకొని సరైన దిశా నిర్దేశం చేస్తే తప్ప, బిజెపి అధికారంలోకి రావడం అన్నమాట అటు ఉంచితే కనీసం ప్రతిపక్ష హోదానైనా దక్కించుకోవడం మాట కూడా ప్రశ్నార్థకామేనని పార్టీ సీనియర్ నాయకులే బాహాటంగా చర్చించుకుంటున్నారు.

## చిరుతల రామాయణ ప్రదర్శనకు హాజరైన ఎమ్మెల్యే

**మహాదేవపూర్ జనవరి 23(ప్రజా మంటలు):** జయ శంకర్ భూపాలపల్లి జిల్లా మహాదేవపూర్ మండలం లోని అన్నారం గ్రామంలో నిర్వహిస్తున్న చిరుతల వీక్షించి కళాకారులను అభినందించారు. కార్యక్రమంలో అన్నారం సర్పంచ్ వేమునూరు రమాదేవి ఉప సర్పంచ్ దునే సమ్మయ్య కాటారం



రామాయణం ప్రదర్శనకు మంథని ఎమ్మెల్యే శ్రీధర్ బాబు హాజరై రాములవారికి తలంబ్రాలను పట్టు వస్త్రాలను సమర్పించారు.

కళాకారులు ప్రదర్శించిన రామాయణ నాటకాన్ని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు వేమునూరు ప్రభాకర్ రెడ్డి, ఎంపీటీసీ మంచి నీళ్ల దుర్గయ్య, గ్రామ ప్రజలు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## పేద విద్యార్థి దత్తత

**ధర్మపురి జనవరి 23(ప్రజా మంటలు):** నిజామాబాద్ కు చెందిన నిరుపేద విద్యార్థి ఉత్తునుర్ రోహిత్‌కు హైద్రాబాద్ లోని గోకరాజు రంగరాజు కాలేజీలో బీటెక్ సేటు రాగా, చదువుకు సంబంధించిన ఖర్చులు భరించే స్థితిలో ఆ కుటుంబం లేకపోవడంతో ఆ విద్యార్థిని ధర్మపురికి చెందిన విద్యార్తల దత్తత ప్రోగ్రామ్ సంస్థ ద్వారా దాతల



సహకారంతో దత్తత తీసుకొని చదువుకు తగిన ఆర్థిక సహాయం చేస్తున్నారు. దానిలో భాగంగా విద్యార్థి మొదటి సంవత్సరం ఖర్చులు అమెరికాలో ఉంటున్న ధర్మపురికి చెందిన శ్రీ పణతుల శ్రీధర్ రూ. 70 వేల ఆర్థిక సహాయం అందించారు. వీరికి సంస్థ కన్వీనర్ గొల్లపల్లి గణేశ్ కృతజ్ఞతలు తెలిపారు.

## ఫర్టిలైజర్ డీలర్లకు అవగాహన కార్యక్రమము

**ధర్మపురి జనవరి 23(ప్రజా మంటలు):** డివిజనల్ లెవెల్ రిటైల్ మరియు హోల్సేల్ ఫర్టిలైజర్ డీలర్లకు ఆన్లైన్ ఫర్టిలైజర్ లైసెన్సీ సిస్టం మీద, ధర్మపురి డివిజన్ సహాయ వ్యవసాయ సంచాలకులు సిహెచ్ రామచందర్‌గారి సమక్షంలో అవగాహన కార్యక్రమము నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఫర్టిలైజర్ లైసెన్స్ పొందిన వారు మరియు కొత్తగా ఫర్టిలైజర్ లైసెన్స్ పొందాలనుకునేవారు, తమ లైసెన్సులో మార్పులకు చేర్పులకు అన్నిటికీ కూడా ఈ కొత్త విధానాన్ని అవలంబించవలెనని తెలిపారు. కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి ధర్మపురి కె చంద్ర దీపక్, వెలగటూరు, బుగ్గారం, పెగడపల్లి, గొల్లపల్లి రిటైల్ డీలర్లు పాల్గొన్నారు.

## ఘనంగా వాసవిమాత ఆత్మార్పణం దిన వేడుకలు

**మెట్‌పల్లి, జనవరి 23 (ప్రజా మంటలు):** పట్టణంలోని శ్రీ కన్యక పరమేశ్వరి దేవాలయంలో వాసవిమాత ఆత్మార్పణ దినోత్సవాన్ని ఆర్యవైశ్య సంఘ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఇందులో భాగంగా పురోహితులు భాస్కర్‌శర్మ, బాలకృష్ణ శర్మ,కృష్ణ ప్రసాద్ శర్మలు పుణ్యా హవాచనం, రుత్విగ్వరణం పంచగవ్య ప్రాశనం, స్థాపితదేవతార్చన, అభిషేకం, కుంకు మార్చన, చండీహోమం, పూర్ణాహుతి,మంగళహారతి, మంత్రపుష్పము, బుత్విక్ సన్మానం, తీర్థ ప్రసాద వితరణ కార్యక్రమాలు చేపట్టారు. కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘ అధ్యక్షులు కోట సుమన్, కార్యదర్శి ముక్క పవన్, కోశాధికారి ర్యాగెల శ్రీనివాస్, వాసవి దేవాలయ అధ్యక్షులు వెలగందుల తిరుపతి, చిలమంతుల శివ, బండారి మారుతి, అధిక సంఖ్యలో మహిళలు, భక్తులు పాల్గొన్నారు.



# జగిత్యాల భారస రాజకీయ భవిష్యత్‌ను మార్చనున్న మున్సిపల్ ఛైర్మన్ పదవి

**ఎమ్మెల్సీ కవిత, మంత్రి కేటీఆర్ కోర్టులో బంతి**

**అసంతృప్తులతో తల్లడిల్లుతున్న జగిత్యాల అధికార పార్టీ**

**అధినాయకత్వాన్ని ప్రశ్నించే దిశలో మూతా రాజకీయాలు**

**విందు, క్యాంప్ రాజకీయాలకు తెరలేపిన కౌన్సిలర్లు**

**ఎమ్మెల్యే అధిపత్యానికి సవాలుగా మారిన ఛైర్మన్ పదవి**

**జగిత్యాల జవారి 23 (ప్రజా మంటలు బ్యూరో) :** జగిత్యాల మున్సిపల్ ఛైర్మన్ పదవికై మూతా రాజకీయాల తెర లేపిన కౌన్సిలర్లు, విందు రాజకేయాలను క్యాంప్ ల దిశగా తీసుకెళుతున్నారు. ప్రస్తుతమ్ ఉన్న మున్సిపల్ ఛైర్మన్ బోగ శ్రావణి ని గత కొంత కాలంగా వ్యతిరేకిస్తున్న కొంతమంది కౌన్సిలర్లు, ఇతర పార్టీ నాయకుల అండతో, అవిశ్వాసం పెట్టి తొలగించాలని మొదై అడుగు వేశారు. పార్టీ గుర్తుపై గెలిచిన 30 మంది కౌన్సిలర్లు, తిరుగుబాటు అభ్యర్థులుగా గెలిచిన మరో 6 మండి, మరో ఇద్దరు స్వతంత్ర అభ్యర్థులతో కలిసి, మూడేళ్ళ క్రితం అధికార పార్టీ మున్సిపల్ ఛైర్మన్ పదవిని దక్కించుజ్కొంది. మరో వారంలో మూడేళ్ళ పదవి కాలం పూర్తవుతుందనగా ,వైస్-ఛైర్మన్ తో కలిసి, 26 మంది కౌన్సిలర్లు సంతాకాలు చేసిన అవిశ్వాస ప్రతిపాదనను ఎమ్మెల్యే సంజయ్ కుమార్ కు అందించారు. ఆ వెంటనే విందు రాజకీయాలను ప్రారంభించారు. అన్నిటికి మూలం నిధుల మంజూరు, అభివృద్ధి పనుల పేర వచ్చే బిల్లుల చెల్లింపులు, పంపకాల విషయం లోనే ఛైర్మన్ కు, కౌన్సిలర్లకు మధ్య విభేధాలు పొడచూపినట్లు ప్రచారం జరుగుతుంది.

మూడేళ్ళ క్రితం బీసీ మహిళకు కేటాయించిన జగిత్యాల మునిసిపల్ ఛైర్మన్ పదవికొరకు నలుగురు అభ్యర్థులు పోటీపడ్డారు. ఏనులో ఇద్దరు పద్మశాలీలు కాగా, మరో ఇద్దరు మున్నూరు కాపు వర్గానికి చెందిన వారు. అందరితో పోటీ పడి, బోగ శ్రావణి పదవి దక్కించుకొన్నారు. అప్పటి నుండే కొంత మంది నాయకులు, కౌన్సిలర్లు ఈమె అభ్యర్థిత్వం పట్ల అసంతృప్తితో ఉన్నారు. గత సంవత్సర కాలంగా, శ్రావణిని పదవినీ నుండి దింపేయాలని, అవిశ్వాసం పెట్టాల్సిన గడువు ఎప్పుడు మూడేళ్ల పూర్తవుతుందా అని ఎదిరుచూస్తూ, ఆమెకు వ్యతిరేకంగా ప్రచారం చేస్తున్నారు. ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం స్థానిక సంస్థలలో అవిశ్వాసం పెట్టడానికి 4 యేళ్ళ గడువును విధిస్తూ, అసెంబ్లీలో చట్టం చేసినా, అది ఇంకా గవర్నర్ వద్దనే, ఆమోదం కొరకు ఎదిరి చూస్తుంది. ఈ నేపథ్యంలో ఎమ్మెల్యే సంజయ్ కుమార్ ఆదివారం హైదారాబాద్ వెళ్ళడంతో, ఆయన అధిష్టానంతో ఈ విషయం చర్చిస్తాడని, ముఖ్యంగా ఎమ్మెల్సీ కవిత, మంత్రి కేటీఆర్ లను కలుస్తాడనే ప్రచారం జరుగుతుంది.

**రాజకీయ నేపథ్యం నుండి వచ్చిన ఛైర్మన్**

బోగ శ్రావణి మామ బోగ వెంకటేశ్వర్లు, అతని తండ్రి బోగ దేవరాజం కూడా, గతంలో కౌన్సిలర్లుగా పనిచేశారు. బోగ వెంకటేశ్వర్లు గత ఎన్నికల కాలంలో జగిత్యాల ఎమ్మెల్యే టిక్కట్టుకు కూడా ప్రయత్నం చేశాడు. అయినా స్థానిక పరిస్థితులలో డా. సంజయ్ కుమార్ కే పార్టీ టిక్కట్టు ఇచ్చింది. పద్మశాలి జిల్లా సంఘంలో పలుకుబడి గల వెంకటేశ్వర్లును సంతృప్తి పరచడానికి ఆయన కొడలికి ఛైర్మన్ పదవి కట్టబెట్టినట్లు అప్పట్లో ప్రచారం జరిగింది. దీనివెనుక ధన రాజకీయాల ప్రభావం కూడా నడిచిందనే ప్రచారం జరిగింది. ఏమైనా, ఛైర్మన్ పదవిని ఆశించిన ఇతరులను కాదని బోగ శ్రావణిని ఛైర్మన్ గా ఎన్నుకొన్నా, కౌన్సిల్ లో మొదటి నుండి ఒక అసంతృప్త వర్గం అన్యమనస్కంగానే పని చేస్తుంది. ఎమ్మెల్యే సంజయ్ కుమార్ రెండు వర్గాల మధ్య సయోధ్య కుదురుస్తూ, మూడేళ్లు గడిపాడు. ముఖ్యంగా, కోవిడ్ కాలంలో కౌన్సిల్ సమావేశాలు, తీర్మాను లేకుండా జరిగిన పనుల ఖర్చు విషయంలో కన్సిలర్ల మధ్య తేడాలు వచ్చినట్లు



చెప్పుకొంటున్నారు. అలాగే కొంత మంది కౌన్సిలర్ల వార్డులలో, ముఖ్యంగా ఈమెను పరోఖంగా వ్యతిరేకించిన వారి పట్ల, అభివృద్ధి పనుల కేటాయింపు, బిల్లుల చెల్లింపుల విషయంలో ఇబ్బందులపాలు చేసిన అధికారులకు, ఛైర్మన్ శ్రావణి మద్దతు పలికినట్లు ఆరోపణలు వినబడుతున్నాయి. కౌన్సిలర్లకు, ఛైర్మన్ కు, ఎమ్మెల్యేకు మధ్య ఈ మూడేళ్ళ కాలంలో ఎనిమిది మంది కమీషనర్లు మారడం కూడా చర్చనీయాంశం అయింది. కౌన్సిల్ సమావేశాల్లో ఇప్పుడు ఏదో ఒక అంశం పై చర్చ, వివాదం జరగడం ఆనవాయిటుయిగా మారినా, కౌన్సిలర్ల కు, ఛైర్మన్ కు మధ్య ఎప్పుడు సంధి కుదిర్చే ప్రయత్నాలు జరగలేదు. అది కాకుండా, ఛైర్మన్, వైస్-ఛైర్మన్ వర్గాలుగా కౌన్సిలర్లు విడిపోయారని ప్రచారం బహిరంగంగానే జరిగినా, వీరి మధ్య కూడా సయోధ్య సమావేశాలు జరిగినట్లు లేదు.

గత వారమే జగిత్యాల మాస్టర్ ప్లాన్ ప్రతిపాదనను రద్దు చేస్తూ మున్సిపల్ తీర్మానం చేసింది. మాస్టర్ ప్లాన్ ప్రతిపాదన కొరకు గత సం.మార్చ్ లో జరిగిన సమావేశంలో ఎలాంటి చర్చ లేకుండానే ప్రతిపాదనలు ఆమోదిచారు. అలాగే చుట్టుప్రక్కల గల గ్రామాలలో కూడా, ఆయా సర్పంచ్ లు అధికార పార్టీ వారే అయినా, ఎలాంటి అవగాహన లేకుండా గ్రామ సభ తీర్మానాలు చేసి ఇవ్వడం, డిల్లీ కి చెందిన కన్సెల్టెన్సీ రూపొందించిన మాస్టర్ ప్లాన్ అధికార పార్టీలో ముసలం పుట్టించింది. ఎమ్మెల్యే ఎలాగో ఒలా, మున్సిపల్ లో తీర్మానం చేయించి, మాస్టర్ ప్లాన్ రద్దు చేయాలంటూ, ప్రభుత్వానికి నివేదిక పంపారు.

**ఎమ్మెల్సీ రమణ పద్మశాలి వర్గానికి ప్రతినిధిగా పార్టీకి అండ ?**

మాస్టర్ ప్లాన్ రద్దు చేయాలనే చుట్టుప్రక్కల గ్రామాల ప్రజలు, రైతులు, నాయకులు చేసిన ఆందోళనలు పూర్తైయన 24 గంటలలోనే, మునిసిపల్ ఛైర్మన్ పదవీచ్యుతికై, కౌన్సిలర్లు ఎమ్మెల్యే ఇంటికి వెళ్ళడం, ఎమ్మెల్యే సంజయ్ కుమార్ కు పెద్ద తలనొప్పిగా తయారైంది. పట్టణంలో బలమైన వర్గంగా ఉన్న పద్మశాలి వర్గానికి చెందిన ఛైర్మన్ ను, ఎన్నికలకు కొన్ని నెలల ముందు తొలగించడం వల్ల ఎలాంటి పరిస్థితులు తల్లేత్తుతాయోనని పార్టీలోని ఒక వర్గం భావిస్తుండగా, పట్టణంలోని మరో బలమైన బీసీ వర్గం అయిన మున్నూరు కాపులకు ఈ పదవి కట్టబెట్టి,ఏదైనా జరిగే నష్టాన్ని పూడ్చుకోవచ్చని అసంతృప్త వర్గం భావిస్తుంది. లేదా అదే పదమశాలి వర్గానికి ఇవ్వడం మరో ఉపాయంగా భావిస్తున్నారు. ఈ మధ్యనే జగిత్యాలకు చెందిన పద్మశాలి కులానికి చెందిన ఎల్.రమణ కు ఎమ్మెల్సీ పదవి ఇచ్చారు కావున, ఇప్పుడు మరో వర్గానికి ఈ పదవి ఇవ్వడం వల్ల, ప్రస్తుత ఛైర్మన్ బోగ శ్రావణిని తప్పించడం వల్ల పార్టీకి పద్మశాలి వర్గం దూరం కారని మరో వర్గం వాదిస్తుంది.

వార్డులలో అభివృద్ధి పనుల బిల్లుల విషయంలో, కొంత మంది కౌన్సిలర్లకు తగిన ప్రాధాన్యత ఇవ్వక పోవడంతోనే ఈ పరిస్తితి ఏర్పడిందనే వాదనలు ఉన్నాయి. అలాగే అవిశ్వాసం పెట్టాలని ఎమ్మెల్యేను కలిసి నాలుగు రోజులు అవుతున్నా, ఛైర్మన్ కానీ, ఆమె తరపున ఎవరు కూడా, ఇంత వరకు ఏ అసంతృప్త కౌన్సిలర్ ను కూడా, కనీసం ఫోన్ లో కూడా సంప్రదించలేదని, ఇది మరింతగా కొంత మంది కౌన్సిలర్లను రెచ్చగొట్టినట్లే అని ప్రచారం చేస్తున్నారు. జిల్లా పరిషత్ పదవి మున్నూరు కాపు వర్గానికి ఇచ్చారు కాబట్టి, ఈ సారి మరో బీసీ వర్గానికి ఛైర్మన్ పదవి ఇవ్వాలనే డిమాండ్ కూడా ఉంది. ఎంత మంది ఎన్ని వాదనలు వినిపించినా, ఎన్నికల ముందు ప్రతిపక్షాల చేతికి మోరో బలమైన అస్త్రం ఇవ్వడానికి అధిష్టానం సిద్దమౌతుందా, లేక టీ కప్పులో తుఫానులా ఈ అసంతృప్తులను సంతృప్తిఓ పరుస్తారో కాలమే చెప్పాలి.

## కేపీపీఎస్ 2023

## డైరీ ఆవిష్కరణ డిసిపి సీతారాం

**జనగామ జనవరి 23 (ప్రజామంటలు):** జనగామ జిల్లా కేంద్రంలో కులవివక్ష వ్యతిరేక పోరాట సంఘం కెవిపిఎస్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు తుటి దేవదానం, బొట్ల శేఖర్ జరిగిన కార్యక్రమంలో జనగామ డిసిపి సీతారాం హాజరై 2023



నూతన డైరీని ఆవిష్కరించారు. ఈసందర్భంగా సీతారాం మాట్లాడుతూ కేవీపీస్ డైరీలో మహనీయుల జీవిత చరిత్రలు మహాత్మ జ్యోతిరావు పూలే సావిత్రిబాయి పూలే డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ చరిత్రలు క్లుప్తంగా పొందుపరిచి ఉన్నాయని అన్నారు. అలాగే ప్రజలకు అర్థమయ్యే విధంగా జీవోలు సమాచార హక్కు చట్టం సెక్షన్లు ఫోక్సో చట్టాలు ఉన్నాయని అన్నారు. ప్రతి ఒక్క యువతి యువకులు రాజ్యాంగం చట్టాలు అన్ని అవగాహన కలిగి ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కెవిపిఎస్ జిల్లా నాయకులు గద్దం యాదగిరి, మబ్బు ఉప్పలయ్య, మారపాక రమేష్, కలకోట ప్రభాకర్, మేడ శోభ, బొట్ల శ్రవణ్ కుమార్, వంగపల్లి వినోద్ కుమార్, ఎండి హతియా బేగం, బాణాల వెంకన్న, కాకర్ల బాబు, దండేపల్లి సోమన్న, బండ శ్రీనివాస్, శ్రీనివాస్, బండ నాగరాజు, జిల్లా పెళ్లి పవిత్ర, జిల్లా పసుల శోభ, పల్లె రమ, ఎం.డి. హతియా బేగం, నాలుక పల్లి రాముటం, రాజశేఖర్, చాగంటి అనిల్, కోరుకుప్పల యాకన్న, కర్రె నరేష్, చాగంటి వెంకటేష్ పాల్గొన్నారు.

## కళ్యాణ లక్ష్మి, షాది ముబారక్,

## సిఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే

**ఎల్కతుర్తి జనవరి 23 (ప్రజామంటలు):** ఎల్కతుర్తి మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో లబ్ధిదారులకు కళ్యాణ లక్ష్మి, షాది ముబారక్ సిఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను పంపిణీ చేసిన హుస్నాబాద్ శాసనసభ్యులు వొడితల సతీష్ కుమార్ ముఖ్యఅతిథిగా హాజరైన హనుమకొండ జిల్లా పరిషత్ ఛైర్మన్ డాక్టర్ మారేపల్లి సుధీర్ కుమార్ ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.... పేదింటి ఆడబిడ్డలకు గొప్పవరం కల్యాణ లక్ష్మి షాదీ ముబారక్ పథకాలు గౌరవ ముఖ్యమంత్రి పేదల పక్షపాతి అని అన్నారు కళ్యాణ లక్ష్మి 23 చెక్కులు 23.02.668 రూపాయలు సీఎం రిలీఫ్ ఫండ్, 25 చెక్కులు 8.54.500 ల రూపాయలు లబ్ధిదారులకు పంపిణీ చేశారు. ఎంపీపీ



మేకల స్వప్న అధ్యక్షతలో నిర్వహించగా ఈ కార్యక్రమం లో వైస్ ఎంపీపీ తంగెడ నగేష్ సింగిల్ విండో చైర్మన్ శ్రీపతి రవీందర్ గౌడ్ బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు గోడిశాల సమ్మయ్య గౌడ్ సర్పంచుల ఫోరం మండల అధ్యక్షులు బూరుగుల రామారావు ఎంపిటిసిల ఫోరం మండల అధ్యక్షులు కడారి రాజు రైతుబంధు సమితి మండల అధ్యక్షులు పోరెడ్డి రవీందర్ రెడ్డి రైల్వే బోర్డు సభ్యులు యేల్తూరి స్వామి, స్థానిక సర్పంచ్ నిరంజన్ రెడ్డి, మార్కెట్ కమిటీ డైరెక్టర్ తంగెడ మహేందర్, బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు గోళ్లే మహేందర్, సోషల్ మీడియా ఎల్కతుర్తి మండల అధ్యక్షులు గుండేటి సతీష్ వివిధ గ్రామాల సర్పంచులు ఎంపీటీసీలు ఎంపీడీవో తూర్పాటి సునీత, ఎమ్మార్వో రవీందర్ రెడ్డి, వివిధ సంఘాల అధ్యక్షులు ప్రజా ప్రతినిధులు మాజీ ప్రజా ప్రతినిధులు బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు గుండ ప్రతాప్ రెడ్డి కంరోర్దీన్ రాజేశ్వరరావు వీరస్వామి వేముల శ్రీనివాస్, సాతూరి చంద్రమౌళి, సమ్మయ్య శివాజీ, నాగేశ్వర్, కొమురయ్య, దేవేందర్ రావు, వెంకటేష్ యాదవ్, అల్లకొండ రాజు, యూత్ నాయకులు రాజ్ కుమార్ సుర సాంబరాజు ప్రవీణ్ లబ్ధిదారులు అధికారులు తదితరులు పాల్గొన్నారు.

### రోల్లవాగు ప్రాజెక్ట్ నిర్మాణ జాప్యానికి కారణమైన అధికారులపై

## చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి డిమాండ్

**రైతుల సంతకాల సేకరణ**


**సీఎంకు లేఖ పంపనున్నట్లు ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి వెల్లడి**

**ఈ నెల 29 న నీళ్లు విడుదల చేయకపోతే 30న సీఈ కార్యాలయం ముట్టడిస్తాము**

**బీర్పూర్ జనవరి 23 (ప్రజామంటలు):** రోల్లవాగు ప్రాజెక్ట్ జాప్యాన్ని నిరసిస్తూ..నీళ్లు విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ బీర్పూర్ లో రైతుల మహాధర్నా. రైతుల మహా ధర్నాకు పట్టభద్రుల ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి సంఘీభావం. బీర్పూర్ మండల కేంద్రములో కాంగ్రెస్ అధ్వర్యంలో సోమవారం రోల్లావాగు నిర్మాణంలో జాప్యాన్ని నిరసిస్తూ, రైతులతో కలిసి మహా ధర్నా చేపట్టారు. బీర్పుర్, నర్సింహులపల్లె, రేకులపల్లే, చేర్లపల్లే, మంగెల, కొల్వాయి, తాళ్ళధర్మారం, తుంగూరు గ్రామాల నుండి వందలాది మంది రైతులు బీర్పూర్ మండల కేంద్రంలో నిర్వహించిన ధర్నాకు తరలి వచ్చి, ప్లకార్డులు పట్టుకొని రోడ్డుపై బైఠాయించారు. అరగుండాల ప్రాజెక్ట్ పనులు వెంటనే ప్రారంభించాలి..లిఫ్ట్ ఇరిగేషన్ పునరుద్ధరించాలి. రోల్లవాగు పనులు పూర్తి చేయాలన్నారు. రోల్లవాగు ప్రాజెక్ట్ పనులు పూర్తి చేయాలి. అరగుండాల ప్రాజెక్ట్ పనులు ప్రారంభించాలి..లిఫ్ట్ ఇరిగేషన్ పునరుద్ధరించాలి. ఏసీడీ ఛార్జీలు ఉపసంహరించుకోవాలి. జై జవాన్.. జై కిసాన్.. రైతుల ఐక్యత వర్థిల్లాలి..అంటూ రైతులు నినాదాలు చేశారు. ధర్నా విరమించాలని పోలీసులు కోరినా అధికారులు వచ్చేదాకా లేచేది లేదంటూ నీటి పారుదల శాఖా ఈఈ వచ్చేదాకా రైతులు భీష్మించుకుని కూర్చున్నారు. ఈ నెల 29న నీళ్ళు ఇస్తామని హామీ ఇవ్వడంతో ధర్నా విరమించారు. రోళ్ల వాగు ప్రాజెక్ట్ నిర్మాణం జాప్యంతో సాగు భూములు బీడువారాయని, పరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు. రోళ్ళవాగు తెగిపోవడంతో కోట్లాది రూపాయల మత్స్య సంపద కొట్టుకుపోయి, ఉపాధి కోల్పోయిన, మత్స్యకారుల కుటుంబాలను ఆదుకునేందుకు ఆర్థిక సాయం అందించాలని కోరారు. రోల్లవాగు తెగిపోయి, వేలాది ఎకరాల్లో వేసిన ఇసుక మేటలు తొలగించేందుకు ప్రభుత్వం ఆర్థిక సాయం అందించాలి అంటూ రైతులు నినదించారు.

**కెసిఆర్ పాలనలో రైతుల నిలువు దోపిడీ....**

గోదావరి తీరప్రాంతాల్లో లిఫ్ట్ ఇరిగేషన్ పునరుద్ధరిస్తామని పేపర్ల ప్రకటనలకే పరిమితం అవుతున్నారని రైతులు ఆరోపించారు. అధికారుల నిర్లక్ష్యంతోనే రోల్లవాగు కట్ట తెగింది. రు.10 లక్షలతో గేట్లు ఏర్పాటు చేస్తే కట్ట తెగేది కాదు.. ప్రాజెక్ట్ కట్ట మరమతుకు రు.60 లక్షలు ఖర్చు ఐతున్నయి. ప్రజాధనం వృధా చేస్తూ, రైతులను గోస పోసుకుంటున్నారని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. కాంట్రాక్టర్లు, నాయకులు దోచుకునేందుకు రొల్ల వాగు అంచనాలు పెంచారని తీవ్రంగా విమర్శించారు. ప్రాజెక్ట్ నిర్మాణ జాప్యానికి కారణమైన అధికారులపై చర్యలు తీసుకోవాలని రైతులు డిమాండ్ చేశారు. రోల్లవాగు జాప్యానికి ఎమ్మెల్యే బాధ్యత వహించాలని ఎంపిపీ రమేష్ డిమాండ్ చేశారు. సాగుకు నీళ్లు ఇస్తామంటే నార్లు పోసుకున్నం..నార్లు ముదిరిపోతున్న నీళ్లు మాత్రం ఇవ్వడం లేదన్నారు. మంత్రి కొప్పుల ఈశ్వర్ బిర్పుర్ మండలంపై వివక్ష చూపుతున్నారని విమర్శించారు. ప్రభుత్వం ప్రజలను అన్ని రకాలుగా మోసం చేస్తోంది. ప్రజాగ్రహంలో కొట్టుకుపోక తప్పదని హెచ్చరించారు. రైతుల సమస్యలు కోసం రైతుకూలీ ఉద్యమం ప్రారంభిస్తామని రైతులు ఉద్ఘాటించారు. ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి ఉదయం 11 గంటల నుండి సాయంత్రం 4గంటల వరకు ధర్నాలో కూర్చున్నారు. ఈ నెల 29న రోల్ల వాగు ప్రాజెక్ట్ నీరు విడుదల చేస్తామని రైతులకు హామీ ఇవ్వడంతో ధర్నా విరమించారు. అనంతరం ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి మాట్లాడుతూ.... కాంగ్రెస్ పాలనలో



బీర్పూర్, ధర్మపురి మండలాలు 15 వేల ఎకరాలకు నీరందించినం అని గుర్తు చేశారు. సకాలంలో ప్రాజెక్ట్ నిర్మాణం చేపట్టి ఉంటే రోల్లా వాగు ప్రాజెక్ట్ తెగిపోయేదా? వేలాది ఎకరాల్లో ఇసుక మేటలు వేసేవా? ఇది మీ నిర్లక్ష్యం కాదా అంటూ నిలదీశారు. మానవ తప్పిదంతో వేలాది ఎకరాల్లో పంట పొలాలు కనుమరుగయ్యాయి. 18 నెలల్లో పూర్తి చేయాల్సిన ప్రాజెక్టును రెండుసార్లు అంచనా వ్యయం పెంచి రు.60 కోట్ల నుండి రు.130 కోట్లకు పెంచారని ధ్వజమెత్తారు. ప్రాజెక్ట్ వ్యయం ఎక్కడైనా నూరు శాతం పెరుగుతుందా అని ప్రశ్నించారు. ప్రాజెక్ట్ నిర్మాణ జాప్యంతో తెగిపోయి వందలాది మోటార్ల కొట్టుకుపోయాయి. అరగుండాల ప్రాజెక్ట్ కొట్టుకు పోయింది. కోట్లాది విలువైన మత్స్య సంపద కొట్టుకు పోయింది. నీళ్ళు ఇస్తామంటూ వాయిదాలు వేసుకుంటుపోతే రైతులు విసుగు చెంది ధర్నా చేపట్టారని ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి అన్నారు. రోల్ల వాగు తెగి పోయి, ఇప్పటికే భూగర్భ జలాలూ ఇంకిపోయి సాగు చేసిన పొలాలు సైతం ఎండిపోయే ప్రమాదం ఉంది. బీర్పూర్ మండలంలో రైతులు 10వేల ఎకరాల్లో పంట నష్ట పోయారు. క్రాప్ హాలిడే ప్రకటించి, పంట సాగు చేయని రైతులకు నష్ట పరిహారం ఇవ్వాలని డిమాండ్ చేశారు. రైతులకు ఎకరానికి రు.20 వేలు పరిహారం అందిం చాలన్నారు. మత్స్యకారుల కోట్ల విలువైన మత్స్య సంపద కొట్టుకుపోయింది. ఉపాధి కోల్పోయారని ఆవేదన వ్యక్తం చేశారు. ఉపాధి కోల్పోయిన ఒక్కో మత్స్యకార కుటుంబానికి రు. 1 లక్ష పరిహారం అందించాలని రైతుల సంతకాలు సేకరించారు. ఈ మేరకు లేఖను సీఎం కెసిఆర్ కు పంపనున్నట్లు జీవన్ రెడ్డి తెలిపారు. అధికారులు ఈ నెల 29 లోగా పంటపొలాలకు రోల్ల వాగు ప్రాజెక్ట్ నుండి నీరు విడుదల చేయాలని, లేనిపక్షంలో రైతులతో కలిసి సీఈ కార్యాలయం ముట్టడిస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో జగిత్యాల కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు అడ్లూరి లక్ష్మణ్ కుమార్, బీర్పూర్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు సుభాష్, ఎంపీపీ మసర్తి రమేష్, జెడ్పీటీసీ పాత రమేష్, వైస్ ఎంపిపి లక్ష్మణ్ రావు, సింగిల్ విండో చైర్మన్ నవీన్ రావు, మాజీ జెడ్పీటీసీ బుక్యా సరళ, జితేందర్, కొండ్ర రాంచంద్రారెడ్డి పాల్గొన్నారు.

## పుట్టపర్తిలో కేంద్రమంత్రి దేవ సింగ్ చౌహాన్‌కు సన్మానం

**పుట్టపర్తి జనవరి 23 (ప్రజామంటలు):** కేంద్రమంత్రి దేవ సింగ్ చౌహాన్ మినిస్టర్ ఆఫ్ స్టేట్ ఫర్ కమ్యూనికేషన్ వారిని సత్యసాయి జిల్లా పుట్టపర్తిలో కలిసి శాలువాతో సత్కరించి పూల బొకే ఇచ్చి గౌరవించడం జరిగింది. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మహిళా మోర్చా ఉపాధ్యక్షురాలు సుమతి సురతాన్ని రాష్ట్ర మహిళా మోర్చా సోషల్ మీడియా రాష్ట్ర కన్వీనర్ వనగంది విజయలక్ష్మి, రాష్ట్ర మహిళా మోర్చా ఉపాధ్యక్షురాలు మల్లేశ్వరి, రాష్ట్ర మహిళా మోర్చా కార్యదర్శి భాగ్యలక్ష్మి, రాష్ట్ర మహిళా మోర్చా నాయకులు వారిని సన్మానించడం జరిగింది.



## యువ సంగీత దర్శకులు సాయికిరణ్ మ్యూజికల్ ఛానల్

**అధినేత చిలుమోజు సాయికిరణ్‌కు ఘనంగా సన్మానం**

**జనగామ జనవరి 23 (ప్రజామంటలు):** శ్రీ శ్రీ కళావేదిక ఆధ్వర్యంలో నిర్వహించిన యువజన కళా ఉత్సవ్ లో పాల్గొన్న యువజన విభాగం జనగామ



జిల్లా అధ్యక్షులు, యువ సంగీత దర్శకులు సాయికిరణ్ మ్యూజికల్ ఛానల్ అధినేత చిలుమోజు సాయికిరణ్ కు ఘనంగా సన్మానించారు. సోమవారం హైద్రాబాద్ పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం లో జాతీయ చైర్మన్ గుర్రం జాషువా అవార్డు గ్రహీత డాక్టర్ కత్తి మండ ప్రతాప్ చేతుల మీదుగా పూలమాల, శాలువా మెమొంటోతో సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో శ్రీశ్రీ కళావేదిక జనగామ అధ్యక్షులు లగిశెట్టి ప్రభాకర్, అంబాల శివ నాథ్, బబ్లు జాన్, కొట్టె శ్రీలత, శ్రీశ్రీ కళావేదిక జనగామ కవులు కళాకారులు పాల్గొన్నారు.

## పండితుల అప్‌గ్రేడ్ సమస్యలపై

## జనగామ కలెక్టర్, డి.ఇ.ఓ. లకు వినతిపత్రం

**జనగామ జనవరి 23 (ప్రజామంటలు):** పండిత జెఏసి జనగామ జిల్లా ఆధ్వర్యంలో పండితుల అప్‌గ్రేడ్ సమస్యలపై జనగామ కలెక్టర్ సిహెచ్. శివలింగయ్య, జిల్లా విద్యాశాఖ అధికారికి వినతి పత్రం అందజేశారు. గత రెండు



దశాబ్దాల నుండి భాషా పండితులు అన్యాయానికి గురవుతున్నారని, సరైన విధానాలు లేక ప్రమోషన్లు కోర్టు కేసుల నెపంతో స్తంభించి పోవడం జరిగిందని, కోర్టులో ఉన్న కేసును విత్ డ్రా చేయించి పండితులకు 110 జీవో అమలు చేస్తూ, అన్ని పోస్టులో ప్రస్తుతం జరుగుతున్న బదిలీల ప్రమోషన్లలోనే పండితులకు ప్రమోషన్లు ఇవ్వాలని వినతిపత్రంలో కోరారు. స్వయాన రాష్ట్ర ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు ప్రపంచ తెలుగు మహాసభల్లో హామీ ఇచ్చారని, హామీ నెరవేరాలంటే 110 జీవో ఆధారంగా పండిత తక్షణమే ప్రమోషన్లు ఇవ్వాలని, జనగామ జిల్లా పండిత జేఏసీ నాయకులు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జనగామ జిల్లా పండిత పిటి జేఏసీ నాయకులు అధ్యక్షులు ములుకనూరి శంకర్, ప్రధాన కార్యదర్శి బెజ్జం సునీల్ కుమార్, అధ్యక్షులు సిరికొండ కుమారస్వామి , ప్రధాన కార్యదర్శి వి. శ్రీనివాసచారి మరియు డి రామచంద్రం, లక్ష్మణ్ బాబు, సరస్వతి దేవి, మేడారపు, శోభారాణి, కనుకుల రజిత పాల్గొన్నారు.

**జనగామ తెలుగు దేశం పార్టీ పట్టణ అధ్యక్షుడు కొత్తపల్లి సమ్మయ్య ఆధ్వర్యంలో యువనాయకుడు జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ 40వ పుట్టిన రోజు. పాల్గొన్న పట్టణ ప్రధాన కార్యదర్శి తాళ్లపల్లి ఏల్లేష్, బెడిదే మైసయ్య, ఖైర్ బాబు, చీకట్ల నవీన్ గౌడ్, పరకాల శ్రీనివాస్ గౌడ్, సురుగు సతీష్ గౌడ్, గద్దం కృష్ణ, ఎండీ ఏక్బాల్, బండపల్లి సోమేష్, సుద్దాల**



**సురేష్, అన్వేష్, మామిడి యాదగిరి, మాచర్ల బిక్షపతి, చోటేమియా.**

# భీమారంలో విద్యుత్ చార్జీల పెంపుదలకు నిరసనగా రాస్తారోకో

### విద్యుత్ అధికారుల దిగ్బంధనం

**భీమారం జనవరి 23( ప్రజా మంటలు):** రాష్ట్ర ప్రభుత్వం విద్యుత్తు చార్జీలు పెంచడమే కాకుండా ఇప్పుడు కొత్తగా ఏసిడి అంటూ సామాన్యులపై పెను భారాన్ని మోపడాన్ని ఖండిస్తూ ఏసిడి చార్జీలను రద్దు చేయాలని రాస్తారోకో



చేశారు. కరెంట్ బిల్లు వసూలు చేస్తున్న కరెంటు అధికారులను చుట్టుముట్టి దిగ్బంధించి వాగ్వాదానికి దిగారు. ఏసిడి చార్జులను రద్దు చేసేంతవరకు కరెంట్ బిల్లు కట్టబోమని వెంటనే ఈ వసూలు ఆపాలని డిమాండ్ చేశారు. అక్కడే ఉన్న పోలీసులు ఆందోళనకారులను విడిపించారు పోలీసు బందోబస్తు తో ఎన్ని రోజులు ఇలా సామాన్యుల నడ్డి విరుస్తారు అని రోడ్డెక్కి బైటాయించి సర్కారు తీరుపై ధ్వజమెత్తి నినాదాలు చేశారు. తదనంతరం బైక్ లపై ర్యాలీగా వెళ్లి తాసిల్దార్ కు మరియు ఏఈ కు వినతిపత్రాలు అందజేశారు ఈ కార్యక్రమంలో సామాజిక ఉద్యమకారులు గుగ్గిళ్ళ రవి గౌడ్, కోటగిరి లింగం, ఉరుమట్ల లక్ష్మణ్, పల్లిపాల భీమయ్య, కల్లెడ వినయ్, వెంకటరెడ్డి, మర్రిపల్లి శ్రీనివాస్, దీపక్, మండలానికి చెందిన యువకులు పాల్గొన్నారు.

# సామాజిక సేవలో కార్పొరేట్ కంపెనీలు

### సీఎస్ఆర్ నిధులను విరివిగా ఖర్చుచేయాలి

### కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి

**సికింద్రాబాద్ జనవరి 23 (ప్రజామంటలు):** సామాజిక సేవలో కార్పొరేట్ కంపెనీలు కూడ చురుకుగా భాగస్వామ్యం కావడం అభినందనీయమని, కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటీ (సీఎస్ఆర్) కింద కంపెనీలు సామాజిక సేవా



పనులను విరివిగా చేపట్టాలని కేంద్ర మంత్రి జి. కిషన్ రెడ్డి పేర్కొన్నారు. ఆదివారం కోహెన్స్ లైఫ్ సైన్సెస్ కంపెనీ సీఎస్ఆర్ కింద మోతీనగర్ లోని డాన్ బోస్కో హైస్కూల్ లో నిర్వహించిన ఉచిత మెగా వైద్య ఆరోగ్య ఔషధ శిభిరాన్ని కేంద్ర మంత్రి ప్రారంభించారు. ఈసందర్భంగా మాట్లాడుతూ.... బీజేపీ అధికారంలోకి వచ్చాక సీఎస్ఆర్ స్కీం ను పకడ్బందీగా అమలు చేస్తున్నామన్నారు. ప్రజలు ఉచిత వైద్య శిభిరాలను వినియోగించుకోవాలని కోరారు. శిభిరానికి హాజరైన 641 మందికి నారాయణ మల్లారెడ్డి ఆసుపత్రికి చెందిన జనరల్ మెడిసన్, గైనకాలజీ, పీడియాట్రిక్స్, ఆర్థోపెడిక్, డెర్మటాలజీ స్పెషాలిటీ వైద్య నిపుణులు వైద్య పరీక్షలు నిర్వహించి, మందులను ఉచితంగా అందచేశారు. కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే చింతల రామచంద్రరెడ్డి, జనహిత సేవా ట్రస్ట్ ప్రతినిధులు, వాలంటీర్లు పాల్గొన్నారు.

## జనగామ నేతాజీ సుభాష్ చంద్రబోస్ 126వ జయంతి

**జనగామ జనవరి 23 (ప్రజామంటలు):** భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో నేతాజీ సుభాష్ చంద్రబోస్ 126వ జయంతి ఉత్సవాన్ని స్థానిక గణేష్ వాడ



సుభాష్ చంద్రబోస్ విగ్రహం వద్ద ఘనంగా పూలమాలలో వేసి నిర్వహించారు. ఈ కార్యక్రమానికి బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మాజీ జిల్లా అధ్యక్షులు కేవిఎల్ఎన్ రెడ్డి మాట్లాడుతూ.... నేతాజీ సుభాష్ చంద్రబోస్ స్వాతంత్ర ఉద్యమంలో కీలకపాత్ర పోషించారని, సుభాష్ చంద్రబోస్ ఆశయాలను యువత ఆదర్శంగా తీసుకోవాలని దేశభక్తిని పెంపొందించుకోవాలని, యువత సన్మార్గంలో నడవాలని వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బిజెపి జనగామ జిల్లా ప్రధాన కార్యదర్శి సౌడ రమేష్, జిల్లా కార్యదర్శి మార్క ఉపేందర్, పట్టణ ప్రధాన కార్యదర్శి సంపత్ సందీప్, దళిత మూర్చ పట్టణ అధ్యక్షులు హరీష్ కార్తీక్ పాల్గొన్నారు.

# స్టార్ పెర్ఫార్మర్, బెస్ట్ రీ బిల్డింగ్ లయన్ అవార్డ్ అందుకున్న "కాశిరెడ్డి ఆదిరెడ్డి"

### పీడీజి రీజియన్ అడ్వైజర్ లయన్

### చందర్ పాకల చేతుల మీదుగా అందజేత

### ఉత్తమ సేవలకు గాను హరికృష్ణ, కొమురెల్లికి ఘన సన్మానం

**భీమదేవరపల్లి జనవరి 23 (ప్రజామంటలు):** రెండవ త్రైమాసిక స్టార్ పెర్ఫార్మర్ అవార్డ్, బెస్ట్ రీ బిల్డింగ్ లయన్ గా, లయన్స్ క్లబ్ ఆఫ్ భీమదేవరపల్లి చార్టర్ ప్రెసిడెంట్ కాశిరెడ్డి ఆదిరెడ్డి అవార్డ్ అందుకున్నారు. ఆదివారం ములుగు జిల్లా




మల్లంపల్లిలో లయన్స్ ఇంటర్నేషనల్ "జోన్ సోషల్ ఆఫ్ రీజియన్ - 6, జోన్ - 2 " లయన్స్ క్లబ్ భీమారం, హనుమకొండ, వరంగల్ దర్శన్ జోన్ చైర్ పర్సన్ లయన్. మోతుకూరి వెంకట రామారావు నేతృత్వంలో సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా 320 ఎఫ్ జిల్లా గవర్నర్ కన్నా పరశురాములు హాజరయ్యారు. ఉత్తమ సేవలు అందించినందుకు గాను ప్రెసిడెంట్ పెద్దబోయిన హరికృష్ణ, కో.ఆర్డినేటర్ బత్తిని కొమురెల్లిని శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా భీమదేవరపల్లి లయన్స్ వీపీ-1 భూపతి విజయ్ కుమార్, ఉప్పుల ప్రవీణ్, మోర కుమార్, గుడికందుల కిషోర్, కాలేరు వెంకన్న, హెల్త్ ప్రోగ్రాం ఇంచార్జి డా. బిక్షపతి, ఉసకోయిల కిషన్, కడారు రమేష్ తదితరులు అభినందించారు.

# ఇథనాల్ ఇండస్ట్రీ వద్దే వద్దు - మా భూములు అన్యాయంగా లాక్కోవద్దు

### జగిత్యాల జిల్లా కలెక్టర్ కు బాధిత రైతుల విజ్ఞప్తి

### కలెక్టరేట్ ఎదుట మెట్ల చిట్టాపూర్ వాసుల ఆందోళన

### బాధితులకు అండగా నిలిచిన తెలంగాణ జనసమితి

**జగిత్యాల జనవరి 23 (ప్రజామంటలు):** జగిత్యాల జిల్లా మెటుపల్లి మండలంలోని మెట్ల చిట్టాపూర్ గ్రామ శివారులోని సర్వే నెం. 498, 506 యందు గల పట్టాలు మంజూరు చేసిన భూములు మా వద్ద నుండి నిబందనలకు విరుద్ధంగా, చట్టవ్యతిరేకంగా, బలవంతంగా తీసుకోవద్దని బాధిత రైతులు సోమవారం జిల్లా కలెక్టర్ గుగులోతు రవి కి విజ్ఞప్తి చేశారు. బాధిత రైతులు అందరూ ఆందోళన చేస్తూ సోమవారం జగిత్యాల జిల్లా కలెక్టరేట్ కార్యాలయానికి తరలివచ్చారు. కలెక్టరేట్ ముందు ఆందోళన చేపట్టారు. ప్రభుత్వ నిర్ణయాలకు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ఇథనాల్ ఇండస్ట్రీ పేరుతో 50 ఏండ్ల క్రితం పట్టాలు ఇచ్చిన భూములను మా నుండి లాక్కుంటున్నారని ఆరోపించారు. పట్టాలు ఇవ్వగా మిగిలిన ప్రభుత్వ భూముల్లో సైతం ఇండస్ట్రియల్ పార్క్ వద్దు - విద్యా సంస్థలే ముద్దు అంటూ నినాదాలు చేశారు. పలువురు బాధిత రైతులతో పాటు తెలంగాణ జనసమితి కోరుట్ల నియోజకవర్గ ఇంచార్జ్ (రైతు జనసమితి రాష్ట్ర అధ్యక్షులు) కంతి మోహన్ రెడ్డి స్వయంగా జిల్లా కలెక్టర్ గుగులోతు రవి నాయక్ ను కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మాకు గతంలో ప్రభుత్వం ఇచ్చిన పట్టా భూముల యందు ఇండస్ట్రీయల్ పార్క్ (ఇథనాల్ ఫ్యాక్టరీ, ఫుడ్ ప్రాసెసింగ్ పరిశ్రమలు) ఏర్పాటు చేయవద్దని, దీని కోసం మాకు కేటాయించిన భూములు తీసుకోవద్దని అన్నారు. పరిశ్రమల ఏర్పాటు మూలంగా వాతావరణం కాలుష్యం ఏర్పడి ప్రజలు అనారోగ్యాల పాలయ్యే ప్రమాదం పొంచి ఉందని ఆవేదన వ్యక్తంచేశారు. గతంలో ప్రతిపాదించిన గురుకుల పాఠశాల, మోడల్ స్కూల్, కెజిబివి పాఠశాల ఏర్పాటు చేయాలని, మిగిలిన మిగులు భూమి గ్రామంలో భూమిలేని నిరుపేదవారికి పంచాలని విజ్ఞప్తి చేశారు. ఎలాంటి పరిశ్రమలు ఏర్పాటు చేయవద్దని కోరారు. భూమి లేని నిరుపేద కుటుంబాలకు చెందిన మెట్ల చిట్టాపూర్ గ్రామ వాసులమైన మాకు గతంలో అనగా దాదాపు 50 సంవత్సరముల కేంద్రం గ్రామ శివారులోని సర్వే నెం. 498, 506 సర్వే నెంబర్ లలో ప్రభుత్వం భూములు కేటాయించి పట్టాలు మంజూరు చేసినదని తెలిపారు. అట్టి భూములను సాగు చేసుకుంటూ జీవించుచున్నామని అన్నారు. ప్రభుత్వం నుండి పట్టాలు పొందిన వారిలో గ్రామంలోని అన్నీ కులాల వారు అనగా ఎస్సీ, ఎస్టీ, బిసి, మైనార్టీ కులాల వారందరూ ఉన్నారని సూచించారు. మాకు కేటాయించిన భూములకు సంబంధించి రెవెన్యూ అధికారులు మాకు తెలియకుండా, మాకు సంబంధం లేకుండా ఇండస్ట్రీయల్ పార్క్ కోసం కేటాయించినామని తెలుపుచూ మా భూములలోనికి మమ్ములను రాకుండా మేము పనులు చేసుకోకుండా అడ్డుకుంటున్నారని వాపోయారు. అంతేకాకుండా మా భూములలో మా గ్రామ శివారులో ఇథనాల్ లాంటి కాలుష్యకారక పరిశ్రమలు ఏర్పాటు చేస్తే చుట్టుప్రక్కల గల





చెరువులు, కుంటలు కాలుష్యం భారిన పడి అన్నీ రకాల ఇబ్బందుల పాలు అవుతామని ఆవేదన చెందారు. ఇదే సర్వే నంబర్లు అనగా 498, 506 లలో మిగిలి ఉన్న ప్రభుత్వ భూములలో గురుకుల పాఠశాల, మోడల్ స్కూల్, కెజిబివి పాఠశాలలకు, ఎఫ్ సి ఐ గిడ్డంగులు నిర్మిస్తామని స్థానిక అధికార పార్టీ ఎమ్మెల్యే, అధికారులు గతంలో తెలిపినారని పేర్కొన్నారు. ప్రస్తుతం అనగా 2021 నుండి మాకు కేటాయించిన భూమిలో, మిగులు భూమిలో ఇండస్ట్రీయల్ పార్క్ ఏర్పాటు చేసి ఇథనాల్ ఫ్యాక్టరీ, ఇతర ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్స్ ఏర్పాటుకు అధికారులు హడావుడి చేయుచున్నారని, రైతులపై తప్పుడు పోలీస్ కేసులు పెట్టి హింసిస్తున్నారని అన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం, అధికారులు స్పందించి ఇథనాల్ ఇండస్ట్రీ, ఏర్పాటు, మా భూములు అన్యాయంగా లాక్కోవడం మానుకోవాలని వారు కోరారు. లేనిపక్షంలో రాష్ట్ర స్థాయిలో న్యాయపోరాటం చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ జన సమితి రైతు విభాగం రాష్ట్ర అధ్యక్షులు (టీజేఎస్ కోరుట్ల నియోజకవర్గ ఇంచార్జ్) కంతి మోహన్ రెడ్డి, టీజేఎస్ జిల్లా అధ్యక్షుడు చుక్క గంగారెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి ఎలుక కమలాకర్, నాయకులు పసునూరి శ్రీనివాస్, కంతి రమేష్, జిల్లాపెల్లి దిలీప్, వన్నెల శశి, మెట్ల చిట్టా పూర్ గ్రామ ఐక్యవేదిక నాయకులు పులి సంజీవ్, గొర్రె భీమన్న, తుపాకుల దేవరాజ్, చింతకుంట దేవయ్య, అల్లకుంట లింగన్న, గ్రామ రైతులు గంగాధర్, గంగ నర్సయ్య, లక్ష్మణ్, పోచయ్య, స్వామి, సంతోషిని, లక్ష్మీ, నర్సు, సత్తమ్మ పాల్గొన్నారు.

# ప్రజావాణి ఆర్జీలను వెంటనే పరిష్కరించాలి

### కలెక్టర్ సిహెచ్. శివలింగయ్య

**జనగామ జనవరి 23 (ప్రజామంటలు):** జనగామ జిల్లా కేంద్రంలో ప్రజావాణి కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ సిహెచ్. శివలింగయ్య సోమవారం అదనపు కలెక్టర్ ప్రఫుల్ దేశాయ్‌లి తో కలిసి కలెక్టర్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా ప్రజలు చేసుకున్న ఆర్జీలను పరిశీలించి త్వరగా పరిష్కరించాలని, వారి పరిధిలో లేకుంటే ఆర్జీదారులకు సమస్యల పరిష్కారం కోసం సలహాలు, సూచనలు ఇవ్వాల్సిందిగా సంబంధిత జిల్లా అధికారులను ఆయన ఆదేశించారు. అధిక శాతం (40) ఆర్జీలు రెవెన్యూ శాఖకు సంబంధించినవి భూ సమస్యలు పరిష్కారం కోసం చేసుకున్నట్లు తెలిపారు, ఇతర అన్ని విభాగాల కలిపి 64 ఆర్జీలు వచ్చాయని వాటిని సాధ్యమైనంత తొందరగా పరిశీలించి పరిష్కరిస్తామని జిల్లా కలెక్టర్ సిహెచ్. శివలింగయ్య తెలిపారు. ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా గతంలో వచ్చిన దరఖాస్తుల స్థితిగతులను శాఖల వారీగా ఎన్ని పరిష్కరించారు ఎన్ని పెండింగ్లో ఉన్నాయే వాటిపై సమీక్ష నిర్వహించారు, త్వరగా పరిష్కరించాలన్నారు. జాతీయ ఓటరు దినోత్సవం సందర్భంగా జిల్లాలో యువ ఓటర్లు అవగాహన కల్పించడం కోసం రేపు అనగా జనవరి 25వ తేదీన ర్యాలీలు, సాంస్కృతిక, కార్యక్రమాలు అవగాహన శిబిరాలు ఏర్పాటు చేయడం జరుగుతుందని అందులో జిల్లా అధికారులు భాగస్వాములై ఓటర్లకు



అవగాహన కల్పించాలన్నారు. ఈ ప్రజావాణి కార్యక్రమంలో రెవిన్యూ డివిజన్ అధికారులు మధుమోహన్, కృష్ణవేణి, డి ఆర్ డి ఓ ప్రాజెక్ట్ డైరెక్టర్ జి. రామ్ రెడ్డి, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ ఏ .మహేందర్, ఎన్పిడిసీఎల్ ఎస్ ఈ వేణుమాధవ్, డిపిఓ వసంత, సిపిఓ ఇస్మాయిల్, డిఏఓ వినోద్ కుమార్, మున్సిపల్ కమిషనర్ రజిత, డిఎస్ఓ రోజా రాణి, డిఎం సంధ్యారాణి, జిల్లా అధికారులు అన్ని శాఖల విభాగాల సిబ్బంది కలెక్టరేట్ పరిపాలన అధికారి మన్సూరి, ఏతేషామ్ అలీ, తదితరులు పాల్గొన్నారు.

# ఏసీడి చార్జీలను వెంటనే రద్దు చేయాలి

**జగిత్యాల జనవరి 23 (ప్రజామంటలు):** రాష్ట్ర వ్యాప్తంగా గృహ విద్యుత్ వినియోగదారుల మీద అదనపు భారాన్ని మోపుతూ విధిస్తున్న ఏసీడి చార్జీలను వెంటనే రద్దు చేయాలని కోరుతూ భారతీయ జనతా పార్టీ జగిత్యాల నియోజకవర్గ నాయకులు పన్నాల తిరుపతి రెడ్డి ఆధ్వర్యంలో బిజెపి నాయకులంతా జగిత్యాల జిల్లా కేంద్రంలో ధర్నా నిర్వహించి సూపరింటెండింగ్ ఇంజనీర్ కార్యాలయాన్ని ముట్టడించారు. కరెంటు చార్జీలు, బస్సు చార్జీలు, రిజిస్ట్రేషన్ల చార్జీలు, పెట్రోల్ డీజిల్ ధరలు అడ్డగోలుగా పెంచుతూ పేద ప్రజల నడ్డి విరుస్తోంది. ఎసిడి చార్జీలను రద్దు చేసే వరకు ప్రజలెవరూ విద్యుత్ బిల్లులు చెల్లించవద్దని, అందుకు ప్రతీ గ్రామంలో గ్రామసభల్లో తీర్మానాలు చేయాలని పిలుపునిచ్చారు. ప్రభుత్వ ఉద్యోగులకు సమయానికి జీతాలు ఇవ్వలేని కేవలం పెన్షన్ల పేరుతో కేసిఆర్ సర్కారు పబ్బం గడుపుకుంటోందని ఇలా పెన్షన్లు, జీతాలు ఇవ్వడానికి పేద మధ్యతరగతి ప్రజలను ఇలా దోచుకుంటోందనీ ఏసిడి చార్జీలను వెంటనే రద్దు చేయకపోతే రాష్ట్ర వ్యాప్తంగా ఉద్యమిస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మండలాల అధ్యక్షులు వీరబత్తిని అనిల్, నలువాల తిరుపతి, కల్లెడ ధర్మపురి, ఎండబెట్ల వరుణ్, మ్యాడ జనార్ధన్, శ్రావణ్ రెడ్డి ఇంకా నాయకులు మంగలారపు లక్ష్మీనారాయణ, పొట్టవత్తిని భరత్, సోమేశ్వర రెడ్డి,ఆముధ రాజు, పవన్ సింగ్, దీటి వెంకటేష్, చిలివేరి ప్రవీణ్, బన్న సంజీవ్, నర్సింహా రెడ్డి,బింగి వేణు, సాయిరాజ్ గౌడ్,



పులి శ్రీధర్, నక్క జీవన్, బాపురపు గంగన్న, బాపురపు శేఖర్, ఆడెపు రమేష్, అప్పాల జలంధర్, పర్వతపు శ్రీను, ఆడెపు సత్తన్న, గాజోజీ లక్ష్మణ్, విష్ణు, ఉమేష్, కొట్టాల మోహన్ రెడ్డి, బందేల మల్లయ్య ఇంకా కార్యకర్తలు పాల్గొన్నారు.

# నేతాజీ జయంతిని నేషనల్ హాలీడేగా ప్రకటించాలి

### టీబీసీ జేఏసీ రాష్ట్ర అధ్యక్షుడు హరి అశోక్ కుమార్

**జగిత్యాల జనవరి 23 (ప్రజామంటలు):** నేతాజీ సుభాష్ చంద్రబోస్ జయంతి రోజైన జనవరి 23 ను జాతీయ సెలవు దినంగా ప్రకటించాలని, తద్వారా దేశం మొత్తం నివాళులర్పిస్తుందని టీ బీసీ జేఏసీ రాష్ట్ర అధ్యక్షుడు హరి అశోక్ కుమార్ కేంద్ర ప్రభుత్వాన్ని కోరారు. జిల్లా కేంద్రంలోని నేతాజీ వృత్తి విద్యాకళాశాలలో నేతాజీ 126 వ జయంతి, పరాక్రమ్ దివస్, నేతాజీ కాలేజీ 35 వ వార్షికోత్సవం వేడుకలు నిర్వహించారు. నేతాజీ చిత్రపటానికి పూలమాలలువేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం హరి అశోక్ కుమార్ మాట్లాడుతూ.... స్వాతంత్ర్యము కోసం పోరాడలే కానీ అడుక్కోవడం కాదు అనే నేతాజీ స్ఫూర్తితోనే ముఖ్యమంత్రి కేసీఆర్ ఆధ్వర్యంలో సకల జనులం ఉద్యమించి తెలంగాణ సాధించుకున్నామని గుర్తుచేశారు. జిల్లా కేంద్రంలో నేతాజీ కాంస్య విగ్రహం ఏర్పాటుకు తమ టీబీసీ జేఏసీ తరపున తాను ఈ రోజు కోరిన వెంటనే మంత్రి కొప్పుల ఈశ్వర్, ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్, జిల్లా పరిషత్ చైర్మన్ దావా వసంత సురేష్, మున్సిపల్ చైర్మన్ భోగ శ్రావణి ప్రవీణ్ లు హామీ ఇవ్వడం పట్ల టీబీసీ జేఏసీ తరపున ధన్యవాదాలు తెలిపారు. నేతాజీ స్ఫూర్తితో సింగం భాస్కర్ ప్రభుత్వ ఉద్యోగాన్ని వదులుకొని నేతాజీ పేరుతో వృత్తివిద్యా కళాశాల జగిత్యాలలో ఏర్పాటు చేసి ఎంతో మంది నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు కల్పించాడని అభినందించారు. విద్యార్థులు



నేతాజీ పోరాట స్ఫూర్తితో తమ చదువుల్లో ప్రతిభ కనపర్చి తమ తల్లిదండ్రుల ఆశలు నెరవేర్చాలని సూచించారు. ఈ కార్యక్రమంలో నేతాజీ కళాశాల అధినేత సింగం భాస్కర్, ప్రిన్సిపాల్ బి. గంగాధర్, సీనియర్ సిటిజన్స్ అసోసియేషన్ డివిజన్ ఉపాధ్యక్షుడు మానపురి రాజ నర్సయ్య, టీ బీసీ జేఏసీ జిల్లా ఉపాధ్యక్షుడు సుధాకర్, శ్రీకాంత్, చిట్ల గంగాధర్, కళాశాల అధ్యాపకులు, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

# కేసీఆర్ సారూ...... జర రోడ్డు పక్కన అనాధలను చూడండి

**సికింద్రాబాద్ జనవరి 23 (ప్రజామంటలు):** సిటీలోని ప్రధాన రహదారుల ఫుట్ పాత్ ల పక్కన దుర్భర జీవితం గడుపుతున్న అనాధలు, అభాగ్యుల పట్ల ప్రభుత్వం కనికరించి, వారికి కొత్త జీవితాన్ని ఇవ్వాలని పద్మారావునగర్



లోని స్కై ఫౌండేషన్ కోరింది. తాము గత దశాబ్ద కాలంగా రోడ్డు పక్కన అనాధలకు అన్నదానం చేస్తున్నామని వారు పేర్కొన్నారు. ఆదివారం నాటితో 221 వారాల అన్నదానాన్ని పూర్తి చేసుకున్న ఫౌండేషన్ నిర్వాహకులు ఈసందర్భంగా సిటీలోని పలు రోడ్ల పక్కనున్న వారికి ఫుడ్డు ప్యాకెట్లను పంపిణీ చేశారు. మానవతా దృక్పదంతో ఆలోచించి, రోడ్డు పక్కనున్న సంచార జాతుల వారికి కూడ ఆధార్, ఓటర్ కార్డులిచ్చి, వారికి శాశ్వత జీవనోపాధితో పాటు ఆశ్రయం కల్పించాలని ప్రభుత్వాన్ని కోరారు. తద్వారా హైదరాబాద్ నగరం బెగ్గర్స్ ఫ్రీ సిటీ గా మారి న్యూయార్క్, లండన్, లాస్ ఎంజిల్స్ సిటీల సరసన చేరే అవకాశం ఉంటుందన్నారు. కార్యక్రమంలో ఫౌండేషన్ ప్రెసిడెంట్ డా. వై. సంజీవ్ కుమార్, వైస్ ప్రెసిడెంట్ ఓ. పావని, సభ్యులు సుచిత్ర, చందన, బి.వర్షిత, నవ్య, శ్రీ వర్షితరెడ్డి, ఇర్ఫాన్, శుభం తదితరులు పాల్గొన్నారు.

# సామాజిక సేవతోనే నలుగురిలో గుర్తింపు

**సికింద్రాబాద్ జనవరి 23 (ప్రజామంటలు):** సామాజిక సేవతోనే గుర్తింపు లభిస్తుందని, నలుగురికి సేవ చేయడంలో ఉన్నంత ఆత్మసంతృప్తి



మరేదాంట్లో లేదని పలువురు వక్తలు పేర్కొన్నారు. ఆదివారం సికింద్రాబాద్ మేడిబావి ఆర్యసమాజ్ కార్యాలయంలో నూతన ఏడాది-2023 క్యాలెండర్ ను ఆర్యసమాజ్ మహిళా మెంబర్లు ఎం. అనసూయదేవి, కె. తారాబాయి, పి. రామలక్ష్మి, ఎం. మారుతి లు ఆవిష్కరించారు. ఆర్య సమాజ్ నిర్వహిస్తున్న పలు సామాజిక సేవా కార్యక్రమాలను పలువురు అభినందించారు. కార్యక్రమంలో ఆర్య సమాజ్ ప్రెసిడెంట్ ఎం.ఆర్. రవీందర్, సెక్రటరీ టి. శ్రీనివాస్, వైస్ ప్రెసిడెంట్ జి. రాజు, జాయింట్ సెక్రటరీ కె. భాను ప్రకాశ్, ట్రెజరర్ ఈ. యశ్వంత్ పాల్గొన్నారు.

# కంటి వెలుగును సద్వినియోగం చేసుకోవాలి

### ఇంచార్జ్ సర్పంచ్ నల్లగోని రాజు

**భీమదేవరపల్లి జనవరి 23 (ప్రజామంటలు):** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టంగా ప్రతిష్టాత్మకంగా చేపట్టిన కంటి వెలుగు కార్యక్రమంలో నిర్లక్ష్యం వహించకుండా వైద్య శిబిరానికి వచ్చే వారికి మంచి సౌకర్యాలు కల్పించాలని వంగర ఇంచార్జ్ సర్పంచ్ నల్లగోని రాజు సూచించారు. భీమదేవరపల్లి మండలంలోని వంగర గ్రామంలోని పిహెచ్సిలో కంటి పరీక్షలు నిర్వహించారు.



కంటి పరీక్షల కోసం వచ్చేవారికి మెరుగైన సౌకర్యాలు కల్పించడంపై ప్రజలు సంతృప్తి వ్యక్తం చేశారు. కంటి వెలుగులో దగ్గరిచూపు అద్దాలతో పాటు దూరపు చూపు సమస్య ఉన్న వారిని గుర్తించి అద్దాలు ఆన్లైన్లో నమోదు చేసుకోవడం జరిగిందని అన్నారు. కంటి వెలుగు కార్యక్రమం ఎలాంటి సమస్యలు లేకుండా విజయవంతమైందని హెచ్ఈఓ కేఎల్ఎన్ స్వామి తెలిపారు.

# యువతకు ఆదర్శం నేతాజీ

### ఐ కేర్ ఫౌండేషన్

**రాయికల్ జనవరి 23 (ప్రజామంటలు):** రాయికల్ మండలంలోని మహితాపూర్ గ్రామంలో నేతాజీ సుభాష్ చంద్రబోస్ జయంతి వేడుకలను ఐ కేర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో సోమవారం ఘనంగా నిర్వహించారు. నేతాజీ విగ్రహానికి పూలమాలలు వేసి, మిఠాయిలు పంచారు. ఈ సందర్భంగా ఫౌండేషన్ వ్యవస్థాపకులు నాగిరెడ్డి రఘుపతి మాట్లాడుతూ భారతదేశం స్వాతంత్ర్య దినోత్సవం కంటే ముందు నాటి స్వాతంత్ర్య



సమరయోధులు నేతాజీ సుభాష్ చంద్రబోస్ జయంతి వేడుకలను జరుపుకుంటోందని, పశ్చిమ బెంగాల్‌లో జన్మించిన సుభాష్ చంద్రబోస్ స్వాతంత్ర్య పోరాటంలో భాగంగా బ్రిటీషు వారిని ధీటుగా ఎదుర్కొని ముప్పుతిప్పలు పెట్టడమే కాదు. ఆజాద్ హింద్ ఫౌజ్ అనే సంస్థను ఏర్పాటు చేసి బ్రిటీషు వారిపై తిరుగుబాటు చేశాడని, బోస్ చేసిన పోరాటపటిమను జయంతి ఉత్సవాల ద్వారా గుర్తు చేయడం వల్ల యువతలో దేశభక్తి, జాతీయ భావాలు మరింత పెంపొందుతాయని ఆయన యువతకు ఆదర్శనీయమని అన్నారు. ఈ కార్యక్రమంలో ఐ కేర్ ఫౌండేషన్ సభ్యులు ఎం.పి.టి.సి. రాజనాల మధు కుమార్, ఉప సర్పంచ్ శ్రీనివాస్, భూమేష్, తిరుపతి, శ్రీనివాస్, యువజన సంఘాల సభ్యులు వినిత్, రమేష్, ప్రశాంత్, అంజయ్య, కృష్ణారెడ్డి, రాజారెడ్డి, సయ్యద్, జలేంధర్ పాల్గొన్నారు.

# హమాలీబస్తీలో కంటివెలుగు

**సికింద్రాబాద్ జనవరి 23 (ప్రజామంటలు):** పద్మారావునగర్ హమాలీబస్తీలో నిర్వహిస్తున్న కంటివెలుగు శిభిరంలో సోమవారం మొత్తం 131 మంది ఐ స్క్రీనింగ్ టెస్టులు నిర్వహించి, 46 మందికి కంటి అద్దాలను ఇచ్చినట్లు



క్యాంపు ఇంచార్జీ డాక్టర్ ప్రశాంతి తెలిపారు. అలాగే మరో ఆరుగురికి అవసరమైన కంటి అద్దాల కోసం ఇండెంట్ పెట్టామన్నారు. శిభిరంలో డాక్టర్ మౌనిక, పీ.హెచ్.ఎన్. సత్తమ్మ, ఏ.ఎన్.ఎం. జీనత్ బీ తదితరులు పాల్గొన్నారు.

## యమపూర్ గ్రామంలో కంటి వెలుగు కార్యక్రమం.

**ఇబ్రహీంపట్నం జనవరి 23 (ప్రజామంటలు):** మండలంలోని యామాపూర్ గ్రామంలో కంటి వెలుగు కార్యక్రమాన్ని మండల పరిషత్ అధ్యక్షురాలు జాజాల భీమేశ్వరి జగన్ రావు, గ్రామ సర్పంచ్ తలారి మనీషా ఆనంద్ ప్రారంభించారు. అనంతరం జాజాల భీమేశ్వరి మాట్లాడుతూ.... ఈ గ్రామంలో కంటి వెలుగు



కార్యక్రమము 8 రోజుల పాటు (ఈనెల 23, 24, 25, 27, 30, 31, ఫిబ్రవరి 1 మరియు 2వ తేదీలలో) గ్రామంలో కంటి వెలుగు శిబిరం నిర్వహించడం జరుగుతుందని, ఇందులో 18 సంవత్సరాల వయసు పైబడిన వారికి అందరికీ ఈ శిబిరంలో ఉచితంగా కంటి పరీక్షలు నిర్వహిస్తారని కంటి చూపుతో బాధపడుతున్న వారికి ఇది ఒక చక్కని అవకాశం. దీన్ని అర్హులైన వారు ప్రతి ఒక్కరూ వినియోగించుకోవాలని శిబిరానికి వచ్చేటప్పుడు ఆధార్ కార్డు/ఎఫ్ఎస్సి తీసుకొని రావాలని ఈ శిబిరంలో కంటి పరీక్ష అనంతరం అవసరమైన వారికి ఉచితంగా మందులు, కంటి అద్దాలు అందజేయ బడతాయని అన్నారు. గ్రామ సర్పంచ్ తలారి మనిషా ఆనంద్ మాట్లాడుతూ. మన గ్రామంలో నిర్వహించే ఈ కంటి వైద్య శిబిరాన్ని సంపూర్ణ అందత్వ నివారణకు సహకరించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల పరిషత్ ఉపాధ్యక్షులు ఎన్. లక్ష్మారెడ్డి , గ్రామ ఉపసర్పంచ్ శ్రీమతి ఏలేటి సుజాత, ఎంపీటీసీ శ్రీమతి వివేకవర్ధిని, ఎంపీడీవో కే. ప్రభు, డాక్టర్ బి రాజేందర్, హెల్త్ ఎడ్యుకేటర్ వెంకటేశం, ఆప్టోమెట్రిస్ట్ అభిషేక్, ప్రజా ప్రతినిధులు ఎల్లాల దశరథ రెడ్డి, ఆనందం, జగన్ రావు, జనార్ధన్, వార్డు సభ్యులు మరియు ఏఎన్ఎన్ లు సలీమ్ మొన్నిస, సుప్రియ రాజేశ్వరి, ఆశాలు, పంచాయత్ సెక్రటరీ దివాకర్, మనీషా, అంగన్వాడి, ఐకెపి, వీఆర్ఏ మొదలైన వారు పాల్గొన్నారు.

## రైలు కింద పడి యువకుడు ఆత్మహత్య



**మల్లాపూర్ జనవరి 23 (ప్రజామంటలు):** మల్లాపూర్ మండల్ ముత్యంపేట గ్రామానికి చెందిన ఇంద్రల రమేష్ వయస్సు 31 అనే యువకుడు తండ్రి రాజలింగం సోమవారం మధ్యాహ్నం సమయంలో నిజామాబాద్ జిల్లా డిచ్ పల్లి రైల్వే స్టేషన్ లో రైలు కింద పడి యువకుడు ఆత్మహత్యకు పాల్పడ్డాడు. ముత్యంపేట గ్రామంలో కుటుంబ సభ్యులు గ్రామస్తులు కంటతడి పెడుతున్నారు.

## విద్యార్థి దశ నుండే క్రీడా నైపుణ్యాలు పెంచుకోవాలి

### జడ్పీటీసీ గీకురు రవీందర్.

**చిగురుమామిడి జనవరి 23 (ప్రజామంటలు):** చిగురుమామిడి మండలం సుందరగిరి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో స్థానిక జడ్పీటీసీ సభ్యులు గీకురు రవీందర్ ముఖ్య అతిథిగా హాజరై విద్యార్థుల ఆటల పోటీలను ప్రారంభించారు. పాఠశాలలో గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని పిల్లలకు ఆటల పోటీలు



నిర్వహిస్తున్న సందర్భంగా జడ్పీటీసీ గీకురు రవీందర్ మాట్లాడుతూ.... పిల్లలు పాఠశాల దశ నుండే క్రీడల్లో నైపుణ్యం పెంచుకో వాలన్నారు. క్రీడలతో శారీరక సామర్థ్యం పెరగడమే గాక, క్రమ శిక్షణ అలవడుతుందన్నారు. విద్యార్థుల ఆసక్తులను బట్టి ఆయా క్రీడల్లో ప్రోత్సాహం అందించాల్సిన భాద్యత ఉపాధ్యాయులకు, తల్లిదండ్రులకు ఉందన్నారు. విద్యార్థుల ఆటల పోటీలను ఆసక్తిగా తిలకించారు. ఈ కార్యక్రమంలో సింగిల్ విండో ఛైర్మెన్ జంగ రమణారెడ్డి, స్థానిక సర్పంచ్ శ్రీమూర్తి రమేష్, మండల విద్యాధికారి కొమ్మెర శ్రీనివాస్ రెడ్డి, ఉప సర్పంచ్ జంగ శ్రీనివాస్ రెడ్డి, మాజీ ఎంపీపీ తాడూరి కిష్టయ్య, ఎస్ఎంసి ఛైర్మన్ జీల సంపత్, వార్డు సభ్యులు కంది తిరుపతిరెడ్డి, వంతడుపుల దిలీప్, ప్రధానోపాధ్యాయులు ఎడబోయిన రవీందర్ రెడ్డి మరియు ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.


## నేతాజీ సుభాష్ చంద్రబోస్ 126వ జయంతి

**ఇబ్రహీంపట్నం జనవరి 23 (ప్రజామంటలు):** మండల పరిధిలోని వర్షకొండ గ్రామంలో హిందూ సేన ఆధ్వర్యంలో నేతాజీ సుభాష్ చంద్రబోస్ 126వ జయంతి ఉత్సవాన్ని సుభాష్ చంద్రబోస్ విగ్రహం వద్ద ఘనంగా పూలమాలలో వేసి నిర్వహించారు. ఈ కార్యక్రమానికి హిందూ సేన యువకులు. ఎంపిటిసి ఫోరం మండల అధ్యక్షుడు పొనకంటి చిన్న వెంకటి. గ్రామ యువకులు పాల్గొన్నారు.




## నిర్మాణరంగంలో దూసుకెళ్తున్న హైదరాబాద్

**సికింద్రాబాద్ జనవరి 23 ( ప్రజామంటలు):** టీ.ఆర్.ఎస్. ప్రభుత్వం వచ్చాక రాష్ట్రంలో, ముఖ్యంగా రాష్ట్ర రాజధాని గ్రేటర్ హైదరాబాద్ సిటీలో రియల్ ఎస్టేట్, నిర్మాణరంగం ముందుకు దూసుకెళ్తుందని సనత్ నగర్ బీ.ఆర్.ఎస్. యువనాయకుడు తలసాని రవీందర్ (స్కైలాబ్) యాదవ్ అన్నారు. ఆదివారం



పద్మారావునగర్ లో శ్రీసాయి కన్స్ట్రక్షన్స్ కార్యాలయాన్ని ఆయన ప్రారంభించారు. ప్రభుత్వ సరళీకర విధానాలతో నిర్మాణరంగం అభివృద్ధి చెందుతుందన్నారు. నిర్మాణ రంగం, రియల్ ఎస్టేట్ అభివృద్ధితో యువతకు ఉపాధి అవకాశాలు కూడ మెరుగుపడ్డాయన్నారు. కార్యక్రమంలో బీజేపీ సీనియర్ నాయకులు ఎక్కాల శ్రీనివాస్, తడిసిన రాజశేఖర్ రెడ్డి, ఉమేశ్ ఖండేల్వాల్, ఎస్. వై. గిరి, సురేష్, ఏ. శ్రీనివాస్, హరినాథ్ నాయీ, అమర్ నాథ్ తదితరులు పాల్గొన్నారు.

## ఆడపడుచులకు అండగా కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్

### పేద ప్రజల ఆరోగ్యానికి భరోసా సీఎం రిలీఫ్ ఫండ్

**భీమదేవరపల్లి జనవరి 23 (ప్రజామంటలు):** ఆడపిల్లల పెళ్లికి అండగా కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్, పేద ప్రజల ఆరోగ్యానికి భరోసా సీఎం రిలీఫ్ ఫండ్, నిర్వాసితుల సహకారంతో గౌరవెల్లి ప్రాజెక్టు పనులు పూర్తి చేస్తామని, గౌరవెల్లి ప్రాజెక్టుతో హుస్నాబాద్ నియోజకవర్గాన్ని సస్యశ్యామలం చేస్తామని హుస్నాబాద్ ఎమ్మెల్యే సతీష్ కుమార్ అన్నారు. ఇప్పటి వరకు కళ్యాణ లక్ష్మి రూపంలో 2010 మంది లబ్ధిదారులకు 12 కోట్ల 22 లక్షల 47 వేల 500 రూపాయలను పేద ఆడబిడ్డల పెండ్లిలకు అందజేయడం జరిగిందని అన్నారు. సోమవారం మండలంలోని తహసీల్దార్ కార్యాలయంలో తహసిల్దార్ ఉమారాణి అధ్యక్షతన ఏర్పాటుచేసిన కళ్యాణ లక్ష్మి చెక్కుల పంపిణీ కార్యక్రమంలో హుస్నాబాద్ నియోజకవర్గ శాసనసభ్యులు సతీష్ కుమార్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం పేద ప్రజల సంక్షేమం కోసం పని చేస్తుందని ఎమ్మెల్యే స్పష్టం చేశారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం బడుగు బలహీన వర్గాల ప్రజల కోసం అనేక సంక్షేమ పథకాలను ప్రవేశ పెట్టిందని గుర్తు చేశారు. ఎన్నికల ముందు కేసీఆర్ ఇచ్చిన అన్ని హామీలను నెరవేర్చారని అన్నారు. ఆసరా ఫించన్, రైతుల కోసం రైతు బంధు, రైతు భీమా, 24 గంటలు ఉచిత కరెంట్, పేదల కోసం షాదీ ముబారక్, కళ్యాణ లక్ష్మి వంటి అనేక పథకాలను అమలు చేస్తున్నామని పేర్కొన్నారు. గత ప్రభుత్వాలు ఆడ పిల్లల పెళ్లిళ్ల కోసం ఆలోచించలేదని, ఆడ పిల్లల పెళ్లిళ్లు చేయాలంటే తల్లిదండ్రులకు తలకు మించిన భారంగా ఉండేదని అన్నారు. కానీ తెలంగాణ ప్రభుత్వం వచ్చాక ఆడపడుచులకు అండగా ఉంటు వారి పిల్లల పెళ్లిళ్లకు లక్ష నూట పదహారు రూపాయలు అందించి వారి కుటుంబంలో ఒకరిగా ఉన్న ఏకైక ముఖ్యమంత్రి కేసీఆర్ అని తెలిపారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ వర్గాల ప్రజలకు ప్రభుత్వం అండగా ఉంటుందని తెలియజేశారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మేనమామ కట్నంగా కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ చెక్కులను రాష్ట్ర ప్రభుత్వం అందజేస్తుందని, పేద మధ్య తరగతి కుటుంబాలకు పెళ్లి ఖర్చులకు రాష్ట్ర ప్రభుత్వం అందజేస్తున్న ఒక లక్ష నూట పదహారు రూపాయలు ఆడబిడ్డలకు ఎంతగానో ఉపయోగపడుతుందని, పేదింటి ఆడబిడ్డల పెండ్లిళ్లు భారం కావొద్దనే సీఎం కేసీఆర్ ఈ పథకాలను ప్రవేశపె



ట్టారన్నారు. పేద ప్రజలు అనారోగ్యానికి గురైనప్పుడు వైద్య ఖర్చుల కోసం ముఖ్యమంత్రి సహాయ నిధి ఎంతో మందికి ఉపయోగ పడుతుందని ఎమ్మెల్యే సతీష్ కుమార్ పేర్కొన్నారు. సీఎం కేసీఆర్ అభివృద్ధి, సంక్షేమ పథకాలతో రాష్ట్రాన్ని దేశంలోనే నెంబర్ వన్‌గా తీర్చిదిద్దుతున్నారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో హనుమకొండ జిల్లా పరిషత్ చైర్మన్ డాక్టర్ సుధీర్ కుమార్, ఎంపీపీ జక్కుల అనిత రమేష్ యాదవ్, జెడ్పిటిసి వంగ రవీందర్, ఎంపీడీవో భాస్కర్, మండల కో ఆప్షన్ సభ్యులు షరిఫుద్దీన్, సర్పంచ్ల ఫోరం అధ్యక్షులు గూడెల్లి రాజిరెడ్డి, ఎంపిటిసి ఫోరం అధ్యక్షులు మండల సురేందర్, బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు మార్పాటి మహేందర్ రెడ్డి, మండలంలోని వివిధ గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలు, అధికారులు, కళ్యాణ్ లక్ష్మీ లబ్ధిదారులు పాల్గొన్నారు.

## విద్యుత్ ఏసిడి చార్జీలను వెంటనే రద్దు చేయాలి

### టిపిసిసి నేత జువ్వాడి కృష్ణారావు డిమాండ్

**మల్లాపూర్ జనవరి 23 (ప్రజామంటలు):** మల్లాపూర్ మండల కేంద్రంలో టీపీసీసి నేత జువ్వాడి కృష్ణారావు విలేకర్ల సమావేశంలో మాట్లాడుతూ.... తెరాస ప్రభుత్వం విద్యుత్ ఏసిడి చార్జీల పేరుతో మధ్య తరగతి పేద తరగతి ప్రజల నడ్డి విరుస్తుందని టీపీసీసి నేత జువ్వాడి కృష్ణారావు అన్నారు. అసలే పెరిగిన నిత్యవసర సామాన్ల రేట్లతో పేద మధ్యతరగతి ప్రజలు ఇబ్బంది పడుతుంటే ముఖ్యమంత్రి కేసీఆర్ ఏసిడి చార్జీల పేరుతో నిలువు దోపిడీ చేస్తున్నారని టీపీసీసి నేత జువ్వాడి కృష్ణారావు అన్నారు. పోయిన సంవత్సరమే విద్యుత్ ఛార్జీలను పెంచిన ప్రభుత్వం మళ్లీ ఇప్పుడు ఏసిడి చార్జీల పేరుతో డబ్బులు దండుకోవడం ఎంతవరకు కరెక్ట్ అని అన్నారు. గ్రామాల్లో రెండు నెలలకు ఒకసారి వచ్చే కరెంటు బిల్లు ఇప్పుడు ప్రతినెలా కరెంట్ బిల్లును కొడుతున్నారని టీపీసీసి నేత జువ్వాడి కృష్ణారావు అన్నారు. గ్రామాల్లో ఒకప్పుడు రెండు నెలలు కలిసి వచ్చే కరెంటు బిల్లు ఇప్పుడు ఒకే నెలలో రెండు నెలల కంటే ఎక్కువగా కరెంట్ బిల్లు వస్తుందని పేద ప్రజలు వాపోతున్నారని వారి బాధని ప్రభుత్వం గుర్తించాలని వెంటనే ఏసిడి చార్జీలను రద్దు చేయాలని జువ్వాడి కృష్ణారావు అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు 2004 నుండి 2009 వరకు ఒక్కసారి కూడా కరెంటు బిల్లును పెంచలేదని పైగా రైతులకు 9 గంటల ఉచిత కరెంటు ఇచ్చిందని టీపీసీసీ నేత జువ్వాడి కృష్ణారావు అన్నారు. మొన్న ఖమ్మంలో జరిగిన టిఆర్ఎస్ పార్టీ సభలో మన ముఖ్యమంత్రి కేసీఆర్ బిఆర్ఎస్ పార్టీ దేశంలో అధికారంలోకి వస్తే దేశం మొత్తం ఉచిత విద్యుత్ సరఫరా చేస్తామని అన్నారు. కానీ మన



రాష్ట్రంలో ఇప్పటివరకు అధికారంలో ఉన్న మీ పార్టీ ఎందుకు మూడుసార్లు కరెంట్ బిల్లులు పెంచారని జువ్వాడి కృష్ణారావు ప్రశ్నించారు. ఇప్పటికైన ముఖ్యమంత్రి కేసీఆర్ పేద మధ్యతరగతి ప్రజల బాధలను అర్థం చేసుకొని విద్యుత్ ఏసిడి చార్జీలను రద్దు చేయాలని టిపిసిసి నేత జువ్వాడి కృష్ణారావు అన్నారు. వీరితోపాటు మల్లాపూర్ మండల మాజీ జెడ్పిటిసి ఎలలా జలపతి రెడ్డి, మల్లాపూర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పుంద్ర శ్రీనివాస్ రెడ్డి, మల్లాపూర్ ఎంపిటిసి 2 సత్తమ్మ -మల్లయ్య, కోటగిరి ఆనంద్, సదానంద చారి, కోరుట్ల పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు తిరుమల గంగాధర్, కాంగ్రెస్ పార్టీ నాయకులు అమృత రాజు తదితరులు ఉన్నారు.

## బాపూనగర్‌లో కిషన్ రెడ్డి పాదయాత్ర

### పాల్గొన్న యువమోర్చా నేత మర్రి పురూరవరెడ్డి

**సికింద్రాబాద్ జనవరి 23 (ప్రజామంటలు):** కేంద్రమంత్రి జి.కిషన్ రెడ్డి సోమవారం సనత్ నగర్ నియోజకవర్గం బాపూనగర్ గిరిజన బస్తీలో పాదయాత్ర నిర్వహించి, స్థానిక



బస్తీల్లో ప్రజలను సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈసందర్భంగా స్థానిక సమస్యలను కేంద్ర మంత్రి దృష్టికి స్థానికులు తీసుకురాగా, వెంటనే స్పందించిన కేంద్రమంత్రి సంబందిత అధికారులను పిలిపించి, వెంటనే పనులు పూర్తిచేయాలని ఆదేశించారు. పాదయాత్రకు ముందు కిషన్ రెడ్డి ఆయా ప్రభుత్వ శాఖల అధికారులతో బాపూనగర్ కమ్యూనిటీ హాల్ లో సమీక్ష సమావేశం నిర్వహించి, బస్తీల్లో నెలకొన్న సమస్యలు, జరుగుతున్న అభివృద్ధి పనుల పురోగతి, ఎదురవుతున్న సమస్యల గురించి అడిగి తెలుసుకున్నారు. కేంద్ర మంత్రి వెంట కార్పొరేటర్ సరళ, బీజేపీ యువమోర్చా రాష్ట్ర నాయకులు మర్రి పురూరవరెడ్డి, శ్యాంసుందర్ గౌడ్, స్థానిక బీజేపీ నాయకులు, ఆయా శాఖల అధికారులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలి

### కలెక్టర్ జి. రవి

**జగిత్యాల జనవరి 23 (ప్రజామంటలు):** ప్రజావాణి కార్యక్రమానికి ప్రాధాన్యతనిస్తూ ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ జి. రవి సంబంధిత అధికారులను ఆదేశించారు. సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని ఆడిటోరియంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ప్రజల నుండి ఫిర్యాదులు, వినతులు స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.... సమస్యల పరిష్కారం కోరుతూ జిల్లా కేంద్రంతో పాటు జిల్లాలోని వివిధ



ప్రాంతాల నుండి ప్రజలు ఎన్నో వ్యయప్రయాలకు ఓర్చి వస్తారని, అధికారులు వారి శాఖల వారిగా స్వీకరించిన ఫిర్యాదులపై సానుకూలంగా వ్యవహరించడంతో పాటు సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యత ఇవ్వాలని అన్నారు. అర్జీలను పెండింగ్ లో పెట్టకుండా ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ, సమస్యలను పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. కాగా ప్రజావాణి కార్యక్రమానికి మొత్తం 42 ఫిర్యాదులు, వినతులు వచ్చాయి. కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్లు బిఎస్ లతా . మంద మకరంద, ఆర్డీవోలు మాధురి, వినోద్ కుమార్ ప్రభుత్వ శాఖల జిల్లా అధికారులు, పాల్గొన్నారు.

## ఆటలు పిల్లల మానసిక, శారీరక దృడత్వానికి తోడ్పడుతాయి

**ఎల్కతుర్తి జనవరి 23 (ప్రజామంటలు):** ఎల్కతుర్తి మండల కేంద్రంలో గల అల్టిట్యూడ్ పాఠశాలలో (జనవరి 26)





గణతంత్ర దినోత్సవ సంధర్భంగా కరస్పాండెంట్ పుస్కూరి కార్తిక్ రావు ఆధ్వర్యంలో మూడు రోజుల పాటు ఆటల పోటీలు నిర్వహిస్తున్నారు. ఈ కార్యక్రమానికి ఎల్కతుర్తి ఎస్సై జె.పరమేశ్ ముఖ్య అతిధిగా పాల్గొని ఒలంపిక్ జెండా ఆవిష్కరించి క్రీడలను ప్రారంభించారు. అనంతరం మాట్లాడుతూ విద్యార్థులకు చదువుతో పాటు ఆటలు ఎంతో అవసరమని, పిల్లల శారీరక, మానసిక దృఢత్వానికి తోడ్పడుతుందని, మెదడు చురుకుగా పనిచేసి చదువులో రానిస్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ ఎస్. ప్రవీణ్ కుమార్, వ్యాయామ ఉపాధ్యాయుడు కర్రె తిరుపతి, ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## వాసవి మాత ఆత్మార్పణ దినోత్సవం

**జగిత్యాల జనవరి 23 (ప్రజామంటలు):** పట్టణంలోని వైశ్య భవన్ లో శ్రీ వాసవి మాతా ఆలయంలో ఘనంగా జరిగిన వాసవి మాతా ఆత్మార్పణ దినోత్సవం. వాసవి మాతా ఆత్మార్పణ దినోత్సవం పురస్కరించుకొని మార్కెట్ లో శ్రీ వెంకటేశ్వరాలయం నుండి 108



గంగాలాల చక్కెరతో మహిళలు ఆలయం వరకు శోభాయాత్ర నిర్వహించారు., తదుపరి ఆలయ అర్చకులు ప్రత్యేక పూజలు గావించిన అనంతరం భక్తులు వాసవి మాతా అమ్మవారి కి 108 ఇత్తడి గంగాలాల చక్కెర తో ప్రత్యేక అభిషేకాలు నిర్వహించారు. తదనంతరం భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వైశ్య సంఘం అధ్యక్షులు మంచాల కృష్ణ, వాసవి మాతా ఆలయ చైర్మన్ అర్వపల్లి రాజేందర్, ఇంచార్జీ మున్సిపల్ కమిషనర్ భోనగిరి నరేష్, ఆలయ కమిటీ సభ్యులు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## ఎస్సీ వర్గీకరణ చేయాలని డిమాండ్ చేస్తూ వినతి పత్రం

**గొల్లపల్లి జనవరి 23 (ప్రజామంటలు):** మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి ధర్మపురి నియోజకవర్గ ఇన్చార్జి దీకొండ మహేందర్, గొల్లపల్లి మండల ఎమ్మార్పీఎస్ అధ్యక్షులు ముల్కల శ్రీనివాస్, పెగడపల్లి మండల ఎంఆర్పిఎస్ అధ్యక్షులతో, భారతీయ జనతా పార్టీ ధర్మపురి అసెంబ్లీ కన్వీనర్ కస్తూరి సత్యం కు నివాసంలో కలిసి బిజెపి ఇంతకుముందే ఎస్సీ వర్గీకరణ కోసం హామీ ఇచ్చినందున కేంద్ర పార్టీ



ఎస్సీ వర్గీకరణ పై దృష్టి సారించి ఎస్సీ వర్గీకరణ చేయాలని డిమాండ్ చేస్తూ వినతి పత్రం ఇచ్చారు. స్పందించిన కస్తూరి సత్యం చట్టసభల్లో చట్టం చేయడానికి అనేక అవరోధాలు అధిగమించాల్సి ఉంటుందని భారతీయ జనతా పార్టీ దేశానికి అవసరమైన 370 ఆర్టికల్ రద్దు, త్రిబుల్ తలాక్, ఎన్ ఆర్ సి లాంటి లాంటి చట్టాలను సాహసోపేతమైన నిర్ణయాలతో తీసుకొచ్చిందని అలాగే భారతీయ జనతా పార్టీ రాష్ట్ర శాఖ అధ్యక్షులు కరీంనగర్ పార్లమెంటు సభ్యులు బండి సంజయ్ కుమార్ ద్వారా కేంద్ర పార్టీ దృష్టికి తీసుకెళ్లి ఎస్సీ వర్గీకరణ చట్టం తీసుకొచ్చి మాదిగలకు భారతీయ జనతా పార్టీ న్యాయం చేస్తుందని తెలిపారు.

## రక్తదానం చేయండి, ప్రాణదాతలు కండి

**జగిత్యాల జనవరి 23 (ప్రజామంటలు):** జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న సంతోషిని ధరూర్ క్యాంప్ కు చెందిన పేషెంట్ కి అత్యవసర సమయంలో ఏ పాజిటివ్ అరక్తదాత అవసరం కాక జగిత్యాల జిల్లా ధరూర్ క్యాంప్ ఎ/10 కి చెందిన నయీమ్ హెడ్ కానిస్టేబుల్ జగిత్యాల తన అమూల్యమైన ఓ పాజిటివ్ రక్తం బదులుగా ఇచ్చి ఒక నిండు ప్రాణాన్ని కాపాడినందుకు మన హమారా సహారా బ్లడ్ డోనార్స్ గ్రూప్ జగిత్యాల జిల్లా ఇచ్చార్జ్ చింత సుధీర్ తరపున జగిత్యాల జిల్లా పోలీస్ సిబ్బంది తరపున సంతోషిని కుటుంబ సభ్యుల తరపున హృదయ పూర్వక ధన్యవాదములు. “రక్తదానం చేయండి, ప్రాణదాతలు కండి”



## దాతలు విరాళాలు అందించి సహకరించాలి

### సర్పంచ్ వల్లేపు అనిత రమేష్

**భీమదేవరపల్లి జనవరి 23 (ప్రజామంటలు):** మండలంలోని నూతన గ్రామపంచాయతీ విశ్వనాధ కాలనీ గ్రామంలో మార్చి 1 న ఘనంగా బొడ్రాయి పండుగ నిర్వహించనున్నారు. గత కొన్ని రోజుల నుండి ప్రతిష్టాపన కమిటీ ఆధ్వర్యంలో బొడ్రాయి స్థాపన కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు గ్రామంలోని ప్రతి ఒక్కరూ హాజరై, భక్తి శ్రద్ధలతో కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని సర్పంచ్ వల్లపు అనిత రమేష్ పిలుపునిచ్చారు. మార్చ్ ఒకటో తారీకు నుండి మూడు రోజులు ప్రతి ఒక్కరూ భక్తిశ్రద్ధలతో పూజలు నిర్వహించాలని పేర్కొన్నారు. నూతన గ్రామపంచాయతీలో నిధుల కొరత ఉన్నందున దాతలు ఉద్యోగులు, ప్రజా ప్రతినిధులు, ప్రముఖులు సహకరించి కార్యక్రమంలో పాలుపంచుకోవాలని కోరారు.



## హిందూ వాహిని ఆధ్వర్యంలో నేతాజీ జయంతి వేడుకలు

**జగిత్యాల 23 జనవరి (ప్రజామంటలు):** హిందూ వాహిని జగిత్యాల ఆధ్వర్యంలో నేతాజీ జయంతిని పురస్కరించుకొని స్థానిక జగిత్యాల గడియారం దగ్గర సుభాష్ చంద్ర బోస్ చిత్ర పటం కి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర సంపర్క కో కన్వీనర్ వేముల సంతోష్ మాట్లాడుతూ.... వారి యొక్క గొప్పదనాన్ని స్వతంత్రం కొరకు వారు చేసినటువంటి త్యాగాన్ని ఈ సందర్భంగా గుర్తు చేశారు. అదేవిధంగా జిల్లా ప్రధాన కార్యదర్శి గాజోజు సంతోష్ మాట్లాడుతూ.... ఒక రక్తపు బొట్టు మీరు ఇస్తే దేశానికి స్వేచ్ఛను నేను తెస్తాను అని నేతాజీ అన్నారని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రశిక్షణ ప్రముక్ నీలగిరి వికాస్ రావు, హిందూ ఐటీ సెల్ గొపం సాయి ప్రసాద్, నగర సంయోజక్ మైలారం భార్గవ్, ప్రధాన కార్యదర్శి చెట్పల్లి గణేష్, యువ ప్రముఖ సాయి, బిజెపి సీనియర్ నాయకులు లింగంపేట శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.




## భారత్ సురక్ష సమితి ఆధ్వర్యంలో నేతాజీ సుభాష్ చంద్రబోస్ జయంతి వేడుకలు

**జగిత్యాల జనవరి 23 (ప్రజామంటలు):** భారత్ సురక్ష సమితి ఆధ్వర్యంలో నేతాజీ సుభాష్ చంద్రబోస్ జయంతి వేడుకలు. ఈ కార్యక్రమంలో సురక్ష నాయకులు మరియు హిందూ వాహిని నాయకులు మాట్లాడుతూ.... సాయుధ పోరాటంతో ఆంగ్లేయులకు కంటి మీద కునుకు లేకుండా చేసిన వీరుడు, స్వాతంత్ర్య సమర యోధుడు, ఆజాద్ హింద్ ఫౌజ్ వ్యవస్థాపకుడు నేతాజీ సుభాష్ చంద్రబోస్ జయంతి సందర్భంగా ఆ మహనీయుడికి ఎమర్జెన్సీ పోరాట యోధులు తరపున ఘన నివాళులు అర్పిస్తూ “పరాక్రమ దివస్” శుభాకాంక్షలు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఏసిఎస్ రాజు , రాష్ట్ర నాయకులు ఎల్గందుల చంద్రశేఖర్, జిల్లా ప్రధాన కార్యదర్శి అక్కినపెళ్లి కాశీనాధం, జిల్లా కార్యదర్శి సింగం గంగాధర్, వేముల పోచమల్లు, గండ్ర ప్రవీణ్ రావు, సిరిపురం గంగారాం, నరెందులా శ్రీనివాస్, ఎండీ కుర్షిద్ భాయ్, గాదాసు భూమయ్య, తునికి అంజన్న, షీలా గంగారాం, గలిపెల్లి లక్ష్మణ్, హిందూ వాహిని కన్వీనర్ వేముల సంతోష్, జిల్లా ప్రధాన కార్యదర్శి సంతోష్, రాష్ట్ర ప్రశిక్షణా కన్వీనర్ వికాస్, బీజేపీ నాయకులు బిట్టు తదితరులు పాల్గొన్నారు.



## వారాసిగూడలో ఘనంగా నేతాజీ జయంతి వేడుకలు

**సికింద్రాబాద్ జనవరి 23 (ప్రజామంటలు):** సికింద్రాబాద్ వారాసిగూడలో సోమవారం స్కై ఫౌండేషన్ ఆధ్వర్యంలో స్వాతంత్ర్య పోరాటయోధుడు నేతాజీ సుభాష్ చంద్రబోస్ 126వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. స్థానిక వారాసిగూడ చౌరస్తాలోని నేతాజీ విగ్రహానికి పూలమాలలు వేసి, ఘనంగా నివాళులు అర్పించారు. కార్యక్రమంలో ఫౌండేషన్ ప్రెసిడెంట్, వైస్ ప్రెసిడెంట్ లు డా. వై. సంజీవ్ కుమార్, ఓ. పావని, మెంబర్స్ సుచిత్ర, ప్రవళిక తదితరులు పాల్గొన్నారు.



PRINTED AND PUBLISHED BY V.NARSINGAM, ON BEHALF OF CH.V. PRABHAKAR RAO AND PRINTED AT SRI SHARADHA OFFSET PRINTERS. H.NO.9-14/8/3, BUGGARAM VILLAGE AND MANDAL, BUGGARAM GRAMAPANCHAYATH- 505454, JAGTIAL DISTRICT, TELANGANA STATE.. PUBLISHED AT 6-6-206,PADMA NAGAR, JAGTIAL - 505327, JAGTIAL DISTRICT, TELANGANA STATE.
EDITOR : CH V. PRABHAKAR RAO, RNI T.C. TELTEL/2021/81092.
PHONE : 9391533339 EMAIL: prajamantalu@gmail.com